
వారంటే
గత వారంరోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం  : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-2-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 10, పేజీలు : 12 వెల : 6.50

మసీదుల్లో మహిళల నమాజ్‌కు అనుమతి 5లో

'సుప్రీం'కు చేరిన అదానీ వ్యవహారం

# జిఎస్టీ వసూళ్లు అధికమే

## • దాదాపు 94% లక్ష్యం పూర్తి • జనవరినాటికి రూ. 43,206 కోట్లు వసూలు • రవాణా శాఖలో రూ. 3,657.89 కోట్ల ఆదాయం: సిఎం జగన్



**విజయవాడ. ఫిబ్రవరి9, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు జాతీయస్థాయి సగటుకంటే అధికంగా వున్నాయని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి వెల్లడించారు.డిసెంబరు 2022వరకు జీఎస్టీ వసూళ్లలో దేశ సగటుఏ 24.8శాతం ఉంటే ఎపిలో 26.2శాతం ఉందన్నారు. తెలంగాణాలో 17.3 శాతం, తమిళనాడులో 24.9శాతం, గుజరాత్‌లో 20.2శాతం కన్నా మెరుగైన రీతిలో మన రాష్ట్ర జీఎస్టీ వసూళ్ల ఉన్నట్లు తెలిపారు. గత ఏడాది జనవరి నాటికి రాష్ట్ర జీఎస్టీ 26,360.28 కోట్లు ఉంటే, ఈ ఏడాది జనవరి నాటికి రూ.28,181.86 కోట్లు వసూళ్ల వచ్చాయన్నారు. గత ఏడాది కాల పరిమితితో పొల్చుకుంటే 6.91శాతం పెరుగుదల కన్పించిందన్నారు. జీఎస్టీ పెట్రోలు, వృత్తిపను, ఎక్సైజ్ ఆదాయాలను కలిపి చూస్తే జనవరి 2023 నాటికి ఆదాయాల లక్ష్యం రూ.46,231 కోట్లయితే రూ.43206.03 కోట్లు చేరుకున్నాయన్నారు. దాదాపు 94శాతం లక్ష్యం సాధించామన్నారు. గనులు ఖనిజశాఖలపై ఈ నెల ఫిబ్రవరి9 వరకు రూ.3,649 ఆదాయానికి చేరుకున్నామన్నారు. రవాణా శాఖలో రూ.3,657.89 కోట్లు ఆదాయం లభించిందన్నారు. పన్ను చెల్లింపుదారులకు వెసులుబాటు కల్పించే దిశలో సులభతర,పారదర్శక విధానాలను అందుబాటులోకి తీసుకుని వస్తోన్నట్లు ఇందుకు వీలుగా అధికారులకు ఆదేశాలను జారీ చేసినట్లు తెలిపారు. పన్ను వసూళ్లల్లో లీకేజీలు అరికట్టడంపై ప్రత్యేకశ్రద్ధ పెట్టమని ఆదేశించామన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకత, సులభతర విధానాలపై కమిటీని ఏర్పాటు చేసామన్నారు. రాష్ట్రానికి ఆదాయాలను సమకూరు ≫7

# మార్చి 13న ఎమ్మెల్సీ ఎన్నికలు

## 16న నోటిఫికేషన్ విడుదల

## 23 దాకా నామినేషన్లు

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపితో సహా తెలుగు రాష్ట్రాల్లో శాసనమండలి ఎన్నికలకు నగరా మ్రోగింది. త్వరలో ఖాళీ కానున్న స్థానాల్లో ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) షెడ్యూల్ విడుదల చేసింది. ఏపీ, తెలంగాణాలోని ఉపాధ్యాయ, పట్టభద్రులు, స్థానిక సంస్థల్లో ఖాళీ అవనున్న స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి.ఏపీలో 3 పట్టభద్రులు,2 ఉపాధ్యాయ,8 స్థానిక సంస్థల స్థానాలు మొత్తం 13, తెలంగాణాలో ఒక్కో ఉపాధ్యాయ, స్థానిక సంస్థల స్థానాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీ పదవి కాలం మార్చి 29తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ఇసి షెడ్యూల్ విడుదల చేసింది. ఎపిలోని ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు,కడప-అనంతపురం- కర్నూలు ఉపాధ్యాయస్థానాల్లో ఈసీ ఎన్నికలు నిర్వహించనుంది. అనంతపురం, కడప, నెల్లూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, చిత్తూరు. కర్నూలు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాల్లోను ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణాలోని హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ≫2



శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో నింగికి గురిపెట్టిన ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్

# ఎస్ఎస్ఎల్వి డి2 నేడే ప్రయోగం

## 3 ఉపగ్రహాలతో నింగిలోకి

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** తక్కువ ఖర్చు, ఎక్కువ ఆదాయం లక్ష్యంగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ రూపొందించిన ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్‌ను శుక్రవారం ఉదయం 9.18 గంటలకు ప్రయోగిస్తున్నారు. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి మూడు ఉపగ్రహాలతో కూడిన ఈ రాకెట్ నింగికి ఎగరనుంది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రాకెట్ ప్రయోగానికి ముందురోజే సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమ్మ ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. రాకెట్ ప్రయోగ విజయం కోసం అమ్మణ్ణి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాకెట్ ప్రత్యేకతల గురించి కూడా ఆయన వివరించారు. 34 మీటర్ల ఎత్తు, రెండు మీటర్ల వ్యాసంతో సుమారు 120 టన్నుల బరువు కలిగిన ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్ మూడు ఉపగ్రహాలను 15 నిమిషాల ≫2



# అంతా గాంధీలే.. ఏరీ నెహ్రూలు!

## రాజ్యసభలో ప్రధాని మోడీ ఎద్దేవా

### వారు చల్లే బురద నుంచే కమలం వికసిస్తుందని వ్యాఖ్య

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఆదాని వ్యవహారంపై పార్లమెంటు ఉభయసభల్లో విపక్షాలు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతూ చర్చకు పట్టుబడుతున్న తరుణంలో రాజ్యసభలో గురువారం ప్రధాని మోడీ చేసిన ప్రసంగం ఆద్యంతం కాంగ్రెస్‌పై విమర్శలతో కొనసాగింది. మీరు ఎంతమేర బురద జల్లినా కమలం వికసిస్తూనే ఉంటుందని, మీరుజల్లిన బురద నుంచే మా కమలం వికసిస్తుందన్న అంశం గుర్తుంచుకోవాలని ఎద్దేవాచేసారు. గాంధీవారసులమని చెప్పుకునే నేతలు భారత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ అన్న సంగతి తెలిసిందేనని, గాంధీ అని పేరుపెట్టుకున్నవారు నెహ్రూ అని ఎందుకు పెట్టుకోరని ఆయన ప్రశ్నించారు. ఎక్కడయినా నెహ్రూ ప్రస్తావన తీసుకురాకపోతే వారు ఎంతో నిరాశకకు గురవుతారని, అలాంటి నాయకులు తమ పేర్లకు ఇంటిపేరుగా నెహ్రూపేరును ఎందుకు పెట్టుకోరని ప్రధానిమోడీ ప్రశ్నించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో గురువారం రాజ్యసభలో మాట్లాడుతూ ఈదేశం ఏ ఒక్క కుటుంబం ఆస్థి కాదని ఆయన పేర్కొన్నారు. నెహ్రూ ప్రస్తుత కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ ముత్తాతని అని ఆయన గుర్తుచేసారు. వివాదాలతోనే కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగిందని, ఆపార్టీనాయకులు మేం రాష్ట్రాలను ఇబ్బందులపాలుచేస్తున్నామని చెపుతున్నారని, ఎన్నికైన ప్రభుత్వాలను 90సార్లు కూలదోసిన ఘనత ఆ నాయకులున్న పార్టీదేనని ఒక కాంగ్రెస్‌ప్రధానమంత్రి ఎన్నికైన ప్రభుత్వాలను డిస్మిస్‌చేసేందుకు 356 అధికరణాన్ని 50సార్లు వినియోగించారని గుర్తుచేసారు.

ఆ ప్రధాన మంత్రి ఎవరో కాదు ఇందిరాగాంధీయేనని ప్రధానిమోడీ ప్రకటించిన వెంటనేసభలో అధికారపక్ష సభ్యులు, మంత్రులు పెద్ద పెట్టున బల్లలు చరిచి హర్షం ప్రకటించారు. హిండెన్‌బర్గ్ నివేదిక ఆధారంగా ఆదానిగ్రూపుపైవిచారణనుంచి తప్పించుకునేందుకే ప్రభుత్వం, ప్రధానిమోడీ ప్రతివిమర్శలకు దిగుతున్నారని కాంగ్రెస్, ఇతర విపక్షాల సభ్యులు పట్టుబట్టారు. ప్రధాని మోడీప్రసంగం ప్రారంభించినవెంటనే విపక్షసభ్యులు బలియనీర్ గౌతమ్ ఆదాని అవకతవకలు, కుంభకోణాలపై విచారణచేపట్టాలని డిమాండ్‌చేసారు. అమెరికా కేంద్రంగా ఉన్న షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చి బయటపెట్టిన నివేదికపై సమగ్ర విచారణ జరిపించాల్సిందేనని బడ్జెట్ సమావేశాలు ప్రారంభంనుంచి ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణ లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలంటూ పట్టుబడుతున్నాయి. గురువారం సైతం ≫2



# రాజ్యసభ ఛైర్మన్ సీటులో పరుగుల రాణి

## పిటి ఉషకు అరుదైన గౌరవం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** పెద్దల సభలో అరుదైన సన్నివేశం చోటు చేసుకుంది. ప్రముఖ అథ్లెట్ పిటి ఉష గురువారం ఛైర్మన్‌కుర్చీలో కూర్చొని, రాజ్యసభ కార్యకలాపాలను పర్యవేక్షించారు. దీనికి సంబంధించిన విడియోను ఉష ట్విట్టర్‌లో షేర్ చేసి, తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఫ్రాంక్లిన్ డి. రూజ్‌వెల్ట్ చెప్పిన విధంగా గొప్ప స్థానం ఇంకా గొప్ప బాధ్యతను కలిగి ఉంటుంది. రాజ్యసభ సెషన్‌ను నిర్వహిస్తున్నప్పుడు నాకు అలాంటి భావనే కలిగింది. ప్రజలు నాపై ఉంచిన నమ్మకంతో ఈ ప్రయాణంలో మరింత పరిణితి సాధిస్తాను అని బాధ్యతలు నిర్వహిస్తోన్న విడియోను షేర్ చేశారు. దీంతో ఆమెకు ≫2

# 'అప్పర్ భద్ర'పై హాహాకారం

## • నిధుల కేటాయింపు కోర్టు ధిక్కారం! • కేసు విచారణలో ఉండగానే కేంద్ర జలశక్తి శాఖ అనుమతి • కేంద్ర నిర్ణయంతో భగ్గుమంటున్న రాయలసీమ

ఆర్.భోగేశ్వర్‌రెడ్డి / అనంతపురం

కర్ణాటకలో భద్ర నదిపై నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ఎత్తిపోతల పథకంకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం, బడ్జెట్‌లో నిధులుకేటాయించడం వివాదాస్పదంగా మారింది. ఇది కోర్టుధిక్కార చర్యగా నీటి పారుదల నిపుణులు భావిస్తున్నారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ ఇచ్చిన నీటి కేటాయింపులపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతంలో సుప్రీం కోర్టులో కేసు వేయడం, ఆ కేసు విచారణలో ఉండగానే బచావత్ ట్రిబ్యూనల్ ఉత్తర్వులకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వ జలవనరుల శాఖ చకచకా అడుగులు వేయడం వివాదాస్పదంగా మారింది. బచావత్ ట్రిబ్యూనల్ ఆదేశాల ప్రకారం కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు కొత్త ప్రాజెక్టులు కట్టడానికి అవకాశం లేదు. అయినప్పటికీ కర్ణాటక ప్రభుత్వం చొరవతో తుంగభద్ర జలాశయానికి ఎగువ భాగంలో అప్పర్ భద్ర ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టింది. ఇందులోభాగంగా 17.40 టీఎంసీల నీటిని తుంగ నదిలో నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా భద్ర నదిలోకి తోడి పోసే విధంగా పథకాన్ని రూపొందించారు. ఆ తర్వాత భద్ర నది నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా 29.9 టీఎంసీల నీటిని తుంగ నది నుంచి భద్ర నది నుంచి వచ్చే నీటి ఆధారంగా ఎత్తిపోతల పథకాన్ని పెద్ద ఎత్తున అమలు చేయాలని పథకం రూపొందించారు.

ఈ నీటిని కర్ణాటకలోని చిక్కమగలూరు, చిత్రదుర్గ, తుమకూరు, దవనగెర జిల్లాలకు విస్తారంగా సాగు నీరు, తాగునీరు అందించాలన్నదే ఈ ప్రాజెక్టు ఉద్దేశ్యం.

కాగునీటితోపాటు చెరువులకు కూడా నీరు ఇవ్వాలని రూపొందించారు. ఆ నాలుగు జిల్లాల్లో 5,57, 258 ఎకరాలకు సాగునీరు అందించాలన్నది అప్పర్‌భద్ర పథకం లక్ష్యం. ఈ పథకం ప్రతిపాదనలను కర్ణాటక ప్రభుత్వం కేంద్ర జల వనరుల శాఖ (సిడబ్ల్యూసి)కి పంపింది. ఇందుకు కేంద్ర జల వనరుల శాఖ టెక్నికల్ అడ్వైజరీ కమిటీ 2020 డిసెంబర్ 24వ తేదిన అనుమతి ఇచ్చింది. కర్ణాటకలో జరగనున్న ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని కర్ణాటకలో ఉన్న బిజెపి ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం హడావుడిగా అనుమతులు ఇచ్చిందని రాజకీయ పార్టీలు ఆరోపిస్తున్నాయి. అనుమతులు కూడా గుట్టు చప్పుడు కాకుండా జరిగిపోవడం, ఆందోళన కలిగించే విషయం.

భద్ర నదిపై అప్పర్ భద్ర ఎత్తిపోతల పథకం పూరిస్థాయిలో చేపట్టేందుకు 16,125కోట్ల రూపాయలతో కర్ణాటక ప్రభుత్వం పంపిన ప్రతిపాదనను కూడా కేంద్ర జలవనరుల శాఖ ఆమోదించింది. 2021 సంవత్సరం మార్చి 25వ తేదిన కేంద్ర జలవనరుల శాఖ పరిధిలోని పెట్టుబడుల కమిటీ ఈ మేరకు అనుమతి ఇచ్చినట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా 16,120 కోట్ల రూపాయల్లో 3,625 కోట్ల రూపాయలు కర్ణా ≫2



ఘటనా స్థలంలో మృతుల కుంటుంబీకుల రోదన

# ఆయిల్ ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం

## ఏడుగురు కార్మికులు మృతి..పలువురికి గాయాలు..

### ఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ, కలెక్టర్, ఎమ్మెల్యే చినరాజప్ప, హౌసింగ్ ఛైర్మన్ దొరబాబు

### మృతుల కుటుంబాలకు రూ.3.50 కోట్ల పరిహారం

**పెద్దాపురం,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం జి.రాగంపేట ఆయిల్ ఫ్యాక్టరీలో గురువారం ఉదయం జరిగిన ఘోర ప్రమాదంలో ఏడుగురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. జి.రాగంపేటలోని అంబటి సుబ్బన్నకు చెందిన ఆయిల్ ఫ్యాక్టరీలో ఆయిల్ ట్యాంక్‌ను శుభ్రం చేస్తుండగా కార్మికులు జారిపడిపోయారు.ఘటనలో ఏడుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోగా, గాయాలపాలైన మరి కొంత మంది కార్మికులను ఆస్పత్రికి తరలించారు. ≫2



ఎస్సీ గురుకుల విద్యార్థులతో ముచ్చటిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

# జెఇఇ తొలివిడతలో ఎస్సీగురుకుల విద్యార్థుల ప్రతిభ


## మంత్రి మేరుగు నాగార్జున

**సచివాలయం, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** జేఈఈ తొలివిడత పరీక్షల్లో ఎస్సీ గురుకులాలకు చెందిన విద్యార్థులు కార్పోరేట్ విద్యా సంస్థలకు ధీటుగా అద్భుతమైన ఫలితాలను సాధించారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. ఈ పరీక్షలు రాసిన 189 మంది విద్యార్థుల్లో 151 మంది జేఈఈ పరీక్షకు అర్హత సాధించడంతో పాటుగా 93 మంది విద్యార్థులు ప్రస్తుతం సాధించిన ఫలితాలతోనే ఎన్ఐటీలలో సీట్లు పొందే అవకాశాన్ని దక్కించుకున్నారని వివరించారు. అన్ని సబ్జెక్టుల్లో ≫2

# నేడు సిబిఐ కోర్టుకు నిందితులు

## వివేకా హత్యకేసులో కీలక పరిణామం

**కడప క్రైం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో సిబిఐ విచారణలో దూకుడు పెంచింది. ఇప్పటికే పలు దఫాలుగా అనుమానం ఉన్న చాలా మందిని విచారించిన సిబిఐ ప్రస్తుతం కేసును పూర్తి చేసేందుకు తమ విచారణను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా శుక్రవారం హైదరాబాదు సీబీఐ ప్రత్యేక కోర్టుకు ఈ కేసులో ఉన్న ఐదుగురు నిందితులు హాజరు కావాలని ఆదేశించింది. ఇప్పటికే జైలులో ఉన్న యాదాటి సునీల్‌కుమార్, గజ్జల ఉమాశంకర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిలకు ప్రొడక్షన్ వారెంట్‌ను జారీ చేసింది. జైలు అధికారులు వీరు ముగ్గురిని హైదరాబాదు ప్రత్యేక కోర్టులో హాజరు పరిచేందుకు ఏఆర్ పోలీసుల ప్రత్యేక బలగాలకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో పాటు ఇప్పటికే బెయిల్‌పై ఉన్న వివేకా అత్యంత సన్నిహితుడు ఎర్రగంగిరెడ్డితో పాటు నిందితుడిగా ఉండి అప్రూవర్‌గా మారిన వివేకా మాజీ కారు డ్రైవర్ దస్తగిరిలకు సమన్లు జారీ చేసింది. ఎర్రగంగిరెడ్డి కేంద్ర కారాగారంలోని అతిథి గృహంలో గత శనివారం సీబీఐ అధికారులను కలిసి సమన్లు తీసుకోగా ఆదివారం దస్తగిరి సీబీఐ నుంచి సమన్లు తీసుకున్నారు. ≫2



# అమరావతే రాజధాని

## కేంద్రమే స్పష్టం చేసింది: చంద్రబాబు

**మంగళగిరి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** కేంద్రం శివరామకృష్ణ కమిటీ నివేదికను రాష్ట్రానికి పంపామని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ఎంపికచేసిందని కేంద్రం సుప్రీంకోర్టుకు ఇచ్చిన అఫిడవిట్‌లో స్పష్టంచేసిందని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆనాటి ప్రభుత్వ నిర్ణయాన్ని ఆమోదించామని కేంద్రం ప్రకటించిందని కానీ ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం తమను సంప్రదించకుండానే మూడు రాజధానులు చట్టం తెచ్చిందని కేంద్రం అఫిడవిట్‌లో స్పష్టంగా తెలిపిందన్నారు. వైఎస్సార్సీ ఎంపి విజయసాయిరెడ్డి పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్రం ఈ విషయాన్ని చెప్పిందని చంద్రబాబు గుర్తుచేశారు. మంగళగిరిలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ఆ పార్టీనేతల తీరుచూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. రాష్ట్రానికి రెండు కళ్లలాంటి అమరావతి, పోలవరం దెబ్బతీశారని మండిపడ్డారు. అధికారంలోనికి రాకుమందు తాడేపల్లిలో ఇల్లు కట్టుకొని జగన్ ఏం చెప్పారు.అమరావతి రాజధానిగా ఉంటుందని అమరావతిని తెలుగుదేశం పార్టీ కంటే మిన్నగా అభివృద్ధి చేసి తీరుతామని చెప్పారా లేదా అని నిలదీశారు. రాజధానిపై చట్టం చేయడానికి వీల్లేదని హైకోర్టు కూడా స్పష్టంచేసిందని, ఏపి.పునర్విభజన చట్టం అందులో రాజధానిని ఏ విధంగా చేయాలో స్పష్టంగా పేర్కొందని చెప్పారు. విభజన చట్టం సెక్షన్‌లో 5లో ≫2




గురువారం గురుగ్రామ్‌లో జరిగిన 'కుటుంబసాధికారత' కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# అమరావతే రాజధాని

≫ రాజధానిపై స్పష్టంగా ఉన్నా, మూడు రాజధానులపై శాసనసభలో బిల్ పాస్ చేశారని కౌన్సిల్‌లో నానా యాగీ చేశారని దురా భ్రషలాడారని మండిపడ్డారు. మూడు రాజధానుల బిల్లును కౌన్సిల్ సెలెక్ట్ కమిటీకి పంపిస్తే...వైసీపి ప్రభుత్వం కౌన్సిల్ రద్దుకు సైతం తీర్మానం చేశారని ఆ తర్వాత కౌన్సిల్ రద్దు తీర్మానాన్ని ఉపసంహరించుకునా న్నరని ఎద్దేవ చేశారు. రాజధాని కోసం 29వేల మంది రైతులు 34వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇచ్చారని అమరావతి రాజధానిపై 11,395కోట్లు ఖర్చుపెడితే జగన్ ప్రభుత్వం అమరావతిపై విషం జిమ్మిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజధాని రైతులు న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు పాదయాత్ర చేస్తే ఎన్ని ఇబ్బందులు పెట్టాలోఅన్ని ఇబ్బందులు పెట్టారన్నారు. లేని అధికారాన్ని ఆపాదించుకొని జగన్ రాజ్యాంగ విరుద్దంగా వ్యవహరిస్తున్నారని చంద్రబాబు నాయుడు విమర్శించారు. ఒక సైకో వల్ల రాష్ట్రం నాశనం కావడానికి వీల్లేదని చంద్రబాబు తేల్చి చెప్పారు. ప్రజాధనం దుర్వినియోగం చేసిన జగన్‌పై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమరావతిపై వైకాపా చేసిన ఆరోపణలను అన్ని అసత్యాలని తేలిపోయిందన్నారు. అమరావతి నిర్మాణం ముందుకు సాగిఉంటే పన్నుల రూపేణా రాష్ట్రమంతటికి ఆదాయం వచ్చి ఉండేదనిపేర్కొన్నారు. జగన్‌రెడ్డి మభ్యపెట్టడంలోదిట్టని, దోచుకోవడంలో అనకొండ అని ధ్వజమెత్తారు. ఇప్పటికే రూ.45వేల కోట్లు కాజేసి గంజాయి రాజధానిగా విశాఖను మార్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పోలవరాన్ని నిర్వీర్యం చేసి గోదావరిలో ముంచేశారని దుయ్యబట్టారు. రుషికొండకు కూడా బోడిగుండు కొట్టించిన ఘనుడు జగన్ అని విమర్శించారు.

# నేడు సిబిఐ కోర్టుకు నిందితులు

≫ వీరిరువురు శనివారం రాత్రి బయలు దేరి హైదరాబాదులోని సిబిఐ కోర్టులో శుక్రవారం 10.30 గంటలకు హాజరు కావాలని ఆదేశించడంతో ఆ దిశగా కోర్టు ముందుకు వెళ్లేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. వివేకా హత్య కేసు జరిగి ఇప్పటికి దాదాపు 3 సంవత్సరాలు కావస్తున్నా అనేక కారణాల వల్ల ఈ కేసులో విచారణ పూర్తి కాకపోవడంతో వివేకా కుమార్తె సునీతారెడ్డి కేసును ఏపీలో కాకుండా తెలంగాణ, ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో సుప్రీంకోర్టు కేసును హైదరాబాదులోని సీబీఐ ప్రత్యేక కోర్టుకు బదిలీ చేసింది. ఈ నేపథ్యంలో ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ అవినాష్‌రెడ్డిని గత నెల 20వ తేదీన సీబీఐ అధికారులు హైదరాబాదులోని కోఠి సీబీఐ కార్యాలయంలో విచారణ చేపట్టారు. కాల్ డేటా ఆధారంగా అవినాష్ ఇచ్చిన సమాచారం మేరకు సీబీఐ ఏపీ సీఎం జగన్ వ్యక్తిగత సహాయకుడు ఓఎస్‌డీ కృష్ణమోహన్‌తో పాటు ఆయన సతీమణి వైఎస్.భారతి సహాయకుడు నవీన్‌కుమార్‌కు నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు వారిరువురిని కడప కేంద్ర కారాగారంలోని అతిథి గృహంలో గత వారంలో సిబిఐ అధికారులు రాంసింగ్ నేతృత్వంలో అధికారులు సుదీర్ఘంగా ఆరున్నర గంటల పాటు విచారించారు. వారి వద్ద నుంచి సమాచారం సేకరించి రికార్డు చేశారు.

# ఘోర ప్రమాదం

≫ మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందని సమాచారం. ఈ ఆయిల్ ఫ్యాక్టరీని నూతనంగా నిర్మిస్తున్నారని తెలిపారు. మృతి చెందిన వారిలో ఇద్దరికి పెద్దాపురం మండలం పులివేరు, మరో ఐదుగురికి పాడేరుకు చెందిన వారిగా గుర్తించారు. ఈ ప్రమాదం జరిగిన సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, పరిశీలించారు. ఘటనా స్థలంలో అందిన సమాచారం ప్రకారం ఆయిల్ ట్యాంక్‌ను శుభ్రం చేయడానికి ఓ కార్మికుడు వెళ్లాడు. అతడు ప్రమాదవశాత్తూ లోపలికి పడిపోవడంతో మరి కొందకు కార్మికులు అతడిని రక్షించే ప్రయత్నంలో వారు కూడా లోపలకి పడిపోయినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉంది. ఘటనా స్థలాన్ని కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ ఎం.రవీంద్రనాథ్‌బాబు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్, పెద్దాపురం వైఎస్సార్సీ అసెంబ్లీ ఇన్‌చార్జి దవులూరి దొరబాబు, జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మల రామస్వామి( బాబు), బీజేపీ, వామపక్షాలు, వివిధ పార్టీల నాయకులు కార్మిక సంఘాల నాయకులు అధికారులు పరిశీలించారు. మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలంటూ పలువురు పార్టీల నాయకులు పరిశ్రమ యాజమాన్యంను డిమాండ్ చేసారు. ఇటీవల నూతనంగా నిర్మించిన అంబటి ఆయిల్ పరిశ్రమలో పని చేయడానికి ఈనెల 2న పాడేరు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన విచ్చంగి నరసింహారావు (38), విచ్చంగి కృష్ణారావు (35), విచ్చంగి సాగర్ (20), అలాగే పాడేరు ప్రాంతం సంపాపుట్ గ్రామానికి చెందిన కుర్ర రామారావు ( 35), ఉండేద్పుట్టు గ్రామానికి చెందిన కొరతాడి బుంజిబాబులు వచ్చారు. అలాగే పెద్దాపురం మండలం పులివేరుకు చెందిన కట్టమూరి జగదీష్, యల్లమిల్లి దుర్గాప్రసాద్ కార్మికులుగా పనిచేస్తున్నారు. ఘటనా స్థలంలో మృతుల కుటుంబాల రోధన హృదయ వికారంగా మారింది. 24 ఎత్తున ఉన్న ఏడు ట్యాంక్‌లకు సంబంధించి 5వ నంబరు ఎడిబుల్ ఆయిల్ ట్యాంక్‌ను శుభ్రం చేస్తుండగా ఈ ఘటన జరిగిందని తెలిపారు. 24 అడుగుల ఎత్తుగల ట్యాంక్‌లో ఊపిరాడక మృతి చెందారని తెలిపారు. ఒకరి వెనకాల మరొకరు దిగి మృతి చెందారన్నారు. ఆ ఇనుప ఆయిల్ ట్యాంక్ క్రింది బాగాన వెల్డింగ్ కట్టర్‌తో కట్ చేసి నూనె జిడ్డులో పడి ఉన్న మృతదేహాలను బయటకు తీసారు. క్షణాల్లో ఆ ప్రాంతమంతా శోకసంద్రంలో మునిగిపోయింది. జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా ఘటనపై ధర్యాప్తునకు ఆదేశించారు. ఆ దుర్ఘటన చాలా విచారకరమని, పరిశ్రమను తక్షణమే మూసివేయాలని ఆదేశించారు. నియోజకవర్గ వైఎస్సార్సీ ఇన్‌చార్జి దవులూరి దొరబాబు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో మాట్లాడి మృతుల కుటుంబాలకు ఒక్కరికి రూ.25 లక్షలు చొప్పున ప్రభుత్వ సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫ్యాక్టరీ నుండి ఒక్కొక్క మృతుని కుటుంబానికి మరో రూ.25 లక్షలు అందించేందుకు నిర్ణయించి ప్రకటన చేసారు. దీంతో ప్రతీ బాధిత కుటుంబానికి రూ.50 లక్షల రూపాయలు అందించడంతో పాటు, బాధిత కుటుంబాల్లోని ఒక్కొక్కరికి పరిశ్రమలో ఉద్యోగం, ప్రభుత్వం నుండి జగనన్న ఇళ్లు అందిస్తామని ప్రకటించారు. దీంతో సాయంత్రం ఏడుగురు మృత దేహాలను కాకినాడ జనరల్ ఆస్పత్రికి పోస్ట్‌మార్టంనకు తరలించారు. కాగా పరిశ్రమ నిర్వహణకు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులున్నాయే విషయంలో ధర్యాప్తు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అంతవరకు పరిశ్రమను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. అయితే మృతుల్లో విచ్చంగి సాగర్ అవివాహితుడు కాగా, కుర్ర రామారావుకు ఎనిమిది మంది పిల్లలున్నట్లు బంధువులు రోధిస్తూ తెలిపారు. మృతుని బార్య ఏడవ నెల గర్భవతి కావడంతో మరింత విచార వాతావరణం నెలకొంది.

# ఏరీ నెహ్రూలు!

≫ రాజ్యసభలో విపక్షాలు ఇదే విధంగా అనుసరించడంతో ప్రధానిమోడీ కాంగ్రెస్ శైలిపై తీవ్రస్థాయిలో విమర్శలుచేసారు. కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తోందని, చిన్నదేశాలు ఒవైపు అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే భారత్ ఆరుదశాబ్దాలకాలం నష్టపోయిందని ఆయన పేర్కొన్నారు. సమస్యలకు శాశ్వతపరిష్కారం ఎప్పుడూ కాంగ్రెస్ చూపించలేదని అదే మా హయాంలో శాశ్వత పరిష్కారాలవైపు ముందుకు అడుగులువేస్తున్నట్లు ప్రధాని వివరించారు. కాంగ్రెస పార్టీ నిరంతరం కుట్రలతోనే కొనసాగిందని అందువల్లనే ఓటర్లు తిరస్కరించారని మోడీ పేర్కొన్నారు. కాంగ్రెస్‌తోపాటు విపక్షాలుకూడా ప్రధాని పైనే విమర్శలు ఎక్కుపెట్టాయి. గౌతమ్ ఆదాని అభివృద్ధికి, అధానిగ్రూపు కంపెనీలవృద్ధికి మోడీతో పాటు ఆయన ప్రభుత్వం కూడా ప్రోత్సాహం ఇచ్చిందని, లోక్‌సభ, రాజ్యసభల్లో తాము ప్రస్తావించిన అంశాలకు ప్రధానినుంచి జవాబు రాలేదని పేర్కొన్నారు. ప్రధానిమోడీపైనా, ఆదానిపైనా తాను చేసిన ప్రసంగంలోని భాగాలను ఎందుకు తొలగించారని రాహుల్‌ప్రశ్నించారు. అలాగే కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే కూడా ఇదే విధమైన ఫిర్యాదులుచేసారు.




మీడియాతో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

# ఎస్ఎస్ఎల్‌వి డి2 నేడే ప్రయోగం

≫ ఒక్క సెకన్ల వ్యవధిలో భూమికి 450 కిలోమీటర్ల అంతరిక్ష కక్ష్యలో ప్రవేశపెడుతుందన్నారు. ఈ ఉపగ్రహాలు ఒకే కక్ష్యలో అంతరిక్షంలో చేరి తమ సేవలు అందించనున్నాయి. వీటిలో భారత శాస్త్రవేత్తలు రూపొందించిన 156.3 కిలోల బరువు ఉన్న ఇఓఎస్ 07 ఉపగ్రహం ముఖ్యమైనది. భూ పరిశీలన కోసం ఇస్రో ఈ ఉపగ్రహాన్ని రూపొందించింది. యుఎస్‌ఎకు చెందిన అంటారిస్ సాఫ్ట్‌వేర్ వారు రూపొందించిన 10.2 కిలోల బరువైన జానస్-1 ఉపగ్రహం సాంకేతిక పరిశోధనలకు ఉపయోగపడుతుంది. స్పేస్ కిడ్జ్ ఇండియా సహాయంతో దేశంలోని 750 మంది విద్యార్థినులు రూపొందించిన సమాచార ఉపగ్రహం 8.8 కిలోల బరువు ఉన్న ఆజాది-2 శాట్ కూడా ఇందులో ఉంది. ఈ మూడు ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చనున్న ఎస్ఎస్ఎల్‌వి డి-2 రాకెట్ ఈ సారి సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించారు. ఇస్రో ఛైర్మన్ కూడా ఉపగ్రహాల గురించి మాట్లాడుతూ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో తయారైనట్లు చెప్పారు. మూడు ఘన ఇంధన సాలిడ్ మోటార్లతో నిర్మించిన ఈ రాకెట్ శీర్ష భాగంలో ఉపగ్రహాలను అమర్చే విటిఎం పరికరంలో మాత్రమే 50 కిలోల ద్రవ ఇంధనాన్ని కౌంట్‌డౌన్ సమయంలో నింపనున్నారు. ఈ కారణంగా కేవలం ఆరున్నర గంటల కౌంట్‌డౌన్ సమయాన్ని తీసుకుంటున్నారు. 2022 ఆగస్టు 7న జరిగిన ఎస్ఎస్ఎల్‌వి డి1 రాకెట్ ప్రయోగ సమయంలో ఏడు గంటల కౌంట్ డౌన్ సమయాన్ని తీసుకుంటే ఈ సారి దాన్ని మరింత కుదించారు. అప్పుడు కూడా ఆ రాకెట్‌ను ఉదయం 9.18 గంటలకే షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి జరపగా, ఈసారికూడా అదే సమయానికి అదే లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగిస్తున్నారు. ఇదిలావుంటే రాకెట్ ప్రయోగ సమయంలో మన ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు యుఎస్ఎ శాస్త్రవేత్తలు, వందలాది మంది బుల్లి శాస్త్రవేత్తలు కూడా షార్‌లో సందడి చేస్తున్నారు. రాకెట్ ప్రయోగాన్ని వీక్షకుల గ్యాలరీ నుంచి తిలకించేందుకు ఇస్రో అవకాశం కల్పించింది. శ్రీహరికోటలో ఇటీవల వరుస ఆత్మహత్యల సంఘటనల తర్వాత జరుగుతున్న రాకెట్ ప్రయోగమిది. సిఐఎస్ఎఫ్ దళాలు ఆ దురదృష్టకర సంఘటనలను మరిచిపోయి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. కమాండెంట్ రేఖానంబియార్ ఆధ్వర్యంలో షార్‌లో సిఐఎస్ఎఫ్ దళాలు కూంబింగ్ నిర్వహించాయి. తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం కూడా అప్రమత్తమైంది. ఇస్రో ఛైర్మన్ మూడురోజులు ముందుగానే షార్ కేంద్రానికి చేరుకున్నారు. డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎంఆర్ఆర్ సమావేశాలు పూర్తి చేసి ప్రయోగానికి సిద్ధం చేశారు. తెల్లవారుజామున 2.18 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. ఈ ప్రయోగం విజయవంతమై భారత 6వ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌక విజయవంతంగా అంతరిక్ష కక్ష్యను చేరితే అది సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టినట్లవుతుంది. దీని విజయంపై అటు శాస్త్రవేత్తలతో పాటు ఇటు దేశ ప్రజలు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# చైర్మన్ సీటులో పరుగుల రాణి

≫ అభినందన సందేశాలు వెల్లువెత్తాయి. గర్వంగా ఉంది ఉష. నువ్వు మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నాం. మరోసారి చరిత్ర సృష్టించు. నువ్వు మహిళలందరికీ స్ఫూర్తి అంటూ పోస్టులు పెడుతున్నారు. రాజ్యసభ చైర్మన్, డిప్యూటీ చైర్మన్ లేని సమయంలో వైస్ చైర్‌పర్సన్స్ కమిటీలోని సభ్యులు ఎవరో ఒకరు సభా అధ్యక్ష బాధ్యతలు చూస్తారు. గతేడాది రాజ్యసభకు నామినేట్ అయిన పిటి ఉష. ఈ కమిటీలో సభ్యురాలిగా ఉన్నారు. పయ్యోలి ఎక్స్‌ప్రెస్‌గా పేరొందిన ఆమె, ఆసియా గేమ్స్‌లో పలుమార్లు స్వర్ణ పతకం సాధించారు. 1984 లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో 400 మీటర్ల హర్డిల్స్ ఫైనల్‌లో నాలుగో స్థానంలో నిలిచారు. భారత ఒలింపిక్ సంఘం తొలి మహిళా ప్రెసిడెంట్‌గా ఎన్నికై చరిత్ర సృష్టించారు.

# విద్యార్థుల ప్రతిభ

≫ ఓవరాల్‌గా చిన్నటేకూరు శిక్షణా కేంద్రానికి చెందిన వరదా పవన్ కుమార్ 96.61, మల్లెపోగు అవన్ కుమార్ 95.49, రవణ కిరణ్‌కుమార్ 95.39 పర్సంటైల్ సాధించగా ఈడ్పుగల్లుకు చెందిన మనోజ్ఞ 95.60, అడవి తక్కెళ్లపాడుకు చెందిన అజయ్ భార్గవ్ 93.63 పర్సంటైల్ సాధించి ఎస్సీ గురుకులాల్లో టాపర్స్‌గా నిలిచారని వివరించారు. గతంలో జెఇఇ పరీక్షల్లో సాధించిన ఫలితాల కంటే ఈసారి ఫలితాలు మెరుగ్గా వచ్చాయని తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు

≫ స్థానంతో పాటు హైదరాబాద్ స్థానిక సంస్థల స్థానంలో ఇసి ఎన్నికలు నిర్వహించనుంది. ఎన్నికల నోటిఫికేషన్ ఫిబ్రవరి 16న విడుదలవుతుంది. నామినేషన్లకు చివరి తేది ఫిబ్రవరి 24గా ఉంది. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేది ఫిబ్రవరి27గా ఉంది. ఎన్నికల పోలింగ్ మార్చి 13వ తేదిన జరుగుతాయి.

# 'అప్పర్ భద్ర'పై హాహాకారం

≫ టక రాష్ట్రం భరించే విధంగా మిగతా 12,500 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం భరించే విధంగా అనుమతులు ఇచ్చినట్లు తెలియవచ్చింది. కేంద్రం తన వాటా కింద ఇవ్వాల్సిన 12,500 కోట్ల రూపాయల్లో 5,300 కోట్లరూపాయలు ఇటీవల కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో కేటాయించడం తెలిసిందే. ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించడం ద్వారా అప్పర్ భద్ర గురించి ఆసక్తికర విషాలు బహిర్గతం అయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటి నుంచి ఏపి ప్రభుత్వం పలు సందర్భాలలో అప్పర్‌భద్ర నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ రావడం, సుప్రీం కోర్టులో కేసు వేయడం, ఆ కేసు విచారణ నడుస్తున్న నేపథ్యంలో అప్పర్‌భద్రకు కేంద్రం అనుమతులు, నిధులు ఇవ్వడంతో రాయలసీమ ప్రాంతం భగ్గుమంటోంది. దీంతో రాబోయే కాలంలో తుంగభద్ర, కృష్ణ పరివాహక ప్రాంతంలో దిగువ భాగంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాజెక్టుల పరిస్థితి ఆందోళన కరంగా తయారైంది. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ ఇచ్చిన నీటిపై కాకి లెక్కలు పరిగణలోకి తీసుకుని కర్ణాటక ప్రతిపాదనలు పంపిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నీటి లెక్కలను నీటి పారుదల నిపుణులు, తప్పు బడుతున్నారు. కర్ణాటకలోని తుంగ, భద్ర నదుల ఆనకట్టలను ఆధునీకరించడం ద్వారా ఆదా అయ్యే నీరు, విజయనగర్ ఛానల్స్ నుంచి మిగులు నీరు పరిగణలోకి తీసుకోవాలని, ప్రతిపాదనలో చూపినట్లు తెలిసింది. అదే విధంగా అప్పర్‌భద్రకు బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ కేటాయించిన 10 టీఎంసీల నీరు, బచావత్ ట్రిబ్యూనల్ కేటాయించిన 6టీఎంసీల నీటితోపాటు గోదావరి నదిపై పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా ఆదా అయ్యే నీటిలో 2.4 టీఎంసీల నీరు అప్పర్‌తుంగకు వస్తాయని తదితర నీటి లెక్కలను కలిపి 29.9 టీఎంసీలతో అప్పర్‌భద్ర ప్రాజెక్టు నిర్మాణంకు కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదనలు పంపగా కేంద్ర జలవనరుల శాఖ ఆమోద ముద్ర వేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టుకు నీటి వివాదం, సుప్రీం కోర్టులో వ్యాజ్యం నడుస్తుండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు అభ్యంతరాలను తోసిపారేసి అప్పర్‌భద్రపై కేంద్రం ముందుకు అడుగులు వేయడాన్ని నీటి పారుదల నిపుణులు తప్పు బడుతున్నారు. ఈ విషయంలో ప్రస్తుతం ఆంధ్ర, తెలంగాణ ప్రభుత్వాలు గట్టిగా చర్యలు తీసుకోకపోతే రాబోయే కాలంలో రాయలసీమ ప్రాజెక్టులతో పాటు కృష్ణ, తుంగభద్ర పరివాహక ప్రాజెక్టులకు ప్రమాదం వచ్చే అవకాశం ఉంది. ఇదే సమయంలో బచావత్ ట్రిబ్యూనల్ ప్రకారం కృష్ణ, తుంగభద్ర నదుల పరివాహక ప్రాంతంలో 75శాతం నీటి లభ్యత ఆధారంగా 2060టీఎంసీల నీరు నికర జలాలుగా గుర్తించారు. ఆ నికర జలాలను ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రాలకు దామాషా ప్రకారం బచావత్ ట్రిబ్యూనల్ పంచింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 800 టీఎంసీలు, కర్ణాటకకు 700 టీఎంసీలు, మహారాష్ట్రకు 560 టీఎంసీల నీటిని కేటాయించింది. ఇందులో తుంగభద్ర నది పరివాహక ప్రాంతంలో 75 శాతం నీటి లభ్యత ఆధారంగా 295 టీఎంసీల నీటిని కర్ణాటకకు 126 టీఎంసీలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించింది. 295 టీఎంసీలకు మించి కర్ణాటక నీటిని వాడుకోవడానికి వీల్లేదు. ఇందులో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 126 నికర జలాల్లో హెచ్ఎల్‌సికి 32.5, ఎల్ఎల్‌సికి 29.5, కెసి కెనాల్‌కు 39.9, రాజోలుబండ డైవర్షన్ స్కీంకు 15.9, మరో ప్రాజెక్టు 49 టీఎంసీలు, మైనర్ ఇరిగేషన్‌కు 6.45 టీఎంసీల నికర జలాలను కేటాయించారు. తుంగభద్ర జలాశయంకుపై భాగంలో వర్షాలు రాని సంవత్సరాల్లోనూ, తుంగభద్ర జలాశయం పూడిక ఎక్కువగా ఉండటం వల్ల కేటాయించిన నికర జలాలే అందని పరిస్థితి పలు సందర్భాల్లో ఉంది. ఈ నేపథ్యంలో తుంగ, భద్ర నదుల నుంచి ఎగువ ప్రాంతంలో నికర జలాలను కర్ణాటక వాడుకోవడానికి అవకాశాలు లేవని నికర జలాలే అదనంగా లేవని నీటి పారుదల నిపుణులు చెబుతూ వస్తున్నారు. అయితే 2013 ప్రాంతంలో ఏర్పడిన బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ ప్రకారం నికర జలాలు కాకుండా 65 శాతం పునరుత్పత్తి ద్వారా ఆదాయయ్యే నీటి ఆధారంగా నీటి లెక్కలను తేల్చి కర్ణాటకలోని అప్పర్‌తుంగకు 12 టీఎంసీలు, అప్పర్‌భద్రకు 10 టీఎంసీల నీరు సింగటూరుకు ఎత్తిపోతల పథకానికి 18 టీఎంసీలను కలిపి 40 టీఎంసీల నీటిని కేటాయించినట్లు తెలియవచ్చింది. ఈ విధంగా బ్రిజేష్‌కుమార్ ఇచ్చిన ట్రిబ్యూనల్ తీర్పుపై అప్పట్లో మిగుల జలాల ఆధారంగా ట్రిబ్యూనల్ తీర్పు ఇవ్వడాన్ని అప్పట్లో ఏపి ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్‌ను దాఖలు చేసింది. బచావత్ ట్రిబ్యూనల్‌కు విరుద్దంగా బ్రిజేష్ ట్రిబ్యూనల్ ఇచ్చిన తీర్పుపై 2014, 15 ప్రాంతంలో సుప్రీం కోర్టులో ఏపి ప్రభుత్వం కేసు వేసింది. ఈ కేసుపై ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రస్తావించకుండా తాజాగా అప్పర్ తుంగప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వడం, నిధులు కేటాయించడం చర్చనీయాంశంగా మారింది. సుప్రీం కోర్టులో ఒకవైపు కేసు విచారణ నడుస్తుండగా మరోవైపు అప్పర్ తుంగకు నిధుల కేటాయించడం, అనుమతులు ఇవ్వడాన్ని నీటిపారుదల నిపుణులు, రాజకీయ ప్రముఖులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం లోక్ సభలో ఈ విషయంపై ఆంధ్ర, తెలంగాణ లోక సభ, రాజ్య సభ సభ్యులు గట్టిగా ప్రశ్నించి కేంద్ర నిర్ణయాన్ని అడ్డుకుంటారని ఆశిద్దాం.

## SINGAM KUIL VIOLET THURSDAY

DrawDate on:09/02/23

| DAY - SINGAM SERIES Dr No:173 | DAY - KUIL SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.100000/- 427659 | 1st Prize Rs.100000/- 735890 |
| 2nd Prize Rs.7000/- 14458 | 2nd Prize Rs.7000/- 81214 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05551 11129 28115 33328 60615 | 13738 15575 19296 44701 49582 |
| 75251 75521 88103 89357 98538 | 51342 58491 73871 73992 83123 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0554 0627 1011 1538 2500 4911 5986 | 0977 2035 2199 3540 3803 4380 4434 |
| 7376 8801 8823 | 5415 8475 8624 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1589 2308 2708 2935 3747 6329 7926 | 1766 3714 4174 4982 5823 6261 6728 |
| 7961 7967 8148 | 8476 9577 9807 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0326 2190 3674 5230 6773 8003 9010 | 0000 1043 2654 4333 5931 7397 9252 |
| 0446 2341 3681 5288 6795 8182 9025 | 0030 1067 2729 4355 5947 7631 9341 |
| 0677 2526 3736 5384 7029 8207 9110 | 0072 1087 2915 4440 5965 7676 9351 |
| 0830 2586 4095 5402 7034 8300 9292 | 0217 1159 2927 4619 5997 7697 9371 |
| 0888 2596 4107 5524 7038 8511 9378 | 0238 1162 3012 4652 6154 7721 9501 |
| 0994 2727 4271 5565 7092 8513 9494 | 0281 1336 3107 4721 6422 7962 9562 |
| 1005 2737 4625 5897 7209 8523 9580 | 0294 1337 3290 4787 6463 8347 9593 |
| 1156 2756 4918 6059 7211 8537 9628 | 0302 1371 3310 4795 6579 8419 9806 |
| 1190 3065 5000 6118 7247 8643 9699 | 0336 1443 3339 4904 6635 8432 9842 |
| 1318 3256 5001 6277 7334 8695 9914 | 0771 1547 3366 5032 6640 8667 9856 |
| 1800 3335 5032 6279 7357 8702 | 0835 1617 3383 5048 6694 8836 |
| 1822 3452 5111 6284 7493 8890 | 0867 1948 3389 5057 6921 8971 |
| 1838 3478 5136 6381 7620 8895 | 0884 2210 3395 5218 7069 8997 |
| 1857 3502 5152 6505 7626 8976 | 0928 2262 3435 5654 7078 9167 |
| 2148 3531 5222 6743 7907 9004 | 1025 2481 4006 5811 7136 9214 |

## ROSA DEAR PLATINUM THURSDAY

DrawDate on:09/02/23

| DAY - ROSA SERIES Dr No:173 | DAY - DEAR SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.100000/- 124185 | 1st Prize Rs.100000/- 958447 |
| 2nd Prize Rs.7000/- 57117 | 2nd Prize Rs.7000/- 58343 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09238 24286 31797 39595 54029 | 04256 19612 25839 35794 42909 |
| 55719 66580 71162 71195 97480 | 45590 48101 79339 82681 99145 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2010 3878 4128 4162 4674 6644 6907 | 2047 2785 3860 4017 7184 8290 9207 |
| 8718 9575 9731 | 9291 9800 9940 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0170 0387 1033 1081 5137 5163 6199 | 1935 2710 3560 4703 5600 5668 6104 |
| 7755 7860 8274 | 6543 7655 8128 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0031 1388 2598 4246 6356 8014 9498 | 0047 1432 3553 5584 6735 7602 8943 |
| 0211 1459 2680 4355 6457 8030 9530 | 0163 1542 3618 5609 6824 7626 9158 |
| 0257 1575 2799 4406 6488 8033 9546 | 0178 1678 3675 5733 6897 7895 9159 |
| 0277 1633 2938 4790 6494 8047 9657 | 0294 1789 3755 5814 6992 8061 9302 |
| 0339 1694 3222 4876 6515 8174 9706 | 0636 1808 4147 5817 7070 8064 9333 |
| 0369 1711 3259 4944 7349 8364 9759 | 0876 1881 4227 5894 7087 8304 9399 |
| 0487 1885 3607 5141 7452 8497 9773 | 0944 2062 4239 6015 7103 8402 9643 |
| 0532 1933 3656 5246 7463 8576 9788 | 0966 2085 4621 6085 7120 8437 9681 |
| 0611 1942 3806 5310 7504 8845 9826 | 1145 2112 4829 6092 7158 8468 9890 |
| 0829 2128 3829 5486 7536 8954 9936 | 1163 2174 4880 6130 7192 8555 9977 |
| 0992 2157 3922 5530 7556 9296 | 1200 2192 5043 6345 7302 8695 |
| 0994 2203 3960 5596 7578 9340 | 1275 2341 5077 6357 7337 8921 |
| 1126 2250 4001 5800 7587 9363 | 1326 2526 5282 6535 7392 8927 |
| 1293 2341 4154 5956 7609 9372 | 1343 3063 5459 6698 7474 8934 |
| 1308 2469 4192 6215 7873 9477 | 1413 3227 5526 6729 7567 8942 |

## THANGAM VAIRAM GAME THURSDAY

DrawDate on:09/02/23

| DAY - THANGAM SERIES Dr No:173 | DAY - VAIRAM SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.100000/- 241374 | 1st Prize Rs.50000/- 354246 |
| 2nd Prize Rs.7000/- 85209 | 2nd Prize Rs.7000/- 79890 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11730 14731 24548 27691 33291 | 08468 10745 10803 29314 35243 |
| 44330 53860 67412 79942 81738 | 37020 44482 48687 66755 81684 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1752 1806 3147 3387 6857 7322 8207 | 0496 0513 2238 5645 6227 6993 7710 |
| 8812 8910 9293 | 7802 7854 9220 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0912 1078 3120 4155 5246 7165 8807 | 3247 4031 4068 4742 4783 6945 8177 |
| 9377 9549 9779 | 8330 8833 9592 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 1606 2811 3901 4752 6685 8855 | 0041 1508 2875 3906 6276 7203 8862 |
| 0095 1736 2858 3946 4832 6707 9120 | 0193 1630 3008 3979 6293 7243 8974 |
| 0147 1952 2978 4090 4885 6727 9130 | 0272 1712 3056 3998 6377 7326 9062 |
| 0221 1975 3014 4161 4938 7064 9270 | 0446 1814 3098 4000 6438 7365 9139 |
| 0286 1976 3100 4197 4998 7225 9294 | 0465 1925 3122 4435 6471 7559 9303 |
| 0299 1997 3183 4249 5132 7296 9523 | 0540 1928 3141 4620 6474 7633 9396 |
| 0362 2012 3185 4362 5284 7306 9622 | 0585 2047 3339 4853 6608 7653 9812 |
| 0443 2113 3218 4364 5345 7522 9707 | 0779 2073 3387 5005 6706 7669 9823 |
| 0775 2283 3424 4369 5421 7564 9827 | 0931 2100 3412 5178 6759 8253 9888 |
| 0946 2584 3445 4374 5488 7858 9896 | 1014 2107 3448 5305 6821 8294 9894 |
| 1087 2607 3515 4499 5652 8021 | 1052 2211 3545 5384 6824 8442 |
| 1107 2640 3518 4586 5990 8030 | 1053 2595 3623 5563 6940 8594 |
| 1146 2664 3672 4622 6180 8150 | 1111 2709 3671 5855 6942 8651 |
| 1217 2675 3850 4638 6194 8713 | 1170 2715 3723 6074 7019 8692 |
| 1546 2809 3884 4643 6646 8756 | 1218 2778 3792 6256 7152 8699 |

## NALLANERAM MANI GAME THURSDAY

DrawDate on:09/02/23

| DAY - NALLANERAM SERIES Dr No:173 | DAY - MANI SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.50000/- 612120 | 1st Prize Rs.50000/- 249366 |
| 2nd Prize Rs.7000/- 41663 | 2nd Prize Rs.7000/- 14843 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09699 15073 24786 38582 45487 | 01938 07122 11031 34195 38599 |
| 53603 59691 66820 67476 99073 | 41238 53895 57067 59146 66393 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0013 1349 3097 4013 4869 5033 5285 | 0127 0210 2431 3058 5656 6427 7600 |
| 6507 8401 9538 | 8410 8526 9703 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0123 0516 1265 2948 3025 4108 7096 | 1749 4453 5563 5720 6019 8585 8751 |
| 9600 9733 9734 | 9294 9308 9938 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0140 1759 3265 4891 6278 7505 9004 | 0059 0914 2527 3974 5157 7023 8501 |
| 0210 1815 3287 4949 6354 7653 9090 | 0077 1054 2601 3987 5241 7070 8551 |
| 0400 1819 3392 5069 6472 7659 9100 | 0108 1157 2749 4094 5653 7084 8664 |
| 0528 2067 3425 5071 6508 7741 9203 | 0125 1205 2763 4433 5668 7139 8821 |
| 0709 2096 3597 5258 6678 7813 9359 | 0190 1208 2803 4520 5729 7155 8855 |
| 0775 2281 3857 5297 6723 8141 9490 | 0242 1389 2938 4527 5820 7311 9235 |
| 0786 2338 3864 5309 6744 8185 9634 | 0249 1420 2971 4679 6210 7388 9243 |
| 1194 2521 3896 5414 6818 8213 9646 | 0328 1484 3000 4725 6214 7416 9440 |
| 1241 2565 4177 5851 6939 8331 9858 | 0401 1623 3063 4754 6288 7567 9442 |
| 1326 2835 4194 5911 6957 8446 9936 | 0489 1632 3080 4775 6470 7788 9820 |
| 1372 3051 4303 5918 6958 8572 | 0524 1827 3204 4824 6481 7948 |
| 1377 3084 4431 5932 7162 8658 | 0584 1875 3212 4863 6486 8007 |
| 1401 3135 4527 5948 7211 8714 | 0632 2100 3500 4983 6705 8013 |
| 1559 3205 4554 6200 7349 8911 | 0651 2255 3578 5075 6813 8166 |
| 1679 3232 4570 6239 7356 8994 | 0754 2340 3811 5099 6919 8483 |

## KUMARAN VISHNU FIRE THURSDAY

DrawDate on:09/02/23

| DAY - KUMARAN SERIES Dr No:173 | DAY - VISHNU SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.50000/- 822905 | 1st Prize Rs.50000/- 538946 |
| 2nd Prize Rs.7000/- 35837 | 2nd Prize Rs.7000/- 48364 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08796 21545 23861 24900 32822 | 05645 32237 35416 35662 44644 |
| 48912 56822 74710 80101 96039 | 50469 60867 82412 84701 89675 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1704 2268 3437 4021 4536 5306 6607 | 0448 0826 1270 3341 3758 6493 6861 |
| 7315 7601 9395 | 7417 8522 8805 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0275 1396 1742 2262 6989 8060 8651 | 0285 0579 1890 2262 6010 6200 7444 |
| 8749 8984 9986 | 8698 9144 9523 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0032 1057 2424 4001 5634 7328 9030 | 0056 2560 3597 4646 5974 7469 9154 |
| 0091 1392 2541 4032 5674 7603 9108 | 0136 2586 3661 4706 6134 7950 9160 |
| 0211 1395 2705 4142 5798 7785 9164 | 0481 2603 3842 4806 6232 7981 9171 |
| 0293 1421 2759 4366 5857 7831 9230 | 0556 2618 3911 4930 6242 8058 9187 |
| 0399 1431 2821 4396 5938 8106 9312 | 0914 2636 3934 4939 6392 8071 9308 |
| 0533 1493 2874 4487 5989 8151 9346 | 1042 2824 3967 4976 6500 8185 9329 |
| 0540 1504 2885 4588 6066 8158 9643 | 1045 2859 4259 4995 6682 8414 9357 |
| 0690 1549 2890 4920 6109 8431 9683 | 1072 3103 4325 5027 6790 8472 9595 |
| 0695 1607 2892 4953 6580 8487 9732 | 1353 3278 4345 5148 6842 8496 9665 |
| 0729 1799 3130 5008 6613 8491 9832 | 1478 3298 4373 5345 6899 8709 9915 |
| 0735 1828 3313 5199 7030 8579 | 1619 3315 4381 5473 6954 8790 |
| 0868 2022 3551 5217 7063 8582 | 1636 3469 4513 5562 6977 8920 |
| 0984 2237 3578 5340 7147 8704 | 1642 3553 4543 5587 7042 8944 |
| 0992 2374 3600 5407 7213 8899 | 1653 3569 4587 5715 7179 9078 |
| 0997 2418 3893 5415 7326 8940 | 2114 3572 4607 5931 7288 9142 |

## SWARNALAXMI LION SILVER THURSDAY

DrawDate on:09/02/23

| SWARNALAXMI SERIES Dr No:173 | DAY - LION SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.50000/- 728720 | 1st Prize Rs.50000/- 638382 |
| 2nd Prize Rs.7000/- 63219 | 2nd Prize Rs.7000/- 73235 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17348 28211 39409 39933 41606 | 16395 16908 27421 38809 49766 |
| 52327 63820 74633 85760 96465 | 51512 62233 73451 84542 95213 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0071 5846 6217 6277 6501 6553 6699 | 1769 2724 3321 5049 5920 6591 7634 |
| 7416 8593 9094 | 9132 9420 9728 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0382 0642 2386 2410 4015 4497 4888 | 0150 1748 2137 2244 4255 4894 5825 |
| 5098 8059 8423 | 6390 6651 7862 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0048 1929 3036 4356 5852 7887 9131 | 0015 1944 3111 4092 5376 6776 8446 |
| 0129 1942 3178 4511 5952 7984 9159 | 0318 1985 3154 4166 5583 6845 8478 |
| 0245 1986 3202 4661 6138 8086 9444 | 0479 2039 3174 4247 5656 7039 8573 |
| 0472 2110 3215 4789 6242 8115 9586 | 0552 2056 3222 4327 5880 7055 8831 |
| 0582 2130 3265 4927 6418 8269 9587 | 0598 2106 3279 4378 5886 7183 9059 |
| 0699 2291 3417 4953 6430 8293 9589 | 0651 2128 3338 4390 5933 7241 9140 |
| 0999 2384 3443 5152 6584 8359 9613 | 0804 2175 3460 4403 6097 7380 9197 |
| 1006 2443 3586 5206 6723 8408 9621 | 0877 2204 3568 4463 6196 8023 9487 |
| 1157 2495 3642 5330 6740 8475 9691 | 1007 2305 3570 4540 6304 8078 9886 |
| 1280 2499 3702 5352 6961 8582 9843 | 1124 2483 3663 4561 6316 8138 9976 |
| 1356 2587 3863 5613 7058 8777 | 1138 2522 3835 4592 6377 8143 |
| 1534 2773 3912 5689 7080 8849 | 1418 2546 3836 4609 6378 8168 |
| 1630 2836 3922 5704 7295 8879 | 1767 2565 3857 4635 6467 8228 |
| 1687 2958 4076 5770 7343 8896 | 1794 2738 3928 4714 6552 8246 |
| 1704 3030 4243 5777 7654 9003 | 1795 3075 4056 5127 6678 8413 |

## వారం - వర్జ్యం

**10-2-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, కృష్ణ పక్షం, కారి ధనిష్ఠ

పంచమి తె.05-49; హస్త రా.09-41

శే.వర్జ్యం ఉ.06-58

తిరిగి వర్జ్యం తె.05-54 ల

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ఆకస్మిక ధన లాభం.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** స్త్రీలకు శుభ యోగం. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**కన్య:** విద్యార్థులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**తుల:** కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది. ముఖ్యమైన నిర్ణయాలు వాయిదా.

**వృశ్చికం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. సామాన్య ధన లాభాలుంటాయి.

**ధనుస్సు:** శుభ కార్యాలకు హాజరవుతారు. మీ మంచితనమే మీకు శ్రీరామ రక్ష.

**మకరం:** అదనపు బాధ్యతలు ఉంటాయి. సంయమనంతో వ్యవహరించండి.

**కుంభం:** చిరు వ్యాపారులకు సామాన్యం. ఉద్యోగ ప్రయత్నం ఫలించే సూచన.

**మీనం:** స్థిరాస్తులు కొనుగోలు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మనం భక్తుల సేవకోసమే పని చేద్దాం!



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి

## గత యేడాది బంధువుల దర్శనాలకు ప్రాధాన్యం

## సామాన్యభక్తుల పాట్లు శివయ్యకే ఎరుక

## అధికారుల సమీక్షలో ఎంఎల్ఏ అసంతృప్తి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** 'మనం సేవకులం,భక్తులకు సుదర్శనంకోసమే పని చేద్దాం. చేయాలి, గత ఏడాది పోలీసులు, దేవస్థానం సిబ్బంది తమ బంధువుల దర్శనాలకు ఇచ్చిన ప్రాధాన్యత విధి నిర్వహణలో చూపలేదు. నేనేమో స్వామి గర్భగుడి వద్ద భక్తులకు సుదర్శనం కోసం కూర్చున్నాను. బంధువుల దర్శనాలకు ఏడాదంతా ఉపయోగించుకోండి శివరాత్రి పర్వదినాన ఒక్కరోజు స్వామి సేవలో తరించండి.గత ఏడాది ఎస్పి వచ్చి గేట్లు వేయకుంటే ఏం జరిగేదో ముక్కంటీశునికే ఎరుక. గత ఏడాది జరిగిన తప్పిదాలు ఈ ఏడాది జరగకుండా అధికారులు పని చేయండి. ఏ శాఖ ద్వారా తప్పిదం జరిగినా తాను ఉన్నతాధికారులకు మొహమాటం లేకుండా ఫిర్యాదు చేస్తామని శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల అధికారుల సమీక్షా సమావేశం స్పష్టం చేసారు.గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనా భవనానికి సమీపంలో త్రినేత్ర అతిథి గృహం సమావేశం హాలులో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశంను ఎంఎల్ఏ ఏర్పాటు చేసారు. గత ఏడాది జరిగిన సంఘటనలకు సంబంధించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తీవ్ర మనోవేదనతో అధికారుల సమావేశంలో తన మనస్సులోని మాటను బయట పెట్టారు. గత ఏడాది తాను ఒకటిన్నర రోజు పాటు కనీసం భోజనం చేయకుండా పని చేసాను.

**ఆ ఒక్కరోజు సేవకులుగా పని చేయండి:**

సమీక్షా సమావేశంలో వివిధ శాఖల అధికారులు చేసిన,చేపట్టిన పనులకు సంబంధించి ఎంఎల్ఏ దృష్టికి తెచ్చారు. తరువాత ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన తప్పిదాలు ఈసారి జరగవనే భరోసా అధికారులు ఇచ్చిఉంటే తాను ఎంతో సంతోష పడేవాడినన్నారు. కానీ అలా కాకుండా 'భగవంతుని దయ వల్ల' అని చెప్పటం తనకు బాధేస్తుందన్నారు. గత ఏడాది ఆలయ సిబ్బంది, పోలీసులు ఎవరికి వారు తమ బంధువుల దర్శ నాలకే పరిమితయ్యారు. ఈ ఏడాది అదే వాతా వరణం చోటు చేసుకుంటే ఉద్యోగులు ఇంటికి వెళ్లక తప్పదన్నారు. ఇక శివరాత్రి రోజు అందరం 'శివసేవకులమే' అని పని చేయాలి. ప్రతి ఒక్కరు దేవస్థానం సిబ్బంది, ధర్మకర్తల మండలి 'శివమాలను' ధరించాలని శాసనసభ్యుడు సూచించారు. వచ్చిన భక్తులకు సుదర్శనం జరిపించి జనం ఆశీర్వదం అందుకుంటామని పిలుపు నిచ్చారు.గత ఏడాది మధ్యాహ్నం 3గంటలకు ఎస్పి వచ్చి గేట్లకు తాళాలు వేయకుంటే ఏం జరిగి ఉండేదో ఆ ముక్కంటీశునికే ఎరుక అని సమీక్షలో వివరించారు.అలాంటి సంఘటనలు మరో సారి పునరావృతం కాకుండా పని చేయాలన్నారు. అధికారులకు ఏం సదుపాయాలు కావాలన్నా అందించుటకు ప్రభుత్వం సిద్దంగా ఉంది కానీ శివరాత్రి పర్వదినాన, లింగోద్భవం సందర్భంగా సిబ్బంది విధులను విస్మరిస్తే సహించేది లేదని ఎంఎల్ఏ స్పష్టం చేసారు.ముఖ్యంగా దేవస్థానం సిబ్బంది ఓవర్‌యాక్షన్ తగ్గించాలి.వ్యాపారధోరణి మానుకోవాలని సూచించారు.ఆ ఒక్క రోజూ అందరం వచ్చిన భక్తులకు సేవలందించి పునీతులౌతామని పిలుపు నిచ్చారు.ముఖ్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి పిలుపు నిచ్చారు.

**కొత్తదనం ఉండాలి:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏటా నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పాత అలంకరణలే కాకుండా కొత్తదనం కల్పించాలని సూచించారు. ముఖ్యంగా అకట్టుకునే విధంగా లైటింగ్ ఉండాలన్నారు. పారిశుధ్యంలో ఎక్కడా ఇబ్బంది రాకూడదన్నారు. క్యూలైన్లు చక్కగా ఉండాలన్నారు. ట్రాఫిక్‌కు సంబంధించి ముందుజాగ్రత్తగా చర్యలు తీసుకోవాలన్నారు.

అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటుపనులు నిలిపి వేసి రథోత్సవం పూర్తి అయిన వెంటనే పనులు ప్రారంభించి రెండు నెలల్లో పూర్తి చేయాలని విద్యుత్ శాఖను ఆదేశించారు.సమీక్షా సమావేశంలో ఎంఎల్ఏ బియ్యపు మధుసూధన రెడ్డితోపాటు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికెసాగర్‌బాబు, ఇఇ మురళీధర్‌రెడ్డి, డివైయస్‌పి విశ్వనాధం, సిఐ అంజూయాదవ్, ఆలయ ప్రధాన అభిషేకం గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, పారోహితులు అర్ధగిరి మున్సిపల్ కమిషనర్ బి.బాలాజి నాయక్, శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు,రఘునాధ్‌రెడ్డి బోర్డు సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



రాగిజావ పంపిణీలో భాగస్వామ్యం ఒప్పందం అనంతరం సిఎం జగన్‌ను అభినందిస్తున్న సత్యసాయి ట్రస్టు చైర్మన్ రత్నాకర్,ఇతర ప్రతినిధులు

## ఆరోగ్యవంతమైన సమాజానికి పిల్లల పోషణపై

## అత్యంత శ్రద్ధ అవసరం : సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆరోగ్యవంతమైన సమాజం వర్థిల్లాలంటే పిల్లల పోషణ విషయంలో అత్యంత శ్రద్ధ అవసరమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.పిల్లల్లో ముందుగానే ఆరోగ్య సమస్యలను గుర్తించి,వారి పట్ల శ్రద్ధవహించాలన్నారు. బాలలు ఆరోగ్య సమస్యలను అధిగమించేందుకు వారికి పాఠశాలలు, పూర్వ ప్రాథమిక విద్యాకేంద్రాల్లోగుడ్డుతో పాటుగా రాగిజావను అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం మార్చి 2నుంచి అమలులోకి వస్తోందని వివరించారు. జగనన్న గోరుముద్దలో మరో పోషకాహా రంగా రాగిజావను ప్రభుత్వం చేర్చింది. మధ్యాహ్న భోజన పథకం గోరుముద్దలో పిల్లల్లో కాల్షియం, ఐరన్ లోపాలు లేకుండా నివారించడానికి రాగి జావను ఇవ్వాలన్నది ప్రభుత్వ నిర్ణయం.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి సత్యసాయి సేవా ట్రస్టు భాగస్వామ్యం అవుతుంది.గురువారం ముఖ్యమంత్రి జగన్ సత్యసాయి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రత్నాకర్ ఇతర ప్రతినిధులు సిఎం జగన్‌ను కలిసి ఆయన సమక్షంలో రాగిజావను గోరుముద్దలో అంశంగా చేసేందుకు ఒప్పందం (ఎంవోయూ) చేసుకున్నారు.

ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ రాగి జావను మధ్యాహ్నం భోజనంలో ఇవ్వడానికి ముందుకు వచ్చిన సత్యసాయి సేవా ట్రస్టు భాగ స్వామ్యం అవుతున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేసింది.రాష్ట్ర విద్యామంత్రి బొత్స సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం సత్య సాయి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రత్నాకర్ మీడి యాతో మాట్లాడుతూ రాగిజావ కార్యక్రమంలో తమ సంస్థ భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. బాబా వారు సేవా కార్యక్రమాలకు ముఖ్యంగా పిల్లల ఆరోగ్యం,వైద్యసేవల పట్ల శ్రద్ధ చూపించాలని ఆదేశించే వారన్నారు.సీఎం జగన్ బాలల ఆరోగ్యంపట్ల చూపిస్తున్న శ్రద్ధను గమనించి ఈ కార్యక్రమంలో అంతర్భాగమయ్యామన్నారు.

## మూడు ఉపగ్రహాలప్రయోగం విజయవంతం కావాలి

### శ్రీవారిని ప్రార్థించిన ఇస్రో బృందం

**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** ఇస్రో శుక్రవారం ఉదయం ప్రయోగించనున్న మూడు ఉపగ్రహాలు విజయవంతం కావాలని శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు ఇస్రో డైరెక్టర్ ఏకె పాత్ర, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసగుప్త తెలిపారు. పిఎస్ఎల్‌విడి 2 రాకెట్ మూడు ఉపగ్రహాలను మోసుకుని రోదసిలోకి దూసుకెళ్లనుందన్నారు. ఈ ప్రయోగాలకు ముందు ఆనవాయితీగా కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందు కోవడం కోసం వచ్చామన్నారు. శ్రీవారి పాదాల చెంత నమూనాలు ఉంచి పూజలుచేశారు.

## తిరుమల కొండపై మాంసాహార భోజనం

### షికారీలు పొరబాటుచేశారంటున్న టిటిడి

**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ద పుణ్యక్షేత్రం తిరుమలకొండపై అపవిత్రం చేసేలా ఏకంగా మద్యం సేవించి మాంసాహార భోజనం ఉంచుకోవడం సంచలనంగా మారింది. నిత్యం భక్తుల రద్దీతో ఉండే షాపింగ్‌కాంప్లెక్స్ ప్రాంతంలో ఏకంగా కొందరు షికారీలు తమతమ వ్యాపారాలు చేసుకుంటూ గురువారం ఉదయం మాంసాహార భోజనం గిన్నెల్లో కలిగిఉన్నారు. స్థానికులు ఈ విష యాన్ని విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. విజిలెన్స్ అధికారులు అక్కడకుచేరుకుని షికారీలను అదుపులోకి తీసుకున్నారు. తిరుపతినుంచి తిరుమ లకు తమ వ్యాపారాల కోసం పలువురు షికారీలు ద్విచక్రవాహనాలపై వస్తుంటారు. కొండపై అడవి కోళ్ళు, జింకలు,కుందేళ్ల వన్యప్రాణులు ఉంటాయి. ఈ మాంసం భోజనం కలిగివున్న షికారీలను కౌన్సిలింగ్ చేసి వదలిపెట్టారు.

## రోడ్డు ప్రమాదంలో బిటెక్ విద్యార్థులు మృతి

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** మోటారు సైకిల్‌పై వెళ్తున్న ఇరువురు ఇంజనీరింగ్ విద్యార్థులు లారీ ఢీకొన్న ప్రమాదంలో వారు దుర్మరణం చెందిన సంఘటన ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం బైపాస్ రోడ్డులో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో వేగవరం నోవా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కొట్టేటి సాయి (మల్లవరం, గోకవరం మండలం), మేకా జానకీ రామ్ ( రేపల్లె, గుంటూరు జిల్లా) అనే ఇరువురు విద్యార్థులు మృతి చెందినట్లు గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పరారయ్యాడు. జంగారెడ్డిగూడెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుమలలో వసతి కల్పనలో మార్పులు!



## మరింత పారదర్శక విధానం దిశగా చర్యలు

## గది ఖాళీచేసే సమయంలోనూ ముఖగుర్తింపు!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు చేరుకుంటున్న భక్తులకు వసతి కల్పనలో ప్రస్తుతం అమలవుతున్న విధానంలో మరికొంత మార్పు చేయాలనే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఆలోచన చేస్తున్నారు. ప్రస్తుతం పలు రకాలుగా కొండపై గదిని పొందుతున్న భక్తులు సిఫార్సులేఖలతో బాటు తమ ఆధార్‌కార్డు ఆధారం సమర్పిస్తున్నారు. సామాన్యభక్తులు ఆధార్‌కార్డుతో సిఆర్ఓ విచారణ కార్యాలయం వద్ద క్యూలైన్‌లో నిలబడి గదిని పొందుతున్నారు.తిరుమలలో భక్తులకు సిఆర్ఓ, పద్మావతి, ఎంబిసి, కౌస్తుభం విచారణ కార్యాలయాల వద్ద గదుల కేటాయింపు జరుగుతుంది. గదిని తీసుకునే సమయంలో భక్తుడి ఫోటోను కౌంటర్ సిబ్బంది చిత్రీకరిస్తున్నారు. తిరిగి గదిని ఖాళీ చేసేసమయంలో గదిని పొందిన భక్తుడే ఉండాల్సిన అవసరంఉండదు. ఆ భక్తుడు గదిని పొందిన సమయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న మొబైల్‌నంబర్‌కు ఎస్ఎంఎస్ వస్తుంది. ఆ కోడ్‌నంబర్‌తో గదిని ఎవరైనా ఖాళీ చేసేలా సదుపాయం ఉంది. దీనివల్ల గదిని తీసుకున్న కొందరు భక్తులు ఆగదిని ఖాళీ చేసినా మళ్లీ ఇతర భక్తులకు అలాట్ మెంట్ చేస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. ఈ కారణంగా ఇందుకు నూతన విధానం అమలుచేసి గదిని పొందిన భక్తుడే తిరిగి ఆ గదిని ఖాళీచేయడానికి బయోమెట్రిక్ విధానంగానీ, ముఖగుర్తింపు (ఫేస్‌రికగ్నిషన్)విధానం అమలు చేయాలని చర్చిస్తున్నారు. దీనివల్ల గదిని పొందిన భక్తులు 24గంటల్లోపే ఖాళీ చేసిన వెంటనే ఆ గదికి సంబంధించి పొరబాట్లుగానీ, 24గంటలు దాటిన తరువాత మళ్లీ పొడిగింపు వంటి సమస్యలు తలెత్తవని భావిస్తున్నారు. తిరుమ లలో వసతి కల్పనకు సంబంధించి 7,500వరకు గదులు ఉండగా ఇందులో 7వేల గదులు రోజువారీగా భక్తులకు కేటాయిస్తున్నారు. 50 రూపాయల అద్దె గదుల నుంచి 6,800 రూపాయలవరకు అద్దె గదులు ఉన్నాయి. 50,100 రూపాయల అద్దె గదులకు 500 రూపాయలు కాషన్ డిపాజిట్ చెల్లించాల్సి వస్తుంది. మిగిలిన అద్దెగదులకు అద్దెకుసమానంగా డిపాజిట్ డిజిటల్ పేమెంట్స్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం గదులు తీసుకున్న భక్తులే ఖాళీచేసే సమయంలో వారి వేలిముద్రగానీ, ముఖగుర్తింపుతో సాఫ్ట్‌వేర్ తీసుకు రావాలని యోచిస్తున్నారు. ఈవిధానం ప్రయోగాత్మకంగా వారంరోజులు పరిశీలించి భక్తుల నుంచి అభిప్రాయాలు తీసుకున్నతరువాత రానున్న వేసవి నాటికి పూర్తిస్థాయిలో అమలుచేసేదిశగా చూడనున్నారు. ఇప్పటికే తిరుమలలో సామాన్యభక్తుకు వసతి కల్పనకు సంబంధించి ఇబ్బందులు తలెత్తకుండా విఐపి బ్రేక్ దర్శన సమయాన్ని కూడా ఉదయం 8గంటలకు మార్పుచేశారు.దీనివల్ల విఐపి భక్తులు బ్రేక్ దర్శనం రోజు నేరుగా తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకుని వెళుతున్నారు. అయితే వివిఐపిలు మాత్రం ఇప్పటికీ ముందురోజురాత్రి తిరుమలకు చేరుకుని తిరిగి మరుసటిరోజు ఉదయం గదిని ఖాళీ చేయడం జరుగుతోంది.



అంజంజి వినాయకుని ఆలయంలో సంకట హార చతుర్థి పూజలు

## అంజంజి వినాయకునికి సంకట చతుర్దశి హోమాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాల యంలో గురువారం సంకటహర చతుర్థశి సంద ర్భంగా అంజంజి వినాయకునికి ప్రత్యేక పూజలు, హోమాలు, అలంకారాలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు.గతంలో ఏడాదికి ఒక సారి నిర్వహించే పూజలను ప్రస్తుతం ప్రతి నెల ఆర్జిత సేవగా మార్చారు. శ్రీకాళహస్తీశ్వ రాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పలు మార్పులు చేర్పులు, కొత్త సేవలను ప్రవేశపెట్టారు. గురువారం సంకట చతుర్థశిని పురస్కరించుకొని అంజంజి వినాయక స్వామివద్ద గణపతి హోమా పూజలు శాస్త్ర యుక్తంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరు పూజలు జరుపుకునే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుత పూజలకు ప్రాశస్త్యం పెరుగుతుంది. పూజలు జరిపించుకునే వారి సంఖ్య కూడా పెరుగు తుంది. మొదట ఆలయపారోహితులు కలశ స్థాపన పూజలు నిర్వహించారు.

గణపతి హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. తరువాత అంజంజి వినాయకుని ఆలయంలో వెలసిన మూల విరాట్టుకు విశిష్ట అలంకారాలు నిర్వహించారు.ధూప దీప నైవేద్యాలు నివేదించి పూర్ణ హారతులు అందించారు.ఈ కార్యక్రమాల్లో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజర య్యారు. ఏర్పాట్లను ఆలయ ఇన్స్పెక్టర్లు హరి యాదవ్, వేదపండితులు అర్ధగిరి అర్చకులు విశ్వ నాధ్ శర్మ, పరిచారకులు రాకేష్‌శర్మ,ధర్మకర్తల మండలి సభ్యులు హాజరయ్యారు.

# కృష్ణా-మాగనూరు మధ్య నూతన బ్రాడ్‌గేజ్ లైన్ ప్రారంభం



**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్-మునీరాబాద్ నూతన రైల్వే లైన్ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా-మాగనూర్ స్టేషన్‌ల మధ్య 12.7 కిలోమీటర్ల దూరం మేర కొత్త బ్రాడ్‌గేజ్ విద్యుత్ రహిత ప్రధాన లైన్ పనులు పూర్తి అయి ప్రారంభించబడింది. ఇది తెలంగాణ అండ్ కర్ణాటక రాష్ట్రాల సరి హద్దు పరిధిలో ఒక ముఖ్యమైన ప్రాజెక్టు. మహబూబ్‌నగర్-దేవరకద్ర విభాగం ఇప్పటికే సికింద్రాబాద్-కర్నూల్ మధ్య గల సెక్షన్‌లో ఉంది. ఇప్పుడు ఈ కొత్త లైన్ దేవరకద్ర నుంచి ప్రారంభమవుతుంది. ఇప్పుడు మిగిలి ఉన్న మాగనూరు-కృష్ణా మధ్య గల చివరి భాగం పనుల పూర్తితో మహబూబ్‌నగర్-మునీరాబాద్ నూతన లైన్ ప్రాజెక్టు భాగమైన దేవరకద్ర-కృష్ణా మధ్య 66 కిలోమీటర్ల మేర దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని మొత్తం పనులు పూర్తి కావడంతోపాటు ప్రారం భించడం జరిగింది. మహబూబ్‌నగర్-మునీరాబాద్ నూతన లైన్ ప్రాజెక్ట్ చేపట్టేందుకుగాను రూ.3543 కోట్ల తాజా అంచనా వ్యయంతో మంజూరు చేయబడింది. దేవరకద్ర-కృష్ణ మధ్య 66 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న పనులను పూర్తి చేసేందుకు దక్షిణ మధ్య రైల్వే ద్వారా తాజా, సవరించిన అంచనా వ్యయం రూ.943కోట్లు. దేవరకద్ర-జక్లెయిర్ మధ్య 28.3 కిలోమీటర్ల సెక్షన్ మార్చి 2017లో, జక్లేర్-మక్తల్ మధ్య 11.5 కిలోమీటర్ల సెక్షన్ 2020 ఆగస్టులో, మక్తల్-మాగనూరు మధ్య 13.3 కిలోమీటర్లు విస్తరించి ఉన్నా సెక్షన్ పనులు మార్చి 2022లో పూర్తయ్యాయి. ఇప్పుడు మాగనూరు-కృష్ణల మధ్య గల చివరి భాగమైన 12.7 కి.మీ నిడివి గల నూతన రైల్వే లైన్ పనులు పూర్తితో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోగల మొత్తం సెక్షన్ పనులు పూర్తి అయినట్లైంది. దేవరకద్ర, కృష్ణా మధ్య విభాగంలో పనులు పూర్తి కావడంతో ఇప్పుడు ఈ లైన్ గుండా హైదరాబాద్ నుంచి దక్షిణాది రాష్ట్రాల్లోని రాయచూర్, గుంతకల్లు, బళ్లారి, హుబ్లీ, గోవా వంటి అనేక ముఖ్యమైన నగరాలకు అత్యంత అందు బాటులో ఉండే మార్గం మారనుంది. ఇప్పుడు ఇతర మార్గాల ద్వారా రవాణా చేస్తున్న ఇనుప ఖనిజం, సిమెంట్, ఉక్కు మొదలైన ఇతర భారీ వస్తువులను నూతనంగా నిర్మించిన ఈ ప్రత్యామ్నాయ మార్గంలో రవాణా చేయవచ్చు. ఈ నూతన ప్రాజెక్టు హైదరాబాద్, కర్ణాటక రాష్ట్రాల మైనింగ్ బెల్ట్ మధ్య రైల్ల అనుసంధానతను విస్తరించడంతోపాటు ప్రయాణికుల, వస్తువుల రవాణా రెండింటికీ ప్రయోజనం చేకూరుతుంది. తెలంగాణ ప్రాంతానికి చెందిన ఈ ప్రధాన ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడంతో కీలక పాత్ర వహించిన నిర్మాణ శాఖకు చెందిన అధికారులను అలాగే హైదరాబాద్ డివిజన్‌కు చెందిన అధికారులను, సిబ్బందిని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అభినందించారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడం ద్వారా కొత్త ప్రాంతాలకు రైల్ల అనుసంధాన ప్రక్రియ సుగమమైందని అలాగే సరుకు రవాణాతోపాటు ప్రయా ణికుల రవాణాకు మరిన్ని రైళ్లను ప్రవేశ పెట్టడంలో సహాయపడుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు.

## పెద్దపప్పూరు ఇసుకరీచ్ వద్ద హైడ్రామా

### ఇసుక తవ్వకాలకు అనుమతి లేదంటూ జెసి ప్రభాకర్‌రెడ్డి ఆందోళన

### ఆందోళనకు అనుమతి లేదంటూ ప్రభాకర్‌రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు

**పెద్దపప్పూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** అనంత పురం జిల్లా పెద్దపప్పూరు ఇసుక రీచ్‌వద్ద గురు వారం తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్ రెడ్డి, పోలీసుల నడుమ హైడ్రామా నడిచింది. పెద్దపప్పూరు గ్రామసమీపంలో పెన్నానదిలో ఇసుక తవ్వకాలకు అనుమతి లేదంటూ గురువారం జె.సి ప్రభాకర్‌రెడ్డి తన అనుచరగణంతో నేరుగా ఇసుక రీచ్‌కు చేరుకుని ప్లకార్డులు పట్టుకుని ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఇరువురు సిఐలు, ముగ్గురు ఎస్ఐలు, స్పెషల్‌పార్టీ పోలీసులు అక్క డికి చేరుకున్నారు. ఆందోళనకు అనుమతి లేదంటూ పోలీసులు....అక్రమంగా ఇసుకరీచ్ నిర్వహిస్తుంటే పోలీసులు, గనులశాఖ అధికారులు ఏమి చేస్తున్నా రంటూ జె.సి ప్రభాకర్‌రెడ్డి పోలీసులతో వాదనకు దిగారు. ఇసుక రీచ్ అనుమతులు వుంటే చూపాలని లేని పక్షంలో జెసిబిలను, టిప్పర్లను సీజ్ చేసి కేసులు నమోదుచేయాలని జె.సి ప్రభాకర్‌రెడ్డి పట్టు బట్టారు. ఈ విషయంపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి రిసీవ్డ్‌కాపీ ఇవ్వాలని పోలీసులను జె.సి ప్రభాకర్‌రెడ్డి కోరారు. రిసీవ్డ్ కాపీ ఇస్తామంటూనే ఆయనను పోలీసులు జీపులో ఎక్కించుకుని శింగన మల వైపు వెళ్లారు. దీంతో పోలీసు జీపును జె.సి అనుచరులు ఇతర వాహనాల్లో అనుసరించారు. మార్గమధ్యంలో పోలీసులు వారిని అడ్డుకుని పెద్దపప్పూరు పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చారు. దాదాపు మూడు, నాలుగు గంటల తరువాత జె.సి ప్రభాకర్‌రెడ్డిని పోలీసులు పెద్దపప్పూరు పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చి ఆయనపై కేసు నమోదు చేసి స్టేషన్ బెయిల్‌పై విడుదలచేశారు. ఈ సమయంలో పెద్దఎత్తున జె.సి అనుచరులు పోలీసుస్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. పెద్దపప్పూరు పోలీసుస్టేషన్‌లో మనుషులను చంపిన చరిత్ర వుందని మా నాయకున్ని ఏమి చేస్తున్నారంటూ పోలీసులపై జె.సి అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా ఇసుక రీచ్ యదావిధిగా కొనసాగుతుండడం కొసమెరుపు.

# భార్య శవాన్ని మోసుకెళ్తున్న అభాగ్యుడికి ఖాకీల సాయం



భార్యశవాన్ని భుజానవేసుకుని తీసుకువెళ్తున్న భర్త సాములు

**విజయనగరం (ప్రభాతవార్త) :** భార్య శవాన్ని భుజాన మోసుకొని వెళ్లిన భర్త.. కొడుకు మృతదేహాన్ని చేతలపై తీసుకెళ్లిన తండ్రి.. ఇలాంటి వార్తలను అప్పుడప్పుడూ పేపర్లు, టీవీల్లో చూస్తుంటాం. ప్రైవేట్ అంబులెన్స్‌లకు డబ్బులు ఇవ్వలేక.. ప్రభుత్వ ఆస్పత్రులను అంబు లెన్స్‌లను పంపించక.. కొందరు అభాగ్యులు.. భుజాలపైనా తమ అయినవారి మృతదేహాలను తీసుకెళ్లిన ఘటన గతంలో పలు చోట్ల జరిగాయి. ఈ కాలంలోనూ ఇలాంటి హృదయ విదారకర ఘటనలు జరగడం శోచనీయం. తాజాగా విజయనగరం జిల్లాలో కూడా ఇలాంటి ఘటనే జరిగింది. ఆస్పత్రిలో మరణించిన భార్య మృతదేహాన్ని ఇంటికి తరలించేందుకు డబ్బులు లేకపోవడంతో.. ఆమె భర్త భుజాలపైనే మృతదేహాన్ని తీసుకెళ్లాలనుకున్నాడు. అది కూడా తక్కువ దూరంకాదు. ఎపి నుంచి ఒడిశాకు..! అతడి కష్టాన్ని చూసి.. పోలీసులు చలించి పోయారు. అంబులెన్స్ ఏర్పాటు చేసి.. స్వస్థలానికి పంపించారు. పోలీసులంటే కాఠిన్యం అనే అందరూ అనుకునేది.. కరకు ఖాకీ దుస్తుల వెనుక చల్లని మనసుంటుందని నిరూపితమైన ఘటన ఇది. నిరుపేదలు దేశంలో చచ్చిన తరువాత కూడా వారికి కాటికి చేరడం కూడా కష్టమే అనే మరో జీవన సత్యాన్ని సైతం ఆవిష్కృతమైన సంఘటన ఇది. మార్గమధ్యంలోనే భార్య కన్నుమూస్తే ఆమె శవాన్ని 130 కిలోమీటర్లు మోసుకుని వెళ్లేందుకు సిద్ధమైన ఓ అభాగ్యుని దీన గాథ ఇది. బుధవారం ఒరిస్సాకు చెందిన ఇది గురు అనే మహిళ విశాఖ జిల్లాలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చేరగా బతికే అవకాశం లేదని డాక్టర్లు చెప్పారు. దీంతో భర్త సాములు ఆమెను ఆటోలో కోరాపుట్ జిల్లాలోని సరోడా గ్రామానికి బయల్దేరాడు. ఖర్మ బాలేదు పేదవాడికి చావు కూడా కష్టంగానే వస్తుంది.. అందుకే ఆటో విజయనగరం రాగానే గురు ఆటోలోనే కన్నుమూసింది. ఇక శవాన్ని నేను అంతదూరం తేలేను అంటూ 2000 లాక్కుని ఆటోడ్రైవర్ అక్కడే దించేశాడు. సాములుకు తెలుగు రాదు.. చేతిలో చిల్లిగవ్వ లేదు.. జీవితాంతం భార్యను ఆదరిస్తానని పెళ్లినాడు ఇచ్చిన మాట గుర్తొచ్చింది. ఇక ఏం ఆలోచించలేదు.. జస్ట్ 130 కిమి నడిచేద్దాం అని నిర్ణయించుకుని భార్యను భుజాన వేసుకున్నాడు.. కన్నీళ్లు దారి కప్పేస్తున్నాయ్.. అడుగులు తడబడుతున్నాయ్.. భుజాన భార్య వేలాడుతోంది.. అయినా సాములు నడుస్తూనే ఉన్నాడు. ఈ విషయం ఏదోలా పోలీసులకు చేరింది. వెంటనే సీఐ తిరుపతి రావు, ఎస్సై కిరణ్ కుమార్ హుటాహుటిన వచ్చి సాములుకు ఊరడించి కాసిన్ని నీళ్లు తాగించి.. చేతిలో కొంత నగదు పెట్టి, అంబులెన్స్ ఏర్పాటు చేసి వారిని స్వగ్రామానికి పంపారు. పోలీసుల సహాయానికి సాములు కన్నీళ్ళతో కృతజ్ఞత తెలుపగా గురు శవాన్ని తీసుకుని అంబులెన్స్ ఒరిస్సా వైపు దారితీసింది.


**ఎడెల్విస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**

CIN : U67100MH2007PLC174759

రీటైల్ కేంద్రీయ & నమోదిత కార్యాలయం : ఎడెల్విస్ హౌస్ Off CST రోడ్, కలీనా, ముంబాయి-400098

Edelweiss Asset Reconstruction

**అనుబంధం IV (రూల్-8(1) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కోసం)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్), 2002 క్రింద ఇందు పేర్కొనబడిన సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిగా ఉన్నారు మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క (రూల్ 3) ద్వారా చదువబడే విభాగము 13(12) క్రింద ఇవ్వబడిన అధికారములను నెరవేర్చే నిమిత్తం దిగువ తెలుపబడిన విధంగా రుణగ్రహీతలు తెలుపబడిన బకాయి మొత్తాన్ని ఈ ప్రకటన స్వీకరించిన (60) రోజులలోగా చెల్లించాల్సిందిగా నోటీసు ఇవ్వబడుచున్నారు.

తదుపరి, తెలుపబడిన అప్పగించిన వ్యక్తి ఆర్థిక ఆస్తులను **ఎడెల్విస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** వారికి మరియు దాని యొక్క స్వంత/దిగువ పేర్కొనబడిన వివిధ ట్రస్టుల ట్రస్టీ (ఇకపై **EARC** గా పేర్కొనబడినది) వ్యవహరిస్తున్న వారికి కట్టబెట్టడం జరిగినది. తనఖా ఒప్పందాల ప్రకారముగా, **SARFAESI** చట్టం, 2002 విభాగము 5 క్రింద, **EARC** కి నిర్ణయాధికారం ఇవ్వబడినది మరియు అన్ని హక్కులు, టైటిల్ మరియు ఆసక్తిని, సెక్యూరిటీ హక్కులు, గ్యారంటీలు, తాకట్టులు **EARC** వారికి రుణగ్రహీత పొందిన ఆర్థిక సహాయమునకు బదులుగా సెక్యూర్డ్ క్రెడిటార్ హోదాయందు కట్టబెట్టబడినవి. రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రెస్టు (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యందు రూల్ 8 ద్వారా చదువదగు చట్టపు విభాగము 13 ఉపవిభాగము (4) క్రింద తెలుపబడిన అధికారములను వినియోగించేందుకుగాను దిగువ సంతకందారు రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలుపబడిన ఆస్తులను ప్రతీదానికి ఎదురుగా తెలుపబడిన తేదీల ప్రకారం స్వాధీనం చేసికొనియున్నారు.

చట్టపు విభాగము 13 ఉపవిభాగము (4) యందలి నిర్దేశితాలను అనుసరించి రుణగ్రహీత లభ్యంగాగల సమయంలోగా తనఖా పెట్టబడిన ఆస్తులను తిరిగి పొందవచ్చును. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకం తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలను జరుపరాదని హెచ్చరించడమైనది మరియు ఒకవేళ అలా జరిపిన పక్షంలో **ఎడెల్విస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** వారికి దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు తదుపరి వడ్డీ మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

| అప్పగించిన వారి పేరు | ట్రస్టు పేరు | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత పేరు & సహ-రుణగ్రహీత(ల) పేరు | బకాయి మొత్తం & డిమాండ్ ప్రకటన తేది | స్వాధీనత తేది | స్వాధీనత తరహా |
|---|---|---|---|---|---|---|
| PHFL | EARC TRUST SC 438 | HM/0385/H/18/100009 | బోనం దుర్గాప్రసాద్ (రుణగ్రహీత), బోనం రాజ రాజేశ్వరి, బోనం వరలక్ష్మి, బోనం వెంకటరత్నం (సహ-రుణగ్రహీతలు) | రూ.9,76,646.97/- (రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బది ఆరు వేల ఆరు వందల నలభై ఆరు మరియు పైసలు తొంభై ఏడు మాత్రమే) & 09.03.2022 | 08.02.2023 | ప్రతీకాత్మక స్వాధీనత |

**ఆస్తి వివరణ :** తూర్పు గోదావరి జిల్లా, మలికిపురం మండలం, లక్కవరం గ్రామ పంచాయతీ, లక్కవరం గ్రామంలో R.S. నెం. 262/3 యందు $0\text{-}05^{1}/_{2}$ గుం॥లు లేదా 266.2 చ॥ గజముల విస్తీర్ణంలో భాగమైన ఆస్తికి **సరిహద్దులు తూర్పు:** బోనం వెంకటేశ్వర్లుకు చెందిన ఇల్లు మరియు స్థలం, **దక్షిణం:** పంచాయతీ రోడ్డు, **పడమర:** నాగిరెడ్డి తాతబ్బాయికి చెందిన స్థలం, **ఉత్తరం :** అంగారపు నాగేశ్వరరావుకి చెందిన స్థలం, ఈ సరిహద్దుల యందు తూర్పు గోదావరి జిల్లా, మలికిపురం మండలం, లక్కవరంలో పంచాయత్ నెం. 1097లో డోర్ నెం. 4-133తో RCC స్లాబ్ పై కప్పుతో గ్రౌండ్ ఫ్లోర్‌లో నివాస భవనం గలదు.

ప్రదేశము : తూర్పు గోదావరి, ఆం.ప్ర.
తేది: 10.02.2023

అధీకృత అధికారి,
ఎడెల్విస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున

వార్త

కొన్ని విషయాలను వెళ్లగక్కేముందు ప్రవర్తన, ప్రదేశం, సమయం అనే మూడు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.
-సాది

# ఫీజుల భారం తగ్గించలేరా?

ఒళ్లిబళ్లి వారుపోతారు, వండకతిని మనం పోదాం అన్నట్లుగా ఉంది ఫీజుల విషయంలో కొన్ని ప్రైవేట్ సంస్థల పాలకులు వ్యవహరిస్తున్న తీరు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటేఎక్కువ వసూలు చేయరాదని, చట్టపరమైన చర్యలు తప్పవని పాలకులు పదేపదే హెచ్చరిస్తున్నారు. కొన్ని విద్యాసంస్థలకు నోటీసులు కూడా ఇస్తున్నారు. మరొకపక్క ఈ ఫీజులభారం మోయలేమని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కొన్ని సందర్భాల్లో రోడ్లెక్కుతున్నారు. పాలక పెద్దలను కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. కానీ ఇవేమీ పట్టనట్లుగా కొన్ని యాజమాన్యాలు వ్యవహరిస్తూ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంకా పరీక్షలు పూర్తికాలేదు.పరీక్షలకు తేదీలు మాత్రమే ప్రకటించారు. కానీ వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించి ఫీజుల వసూళ్ల కార్యక్రమం ఆరంభమైంది. కొన్ని యాజమాన్యాలు ఫీజులు రెట్టింపు చేశారు. ఈ దోపిడీ ఎల్‌కెజి నుంచి ఆరంభమవుతున్నది. ఎల్‌కేజికి లక్షలాది రూపాయలు వసూలు చేసేపాఠశాలలు పుట్టుకొచ్చాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను కూడా ఇంటర్వ్యూ చేసి ఆర్థికస్తోమత అంచనా వేసుకొని సీట్లు ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడే తాము ఈ సీట్లు కేటాయిస్తున్నట్లు నామమాత్రపు రశీదులు ఇస్తున్నారు. ఏయే పాఠశాలల యాజమాన్యాలు ఇలా అధికఫీజులు వసూలు చేస్తున్నాయో కొన్ని నిర్దిష్టమైన ఆరోపణలతో గతయేడాది ఫిర్యాదు చేశారు. అంతకు ముందు కూడా ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి. తల్లిదండ్రులతో సంబంధిత అధికారులు, మంత్రులు చర్చలు కూడా జరిపారు. కానీ యాజమాన్యాలను మాత్రం ఈ దోపిడీ నుంచి అదుపు చేయలేకపోతున్నారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు రకరకాల పేర్లతో వసూలు చేయసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం రూపొందించిన చట్టం కానీ, నిబంధనలు కానీ అలాంటి వారిని ఏమీ చేయలేకపోతున్నాయి. విద్యనే కాదు విద్యార్థులతోసహా సంస్థలను అమ్ముకునే దుర దృష్టపు రోజులు దాపురించాయి. పుస్తకాల మోత కూడా పెరిగిపోయింది. ఇందులో కూడా ఆదాయం చూసుకుంటున్న సంస్థలు లేకపోలేదు. బాలబాలికలకు పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ధనభారం మోయలేనంతగా పెరిగిపోయింది. ఈ విద్యావ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. ఏనాటి నుంచో ఉంది. కానీ రానురాను పెరిగిపో తుండడం ఆందోళన కలిగించే అంశం. ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలేకానీ, ప్రైవేట్ బడులులేవు. ఎక్కడో పట్టణాల్లో అక్కడక్కడ ప్రైవేట్ బడులు నడిచేవి. వాటిలో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవికావు. లాభనష్టాలతో సం బంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు ప్రజలకు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం ఆనాడు లేకపోయింది. అందుకే చట్టాల అవసరాలు అంతగా తలెత్తలేదు. కానీ పరిస్థితులు మారిపోయాయి. ఎయిర్ కండిషన్ రూమ్‌లు, బస్సులు, డ్రస్సులు అంటూ ప్రతి దాంట్లో వ్యాపార ధోరణితో కొన్ని యాజమాన్యాలు వ్యవహరించడం అత్యంత దురదృష్టకరం.పోనిప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుస్తున్నాయంటే అదీలేదు. అసలు తనిఖీలే కరవైపోయాయి. సైన్స్ ల్యాబ్‌లు, ఆటస్థలం, గ్రంథాలయం వంటి ప్రాథమిక వసతులు కూడా ఉన్నా లేకపోయినా పట్టించు కోవడం లేదు. ఇరుకుగదుల్లో, గాలి, వెలుతురు లేకుండా ఉన్న భవనాల్లో నడుపుతున్నారు. ఇదంతా ఒక ఎత్తు అయితే అసలు అనుమతులు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలు ఎన్నో ఉన్నాయి. ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి కూడా దాదాపు ఇరవైకి పైగా కళాశాలలకు గుర్తింపు లేదని ఆ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు వేరే గుర్తింపు పొందిన కళాశాలల నుంచి పరీక్షలు రాయాలని ఘనత వహించిన ఇంటర్మీడియేట్ బోర్డు ఆదేశాలు ఇచ్చింది. ఇంతకాలం ఏమిచేసినట్టు? తీరా పరీక్షలు వస్తున్న సమయంలో ఆదేశాలు వస్తే ఆ విద్యార్థుల పరిస్థితి ఏమిటి? పాఠశాలలు కూడా ఎన్నో అనుమతులు లేకుండా నడుస్తున్నాయి. ఇవేమీ రహస్యంగా మూడోకంటికి తెలియకుండా నడిచేవి కాదు. బాహా టంగా బోర్డుపెట్టి ప్రకటనలు ఇచ్చుకుంటూ ఇంటింటికి తిరిగి తల్లిదండ్రుల ఒప్పించి తమ పాఠశాలల్లో చేర్చుకుంటున్నారు. ఇలా అక్రమంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనంగా ఉంటున్నారు. ఎప్పుడో ఒకసారి విద్యాసంవత్సరం ఆరంభంలో అలాంటి పాఠశాలల్లో చేర్చవద్దని పత్రికా ప్రకటనలు ఇచ్చి తమ బాధ్యత తీరినట్లుగా చేతులు దులుపుకుంటున్నారు. వారిపై క్రిమినల్ కేసులు ఎందుకు పెట్ట లేకపోతున్నారో అర్థంకాదు. ఉన్నత విద్య పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది సామా న్యులకు అందుబాటులో లేకుండాపోతున్నది. కొన్ని ప్రైవేట్ కాలేజీలు ఇంటర్మీడియేట్ రెండేళ్లకు అన్ని ఖర్చులతో కలిసి పది లక్షల రూపాయల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంజినీరింగ్ విద్యపరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఇప్పటికే లక్షలాది మందిఇంజినీర్లు ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఇక మెడికల్ విద్య అనేది అందని ద్రాక్షపండుగా తయారైంది. మెడికల్ సీటు ఎనభై లక్షలనుంచి కోటి వరకు అమ్ము కుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విద్యావ్యాపారం గూర్చి పాలకులకు తెలియంది ఏమీలేదు.అంతా బహిరంగమే.చదివిన వారిని, చదువుకుంటున్నవారిని ఎవరిని అడిగినా కథలు కథలుగాచెప్తారు.ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం.

కవి బాధ్యత జాతిని గురించి పరిశీలించడమే కానీ, వ్యక్తిని గురించి ఆలోచించడం కాదు.



శామ్యూల్ జాన్సన్

ప్రపంచంలో ఎలాంటి సన్నాహం అవసరం లేని వృత్తి రాజకీయాలు ఒక్కటే.



రాబర్ట్ లూయిస్ స్టీవెన్‌సన్

## ప్రజావాక్కు



### పౌర స్పందనకు తిలోదకాలు!

నేటి స్వార్థపూరిత సమాజంలో 90శాతం జనాభా నీతి,నిజాయితీ,న్యాయం,మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. వారికి చేసిన మేలును తుంగలోతొక్కి చిన్న, పెద్దమనుషులు అని చూడకుండా తమకు గిట్టనివారిపై దారికాచి దౌర్జన్యాలు, దాటి హత్యాయత్నానికి పాల్పడుతున్నారు. కుటుంబ తగాదాలు, అణచివేత ధోరణి, పాతకక్షలతో కక్ష సాధిస్తున్నారు. అందులో సంఘం, కులాలు,పాలోళ్లవంటి వర్గీయుల్లోని అమాయకులను ఘోరమైన చిత్రహింసలకు గురి చేస్తున్నారు. జుట్టుపట్టి కొట్టి, బూతులు తిడుతూ మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. అయితేకళ్లముందే ఇంతజరుగుతున్నా తమకు పట్టనట్టు సమాజం, ప్రజలు, పౌరులు ప్రతిస్పందనకు తిలోదకాలిస్తున్నారు. అన్యాయాన్ని అడ్డుకోకుండా చోద్యం చూస్తున్నారు. అంతేకాకుండా నిజమేదో,అబద్ధమేమిటోతెలుసుకోకుండానే బాధితులనే ఈసడిస్తూ ఆరోపణలు, విమర్శలు చేయడం గమనార్హం.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### చిట్‌ఫండ్స్ మోసాలు అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్‌చిట్‌ఫండ్స్ మోసాలు శృతిమించిపోతూ ఉన్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్నిచిట్‌ఫండ్స్ సంస్థలు ప్రజలు,ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుండి చిట్టీలు వేయించుకుని ప్రతినెలా చిట్టీ డబ్బులు తీసుకుని చిట్టీ పూర్తి అయిన తర్వాత కూడా చిట్టీల డబ్బులు ఇవ్వకపోవడంతో వారు నరకయాతన పడుతూ ఆయాచిట్‌ఫండ్స్ సంస్థలు ముందుధర్నాలు,గొడవ చేస్తున్న సందర్భాలుఎక్కువగా ఉంటున్నాయి.అనేక చిట్‌ఫండ్స్ సంస్థలు చిట్ వసూళ్ల పేరు మీద కోట్లాది రూపాయలు కూడబెట్టి ఇల్లు, భూములు కొంటూ వారి ఆస్తులు పెంచుకుంటూచీటీలు వేసేవారికి ఎగనామం పెడుతూ ఉన్నారు. పోలీసుశాఖ స్పందించి చిట్‌ఫండ్స్ సంస్థల ఆగడాలను అరికట్టి చిట్టీదారులకు డబ్బులు అందేలాచర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రజల తీర్పుతో మార్పురావాలి

మేధావులు, ఐఎఎస్, ఐపిఎస్‌లు నిజాయితీపరులు రాజకీయాల్లోకి వచ్చారు. పార్టీలు పెట్టారు ఎన్నికల్లో పోటీ చేశారు. అయితే ప్రజలు వీరి పార్టీలను ఆదరించలేదు. పోటీ చేసిన వారిని గెలిపించలేదు. జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలకు చెందిన రౌడీలు,గూండాలు,అవినీతిపరులు, నేరచరితగలవారు కోటీశ్వరులను గెలిపించారు. వారిచేతులకి అధికారాన్ని అందించారు. ఇలా చేసి ప్రజలుచాలా పెద్దతప్పుచేశారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### మంత్రి ధర్మాన వ్యర్థ ప్రేలాపనలు!

చంద్రబాబు వస్తే ముందు తుపాకీ పేలేది వలంటీర్ మీదేనని మంత్రిధర్మాన బెదిరింపులు హాస్యాస్పదంగా ఉన్నాయి. వలంటీర్ల మీద విశ్వాసం లేకే వారి మీద నిఘా పెట్టారు. వారిపై ఓ చదువు, సంధ్యలేని మరో క్లస్టర్ ఇన్‌ఛార్జిని నియమించారు. అధికారంలోకి వస్తే వలంటీర్లకు మెరుగైన అవకాశాలు కల్పిస్తామని చంద్రబాబు ఇప్పటికే చెప్పారు. నిజానికి ఈ వలంటీర్లుగా సేవలు కొనగిస్తున్న వారంతా వైకాపా కార్యకర్తలుకాదు. కుటుంబాలు గడవక వేన్నీళ్లకు చన్నీళ్ల తోడైనట్లుగా జీవనం కోసం గతిలేక విధులు నిర్వహిస్తున్నారు. వారి మీద వార్డు మెంబర్ల నుంచి మంత్రుల వరకు పెత్తనం చెలాయిస్తున్నారు. ఈ ఒత్తిళ్ల తట్టుకోలేక గడచిన మూడు సంవత్సరాల్లో యాభైశాతం మంది గుడ్‌బై చెప్పారు.ఇంకా చెప్పాలంటే ఈ అసమర్థ పాలనతో వలంటీర్లతోసహా ఎవరూ సంతోషంగా లేరు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అందరిని ఆకర్షిస్తున్న ప్లాస్టిక్ దుస్తులు

ప్రధాని మోడీ నిన్నటి రోజున ధరించిన నీలిరంగు జాకెట్ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. అందుకు కారణం ఆ జాకెట్ వాడిపారేసిన ప్లాస్టిక్ బాటిళ్లతో తయారు చేయడం. ఆ జాకెట్ ధరించి ప్రధాని మోడీ పార్లమెంటుకు హాజరు కావడం ప్రపంచఅధినేతలకు స్ఫూర్తిదాయకంకావాలి.ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఈ జాకెట్‌ను ఇండియా ఎనర్జీ వీక్ కార్యక్రమంలో ప్రధానిమోడీకిబహుకరించింది.పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్న భారతదేశ ప్రధాని రీసైకిల్ చేసిన బాటిళ్లతో తయారైన వస్త్రం ధరించడం అందరికీస్ఫూర్తిదాయకం. కేవలం28 బాటిళ్లతో ఒక వ్యక్తికి అవసరమైన దుస్తులు తయారు చేయవచ్చని తయారీ సంస్థ తెలిపింది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పెరుగుతున్న నిరుద్యోగం

దేశంలో,రాష్ట్రంలోనిరుద్యోగంరోజురోజుకూ పెరిగిపోతూ ప్రస్తుతం గత 40ఏళ్లలో కెల్లా గరిష్ట స్థాయికి చేరుకుందన్న సెంటర్ ఫర్ మానిటరింగ్ ఫర్ మానిటరింగ్ ఎకనామీ వారి వార్షిక నివేదికఆందోళన కలిగిస్తోంది. కరోనా సమయంలో మూతబడిన అయిదులక్షలచిన్న,మధ్యతరహా పరిశ్రమలు ఇంతవరకు తెరుచుకోకపోవడం కూడా నిరుద్యోగం పెరిగిపోవడానికి ఒక కారణం. పట్టణాలు,నగరాల్లో నిరుద్యోగశాతంలో పెరుగుదల కనిపించింది. ఈ తరహా పరిణామాలు ఈ మధ్యకాలంలో ఎప్పుడూ లేవని, తక్షణమే నివారణ చర్యలను తీసుకోవాల్సి ఉంటుందన్న నిపుణుల హెచ్చరికలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గ్రామీణ యువతకు నాణ్యమైన విద్య అందేనా?

**ఈ డిజిటల్ యుగంలో సాంకేతికత సమాజంలోని ప్రతి అంశాన్ని స్పృశిస్తున్నప్పుడు, దానిని నాట కీయంగా మారుస్తున్నప్పుడు, గ్రామీణ విద్య కూడా సాంకేతికతను సముచితంగా ఉపయోగించడం ద్వారా గొప్పగా ప్రయోజనం పొందుతుంది. ఆన్‌లైన్ బోధనను సులభతరం చేసే స్మార్ట్‌తరగ తులు నిర్వహించాలి. తరగతులకు హాజరుకాలేని విద్యార్థులకు బోధించడం కోసం దీనిని ఉపయోగించాలి. గ్రామీణ విద్యకు ఈ-లెర్నింగ్ టెక్నాలజీలు అవసరం. ఇదే కాకుండా గ్రామీణ భారతదేశంలోని విద్యావ్యవస్థలో ఆడియో, వీడియో సమావేశాలు భాగం చేయాలి. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు గాడ్జెట్లు సరిగా లేవు. కాబట్టి విద్యార్థులకు నోట్లు, నోటీసులు ఇవ్వడానికి ఉపా ధ్యాయులకు ప్రింటర్లు, ల్యాప్‌టాప్‌లు ఇవ్వాలి.**

దండంరాజు రామచందర్ రావు

భారతదేశానికి గ్రామాలు పట్టుకొమ్మలు, పునాదులు వంటివి కూడా. అలాంటి గ్రామాల్లో ఉన్న యువకులకు ఉచితంగా విద్యాబుద్ధులు నేర్పించే బాధ్యత ప్రభుత్వానిదే. అన్ని దానముల కంటే విద్యాదానం గొప్పది. విద్య లేనివాడు వింత పశువు అను సామెతలు వాడుకలో ఉన్నాయి. అందుకోసం భారతదేశం అంతటా సార్వత్రిక విద్యను విస్తృతస్థాయిలో ఏర్పాటు చేయాలి. ఫలితంగా అధిక యువ జనాభా ఆర్థిక వ్యవస్థకు దోహదకారిగా ఉంటుంది. గత మూడు దశాబ్దాలుగా భారతదేశంలో విద్య చాలావరకు మెరుగుపడింది. చాలా మంది పిల్లలకు పాఠశాలలు అందుబాటులోకి వచ్చాయి. విద్యార్థుల సంఖ్య, హాజరు రెండూ అత్యధిక స్థాయిలో ఉన్నాయి. పిల్లల ఉచిత, నిర్బంధ విద్య (ఆర్‌టిఇ) చట్టం, 2009 విద్యార్థులకు నాణ్యమైన విద్యకు భరోసా కలిగిస్తున్నది. ఈ చట్టం ఫలితంగా అన్ని ప్రాంతీయ, సాంస్కృతిక, సామాజిక ఆర్థిక సంస్థల్లో సవాళ్లు, విస్తారమైన మానవ వనరుల నిజమైన సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి, దేశాన్ని విద్యాపరంగా వెనుకబడి ఉంచకుండా దోహదం చేస్తున్నది. ప్రతి సంవత్సరం దాదాపు 30 మిలియన్ల మంది యువత దేశంలో జోడించబడుతున్నారు. ఏదిఏమైనప్పటికీ భారతదేశం అంతటా సార్వత్రిక విద్యను సాధించకపోతే భారతదేశం అధిక యువజనాభా ఆర్థిక వ్యవస్థకు నిరోధకంగా ఉంటుంది. విద్యను మెరుగుపరచడం అనేది పెట్టుబడికి కీలకమైన అంశం. దాని యువ శ్రామికశక్తిని ప్రభావితం చేయడం ద్వారా స్థిరమైన ఆర్థిక వృద్ధిని సాధించడానికి దోహదపడుతుంది. ప్రాథమిక విద్యలోని బలహీనమైన పునాది లక్షలాది మంది పౌరుల జీవితాలను, వృత్తిని, ఉత్పాదకతను పెడదారిన నడిపిస్తుంది. జనాభాలో దాదాపు 80 శాతం మంది గ్రామీణంలో నివసిస్తున్నందున అక్కడ విద్యపై ఎక్కువ శ్రద్ధ పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. పాఠశాలలకు హాజరయ్యే గ్రామీణ విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ఐదవ తరగతి తరువాత చదువుతున్న విద్యార్థులు ఎక్కువ మంది విద్యార్థులు రెండవ తరగతి పాఠ్యపుస్తకాన్ని చదవలేకపోతున్నారని, సాధారణ గణిత సమస్యలను పరిష్కరించలేకపోతున్నారని వివిధ నివేదికలు తెలుపుతున్నాయి. అంతేకాకుండా గణితం పఠనం స్థాయి మరింత అతి తక్కువ స్థాయిలో ఉంటున్నది. భారతదేశంలోని గ్రామీణ విద్యావ్యవస్థను పీడిస్తున్న కొన్ని ప్రధాన సమస్యలు నాణ్యత, బోధనా అభ్యాస సౌకర్యాలు, ప్రాథమిక మౌలిక సదుపాయాలకు సంబంధించినవి. ఉపాధ్యాయుల కొరత, గైర్హాజరు, బోధనలో నాణ్యతాలోపం నేరుగా అభ్యాసన ఫలితాలపై ప్రభావం చూపుతుండగా, తరగతి గదులు, బెంచీలు, బ్లాక్‌బోర్డులు, ఆటస్థలాలు,మరుగుదొడ్లు, నీరు మొదలైన వాటిలో పేలవమైన, సరిపోని మౌలిక సదుపాయాలు కూడా నాణ్యమైన విద్యను అందించడానికి, తయారు చేయడానికి ఆటంకం కలిగి



స్తాయి. ఫలితంగా పిల్లలు ఈ పాఠశాలపై ఆసక్తి కనపరచడం లేదు. భారతదేశాన్ని బలమైన దేశంగా మార్చడానికి ప్రాథమిక, గ్రామీణ స్థాయిలలో పునాది వేయాలి. కాబట్టి విద్య,నాణ్యత మొదటి నుండి అద్భుతమైనదిగా ఏర్పరచాలి. బోధనా విధానంలో ప్రతిభను పెంపొందించే విధానాల నుంచి విద్యావ్యవస్థలో పూర్తి సంస్కరణ అవసరం. ఉపాధ్యాయులు విద్యకు వెన్నెముక. ఉత్తమ ఉపాధ్యాయులను నియమించడానికి వారిని నిమగ్నమైన, ప్రేరణంగా ఉంచడానికి, వారిని మరింత జవాబుదారీగా చేయడం ద్వారా వారి గైర్హాజరీని తగ్గించడానికి, వారి నైపుణ్యాలను పెంపుదల చేయడానికి క్రమం తప్పకుండా సేవా శిక్షణ, సామర్థ్యాన్ని పెంపొందించడానికి అన్ని ప్రయత్నాలు చేయాలి. పాఠశాలల్లో ముఖ్యంగా గ్రామాలలో విద్యార్థుల హాజరును మెరుగుపరచడానికి, పాఠశాల పాఠ్యాంశాల్లో పాఠ్యేతర కార్యకలాపాలు, వినోదాత్మక అభ్యాస వ్యాయామాలు ఉండాలి. విద్య, పాఠ్యపుస్తకాలను ఆసక్తికరంగా మార్చాలి. వారి సంస్కృతి, వారి సంప్రదాయాలు, విలువలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు కూడా ఉండాలి. తద్వారా వారికి చదువుపై ఆసక్తి ఏర్పడుతుంది. ఉచిత విద్య ఉన్నప్పటికీ చాలా మంది డ్రాప్-అవుట్ల వెనుక ఉన్న కారణాలను కనుగొనాలి. ఎందుకంటే ఇది పురోగతి రహదారికి ఆటంకంగా ఉంటుంది. విద్య, ప్రాముఖ్యతను వారికి అర్థమయ్యేలా తల్లి దండ్రులకు అవగాహన కల్పించడం ఖచ్చితంగా సహాయకరంగా ఉంటుంది. వీధి నాటకాలు, తల్లిదండ్రులతో త్రైమాసిక ప్రాతిపదికన సమావేశాలు నిర్వహించడం ద్వారా విద్యార్థి తన జీవితంలో రాణించగలడు. ఆడపిల్లల చదువుకు పెద్దపీట వేయాలి. మన దేశంలో బాలికా విద్య అభివృద్ధి చెందినప్పటికీ ఈ రంగంలో చాలాకృషి చేయాల్సి ఉంది. ఈ డిజిటల్ యుగంలో సాంకేతికత సమాజంలోని ప్రతి అంశాన్ని స్పృశిస్తున్నప్పుడు, దానిని నాటకీయంగా మారుస్తున్నప్పుడు, గ్రామీణ విద్య కూడా సాంకేతికతను సముచితంగా ఉపయోగించడం ద్వారా గొప్పగా ప్రయోజనం పొందుతుంది. ఆన్‌లైన్ బోధనను సులభతరం చేసే స్మార్ట్‌తరగతులు నిర్వహించాలి. తరగతులకు హాజరుకాలేని విద్యార్థులకు బోధించడం కోసం దీనిని ఉపయోగించాలి. గ్రామీణ విద్యకు ఈ-లెర్నింగ్ టెక్నాలజీలు అవసరం. ఇదే కాకుండా గ్రామీణ భారతదేశంలోని విద్యావ్యవస్థలో ఆడియో, వీడియో సమావేశాలు భాగం చేయాలి. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు గాడ్జెట్లు సరిగా లేవు. కాబట్టి విద్యార్థులకు నోట్లు, నోటీసులు ఇవ్వడానికి ఉపాధ్యాయులకు ప్రింటర్లు, ల్యాప్‌టాప్‌లు ఇవ్వాలి. సాంకేతికతను ఉపయోగించడం ద్వారా అర్హత లేని ఉపాధ్యాయుల సమస్యను కూడా పరిష్కరించవచ్చు. గ్రామీణ పాఠశాలల్లో డిజిటల్ కంప్యూటర్, ఎయిడెడ్ విద్యను ప్రవేశపెట్టిన ప్రతిచోటా డ్రాపౌట్ రేట్లు చాలావరకు తగ్గాయి. ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంలో అనేక కార్యక్రమాలు గ్రామీణ భారతదేశాన్ని సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన విద్యను అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. ఈ ప్రయత్నాలు సానుకూల ఫలితాలను ఇచ్చాయి. అత్యవసర భావంతో సరైన పరిష్కార చర్యలు చేపట్టాలి. గ్రామీణ పిల్లలకు మెరుగైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించాలి. తద్వారా వారు దేశ నిర్మాణ ప్రక్రియలో పాల్గొనగలుగుతారు. భావి భారత పౌరులుగా ఎదగడానికి ఎంతో సహాయకారిగా ఉంటుందని అనడంలో సందేహం లేదు. ●

# పేదలకు మరింత భరోసా ఇచ్చిన బడ్జెట్

సంపత్ గడ్డం

తెలంగాణ రాష్ట్రం అంతా ఉత్కంఠగా ఎదురుచూసిన 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ దేశం నివ్వెరపోయేలా గర్వంగా ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కేవలం 9 సంవత్సరాల్లోనే దేశ ప్రపంచ స్థాయి గుర్తింపును అందుకోగలిగింది. అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకువస్తున్న అనేక సంక్షేమ ఆవిష్కరణలు అనే విషయాన్ని చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రం అనేక త్యాగాలతో ఏర్పడిన రాష్ట్రం. నీళ్లు, నిధులు నియామకాల విషయంలో విద్య, ఉద్యోగ, రైతాంగాన్ని ఉమ్మడి రాష్ట్రంలో పూర్తిగా నిర్లక్ష్యం జరిగి నామ రూపాలు లేకుండా తెలంగాణను విధ్వంసం చేసే ప్రయత్నం జరిగింది. కానీ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని ఆవిష్కరిస్తున్నారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అనే మాటను సాక్ష్యాత్కరిస్తున్నారు. గ్రామస్థాయి నుంచి అభివృద్ధికి విశేష కృషి జరుగుతోంది. మానవీయ పథకాలలో గుణాత్మక మార్పుకోసం కెసిర్ అహర్నిశలు కృషి చేస్తున్నారనడానికి 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెటే సాక్ష్యంగా నిలుస్తుంది. కేంద్రం చేయని పని తెలంగాణ చేసి చూపుతుంది. దేశంలో ఉన్న ప్రభుత్వ పెద్దోళ్లకు అండగా నిలిచే ఎన్నికల పద్ధులతో వివక్షకు పాల్పడుతుంది. కానీ తెలంగాణ రాష్ట్రం సబ్బండ వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పేదలను పెద్దోళ్లుగా నిలిపేలా ఈసారి బడ్జెట్ ఉండడం పేదలకు నిజంగా కొండంత ధైర్యాన్నిచ్చినట్లయింది. గత సంవత్సరం మార్చిలో ప్రవేశపెట్టిన బడ్జెట్ 2లక్షల 56వేల కోట్లు కాగా ఈసారి అదనంగా దాదాపు మూడు లక్షల కోట్లకు దగ్గరగా 2 లక్షల 90వేల 396 కోట్లు ప్రవేశపెట్టి పేదల, బడుగు, బలహీన వర్గాల గుండెలకు అండగా నిలబడింది. సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కొండంత భరోసానిచ్చింది. తెలంగాణ ప్రగతిని ప్రపంచ నలుమూలల వ్యాపింపచేసేలా ఆర్థికభరోసా ఇచ్చింది. తెలంగాణ ఏర్పడిననాటి నుంచి ఓ మోడల్ రాష్ట్రంగా అభివృద్ధి పరుచుకుంటూ సంపదను పెంచుతూ పేదలకు పంచుకుంటూ పోతుంది. ఎటువంటి అంకెల గారడీ లేదు. ఎటువంటి ప్రలోభాలులేవు. ఒకనాడు వ్యవసాయమంటేనే దండగా అని భావించే పరిస్థితులు. కరెంటు కష్టాలు, నీటి సమస్యలతో తల్లడిల్లిన నేల నేడు అన్నపూర్ణగా విరిసిల్లుతుంది. యేటేటా రైతును రాజును



చేసేందుకు బడ్జెట్ ఉంచుతోంది. నాడు ఆత్మహత్యలు కలిగిన తెలంగాణగా ఉంటే నేడు తెలంగాణ రైతన్న దేశానికి అన్నం పెట్టేస్థాయికి ఎదిగారు. ఈసారి రైతాంగానికి కెసిఆర్ పెద్దపీట వేశారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్‌సబ్సిడీలు మాఫీతోపాటు వ్యవసాయానికి 26వేల కోట్లు కేటాయించడంతోపాటు రైతురుణ మాఫీకి ఆరువేల కోట్లు కేటాయించి వారిని అగ్రస్థానంలో ఉంచారు. ఒకనాడు పేదోళ్లు చదవడానికి ఏ అవకాశం లేని తెలంగాణలో నేడు 1002 గురుకులాల ద్వారా ఐదు లక్షల మంది విద్యార్థులు ఇంగ్లీషుమీడియం విద్యనభ్యసించడం పేదోళ్ల ఇళ్లల్లో విజ్ఞానవంతమైన కాంతులు ప్రకాశించేలా కృషి జరుగుతుంది. అందుకోసం మరింత మెరుగైన విద్యాప్రమాణాలు పెంచి రేపటి గుణాత్మక సమాజానికి విద్యనే ప్రధాన ఆయుధం కాబట్టి విద్యాశాఖకు 19వేల 90కోట్లు కేటాయించడం తెలంగాణ విద్యారంగం అతితొందరలోనే ఆధునీకరణ సాధిస్తుందని చెప్పవచ్చు. వైద్యం అందక కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని దిక్కులేని పరిస్థితుల్లో నుంచి నేడు సాంకేతిక ప్రమాణాలతో ప్రభుత్వ దవాఖానాల్లో వైద్యం అందుతుంది. వైద్యం,ఆరోగ్య సంక్షేమానికి 12వేల కోట్లు కేటాయించడమంటే ఆరోగ్య తెలంగాణ కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది. ముఖ్యంగా దళితుల జీవితాల్లో గుణాత్మక మార్పు తెచ్చే పథకం దళితబంధు. ఒకప్పుడు ట్రాక్టర్, కారు డ్రైవర్లుగా ఉన్న దళితులు నేడు వాటికి యజమానులు అవుతున్నారు. 10 లక్షల యూనిట్‌తో దళితులను వ్యాపారవేత్తలుగా చేయడానికి కృషి ముమ్మరంగా సాగుతోంది. అందుకు 17,700 కోట్ల బడ్జెట్ ఉండడం దళితుల ఆర్థిక అభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఎస్సీల సంక్షేమానికి ఎస్సీ ప్రత్యేకనిధి కింద 36వేల 750 కోట్లు కేటాయించడం శుభపరిణామం. ఎస్టీ ప్రత్యేక నిధి కింద 15వేల 233 కోట్లు, మహిళాశిశు సంక్షేమానికి 2131 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి 2200ల కోట్లు కేటాయించి సబ్బండ వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి గుండె నిబ్బరం ఇచ్చేలా తెలంగాణ సర్కారు మరోసారి రూపకల్పన చేయడం శుభపరిణామం. ఇప్పటికే అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తూ దేశానికి తెలంగాణ దిక్సూచిగా మారింది. తను ఎదుగుతూ ప్రపంచస్థాయి పరిశ్రమలకు తెలంగాణ వేదికగా నిలుస్తోంది. అడుగడుగునా దగాపడ్డ తెలంగాణ నేడు అద్భుత శక్తిగా అవతరిస్తుంది. ఆధునికతతో తెలంగాణ విజ్ఞానవంతంగా రాణిస్తుంది. పల్లెల్లోని ప్రతిభను ప్రపంచస్థాయికి పరిచయం చేస్తూ తెలంగాణ గొప్పశక్తిగా అవతరిస్తున్నది. అసలైన దేశ సంపదగా కృషి చేయాలి. ●


# ఎగువభద్ర నిర్మాణంతో ఎడారి కానున్న రాయలసీమ

డా.యం. సురేష్‌బాబు

బచావత్ ట్రిబ్యునల్ నీటి కేటాయింపులు చేయకున్నా 29.5 టిఎంసి నీటిని వినియోగించుకోవడానికి అప్పర్ భద్ర ప్రాజెక్టు ద్వారా కర్ణాటక ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కర్ణాటక ఎగువ భద్ర ప్రాజెక్టుతో రాయలసీమ ఎడారిగా మారుతుంది. ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా గుర్తించడంతో తెలుగు రాష్ట్రాలకు నీటి కష్టాలు తప్పవు. కర్ణాటకలో నిర్మిస్తున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో రూ. 5,300 కోట్లు కేటాయించడం రాయలసీమ నీటి వనరులకు తీవ్ర ప్రమాదంగా మారింది.నిత్యం కరవులకు గురవుతున్న రాయలసీమ జిల్లా ప్రజలకు కొంతవరకైనా సాగు, తాగునీరు అందించే తుంగభద్ర ప్రాజెక్టుపైన నిర్మించే 'ఎగువభద్ర' వల్ల రాయలసీమఎడారిగా మారనున్నది. రానున్న ఎన్నికల్లో గెలవడం కోసం రాయలసీమను బలిపెట్టడానికి సిద్ధమై అప్పర్ భద్ర ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తున్నది.రాయలసీమ డిక్లరేషన్ అంటూ హడావుడి చేసిన ఆంధ్ర బిజెపి నాయకులు మౌనముద్రలో ఉన్నారు. రాష్ట్ర నీటి వాటాను, ప్రభుత్వ అభ్యంతరాలను ఏ మాత్రం ఖాతరు చేయకుండా 'అప్పర్ భద్ర'కు అనుమతులు, నిధులు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం నిరంకుశ చర్యలపై పోరాడాల్సిన వైసిసి, టిడిపి తక్షణ రాజకీయ ప్రయోజనాల కోసం తాపత్రయపడుతున్నాయి. తుంగ,భద్ర నదుల ద్వారా వచ్చే నీటిని తుంగభద్ర డ్యామ్‌లో నిల్వ చేసి అక్కడి నుండి కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రాలకు దామాషా ప్రకారం పంపిణీ జరిగింది. కర్ణాటకలో ప్రస్తుతం భద్రావతి నది పైభాగాన కర్ణాటక పశ్చిమ ప్రాంతంలో అప్పర్ భద్ర మేజర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. తుంగ,భద్ర నదుల నుండి నీటిని తోడుకోవడం ద్వారా కర్ణాటకలోని వెనుకబడిన చిత్రదుర్గ, చిక్‌మగళూరు, దావణగెరె, తుముకూరు జిల్లాల్లో దాదాపు, 2,25,515 హెక్టార్లకు సాగునీరు అందించడానికి ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. ఖరీఫ్ సీజన్‌లో నికరమైన నీటిని ఈ జిల్లాలకు అందించడం, భూగర్భ జలాలను అభివృద్ధి చేయడం, తాగునీటి కోసం 367 చెరువులను 50 శాతం సామర్థ్యంతో నింపడం ఈ ప్రాజెక్టుప్రధాన లక్ష్యాలుగా కర్ణాటక ప్రభుత్వం నిర్ణయించింది. 2018-19 ధరల ప్రకారం ఈ ప్రాజెక్టు అంచనా రూ. 21,473.67 కోట్లు. ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విన్నవించడం, కేంద్రం ఆమోదించడం జరిగింది. కృష్ణా బేసిన్‌లో భాగంగా ఉన్న తుంగభద్ర డ్యామ్‌పై దిగువనున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అభిప్రాయాలను,అభ్యంతరాలను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోలేదు. రెండు దశల్లో పూర్తి చేయనున్న ఈ ప్రాజెక్టు ద్వారా మొదటి దశలో 17.4 టిఎంసిలు, రెండవ దశలో 29.9 టిఎంసిల నీటిని కర్ణాటక తుంగభద్ర డ్యామ్‌లోకి రాకుండా తోడేసుకుంటుంది. ఆ మేరకు దిగువనున్న హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి, పోతిరెడ్డిపాడు, రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ కింద ఉన్న ఆయకట్టు పూర్తిగా నష్టపోతుందని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో తీవ్ర అభ్యంతరాలు పెట్టాయి. చట్టాల మీద, ప్రజాస్వామ్య వ్యవస్థ



మీద ఏమాత్రం గౌరవం లేని కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా అప్పర్ భద్ర నిర్మాణానికి సిద్ధమైంది. ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక కర్ణాటకలోని కరవుప్రాంతాలను అభివృద్ధి చేయడంకంటే ఈప్రాజెక్టు గురించి నాలుగు జిల్లాల్లో ప్రచారం చేసుకొని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి లబ్ధిపొందడమే ప్రధానఅంశంగా ఉంది. పాలకుల నిర్లక్ష్యం కారణంగానే సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం జరగడం లేదు. కృష్ణా,తుంగభద్ర నదులలో నీరుఉన్నా ప్రతియేటా రాయలసీమకు కరవు తప్పడం లేదు. ప్రభుత్వాలు ప్రకటనలు, బూటకపు వాగ్దానాలకే పరిమితమయ్యారు. రాయలసీమలోని ఎనిమిది జిల్లాల్లో సిద్ధేశ్వరం అలుగు ఉద్యమం స్ఫూర్తితో చట్టబద్ధ నీటిహక్కుల సాధనకు ప్రజా ఉద్యమం చేసి సిద్ధేశ్వరం అలుగు సాధించేవరకు పోరాడాల్సిన అవసరం ఉంది. దాదాపు శతాబ్దం పాలకుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యం. ఫలితంగా రతనాల సీమగా ఉండాల్సిన రాయలసీమ నేడు కరవుసీమగా మారి ప్రపంచం ముందు సాయం కోసం దీనంగా నిలబడిన దైన్యస్థితి. రాయలసీమకు నికరజలాల కేటాయింపులో అన్యాయం జరిగింది. అదే సందర్భంలో 133.7 టిఎంసిలలో కనీసం సగం నీటిని కూడా వాడుకోలేకపోతున్నారు. ప్రాజెక్టుల వారీగా పరిశీలిస్తే తుంగభద్ర హైలెవల్ కెనాల్‌కి ఉన్న 32.5 టిఎంసిలలో 17,18 టిఎంసిలు మాత్రమే వాడుకుంటున్నారు. ఎల్ఎల్సీ 29.5 టిఎంసిలలో 11 టిఎంసిలు మాత్రమే వాడుకుంటున్నారు. కెసి కెనాల్‌కు 39.9టిఎంసిలు ఉండగా ప్రభుత్వం కాకి లెక్కలుచెప్పి 50,60టిఎంసిలు డ్రా అవుతున్నట్లు చూపిస్తున్నారు. కాని వాస్తవంలో 15 టిఎంసిలు మాత్రమే వాడుకుంటున్నారు. భైరవానితిప్ప 4.9 టిఎంసిలలో కేవలం 0.5 టిఎంసిలు వాడుకుంటున్నారు. ఎన్ఆర్బీసీలో 19 టిఎంసిలు ఉన్నా అందులో ఉపయోగించుకుంటున్నది 7,8 టిఎంసిలు మాత్రమే. స్థూలంగా చెప్పాలంటే రాయలసీమకు అధికారికంగా హక్కుగా ఉన్న 133.7 టిఎంసిలలో దాదాపు సగం అంటే 65 టిఎంసిలను వాడుకోవడం లేదు. దీని ఖరీదు వరిపంట అయితే కనీసం 5,6లక్షల ఎకరాలు, అదే డ్రిప్ లాంటి వ్యవసాయం అయితే 13లక్షల ఎకరాలు పంట నీటిని వాడుకోలేని పరిస్థితి. ఇవికాక శ్రీశైలంలోని క్యారి ఓవర్ కింద 60 టిఎంసిలు, పట్టిసీమ నిర్మాణం ద్వారా 45 టిఎంసిలు, పులిచింతల ద్వారా ఒప్పందం మేరకు 54 టిఎంసిలు, వాడుకోవాలి. అంటే దాదాపు 159టిఎంసి ఇంకా రాయలసీమ వాడుకోవడానికి అవకాశం ఉంది. అధికారికంగా ఉన్న 133.7 టింఎంసిలనే వాడుకునే ఏర్పాట్లు లేనప్పుడు ఇంకా అవకాశం ఉన్న 159 టిఎంసిలను ఎలా వాడుకోవాలి. నీటి నిల్వ చేసుకునే ఏర్పాట్లు తగినంతగా సీమలో లేవు.అవకాశం ఉన్న శ్రీశైలంలో 854 అడుగుల ఎత్తుకు నీటిని ఉంచకుండా 69 జిఓ ద్వారా 834 అడుగుల వరకు నీటిని కృష్ణాడెల్టాకు తీసుకువెళ్లుతుండడం వలన సీమకు నీటి కష్టాలు వచ్చాయి. అందుకే జి.ఓ 69ని రద్దు చేసి శ్రీశైలం నీటి మట్టాన్ని 854 అడుగులు ఉండేలా చూడాలి. శ్రీశైలంకి 86 కిలోమీటర్ల పైన 860 అడుగుల ఎత్తులో సిద్ధేశ్వరం అలుగును నిర్మించాలి. సీమపైన ఇతర రాష్ట్రాలు ప్రాజెక్టులు కడుతున్నాయి. అవి తర్వాత కాలంలో నికర జలాల ప్రాజెక్టులుగా మారిపోతే సీమకు నీటిమీద కనీస హక్కుకోల్పోతుంది. శ్రీశైలం ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం పూడికవల్ల 140 టిఎంసిలు తగ్గింది. శ్రీశైలం భద్రత రీత్యా ఒత్తిడి తగ్గించాల్సిన అవసరాన్ని సిడబ్ల్యూసి ఎప్పుడో గుర్తించింది. పోలవరం పూర్తి అయితే కృష్ణాడెల్టా అవసరం తీరుతుంది. కనుక రాయలసీమ శ్రీశైలం నీటిని వినియోగించే అవకాశాలు తక్కువ. తెలంగాణకు నాగార్జున సాగర్ ద్వారా99.5 టిఎంసిల నీటిని శ్రీశైలం నుంచి నీరు తీసుకునే హక్కు ఉంది. ప్రారంభంలో ఆ నీటిని తీసుకుంటే కనీస నీటి మట్టం నిర్వహణ సాధ్యంకాదు. అందువలన రాయలసీమ నీటి అవసరాలకు సిద్ధేశ్వరం ఖచ్చితంగా కీలకం. దాన్ని సాధించుకోవడం రాయలసీమ ప్రజల కర్తవ్యం. ●




తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం, ఫిబ్రవరి 10, 2023




# నేటి నుండి ఎన్నికల కోడ్ అమలు - కలెక్టర్ శుక్లా



**అమలాపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త.**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి స్థానిక అథారిటీస్ స్థానం నుండి శాసనమండలి సభ్యులుగా ఎంపిక కాబడిన చిక్కాల రామచంద్రరావు పదవీ కాలం మే1 కి ముగియుడంతో భారత ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఫిబ్రవరి 9 నుండి మార్చి 21వ తేదీ వరకు ఎన్నికల నియమావళి అమల్లో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ పరమైన ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని ఆయన సూచించారు. ఈనెల 16వ తేదీన నోటిఫికేషన్ జారీ అవుతుందని 23వ తేదీ వరకు నామినేషన్ స్వీకరిస్తారని 24న నామినేషన్ల పరిశీలన, 27వ తేదీ నామినేషనల ఉపసంహరణ మార్చి 13న ఎన్నిక ప్రక్రియ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య నిర్వహిస్తారని ఆయన తెలిపారు. మార్చి 16న ఓట్ల లెక్కింపు ఉంటుందని, ఎన్నిక ప్రక్రియ మొత్తం మార్చి 21 తో ముగుస్తుందని కలెక్టర్ శుక్లా ఓ ప్రకటనలో తెలిపారు.

# పెద్దాపురం అంబటి ఆయిల్స్‌లో ఘోర ప్రమాదం

- ఎడిబుల్ ఆయిల్ ట్యాంక్ లో పడి ఏడుగురు మృతి
- మృతులకు 50 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా



**పెద్దాపురం/గండేపల్లి ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)**

పెద్దాపురం మండలం జి రాగంపేట సమీపంలో గల నూతనంగా నిర్మించిన అంబటి ఆయిల్ పరిశ్రమలో గురువారం ఉదయం జరిగిన ప్రమాదంలో ఏడుగురు కార్మికులు మరణించారు. ఈ పరిశ్రమలో పనిచేయడానికి ఫిబ్రవరి 2న పాడేరు మండలం లక్ష్మీ పురం గ్రామానికి చెందిన విచ్చంగి నరసింహారావు (38) విచ్చంగి కృష్ణారావు( 35) విచ్చంగి సాగర్(20) అలాగే పాడేరు ప్రాంతం సంపాపుట్ గ్రామానికి చెందిన కుర్ర రామారావు (35) పాడేరు ప్రాంత ఉంచేద్పుట్టు గ్రామానికి చెందిన కొరతాడి బుంజిబాబు పరిశ్రమలో పనిచేయడానికి వచ్చారు. మరియు పెద్దాపురం మండలం పులిమేరు గ్రామానికి చెందిన కట్టమూరి జగదీష్( 25) యల్లమిల్లి దుర్గాప్రసాద్ (27) ఈ దుర్ఘటనలో వరుసగా వీరందరూ ఆయిల్ ట్యాంకులో పడి ఊపిరి అందక మరణించారు. వీరిలో ఐదుగురు గిరిజన కుటుంబాలకు చెందినవారు గురువారం ఉదయమే ఆరున్నర గంటలకు పరిశ్రమలో గల 24 అడుగుల ఎత్తుగల 7 ఆయిల్ ట్యాంకులకు సంబంధించి 5వ నెంబరు ఎడిబుల్ ఆయిల్ ట్యాంకును శుభ్రపరచడానికి మొదటిగా సాగర్ మరియు రామారావులు 25 అడుగులు ఎత్తు గల ట్యాంకులోనికి దిగారు. అయితే లోపల ఊపిరాడక వారు మరణించారు. వారు ఎందుకు తిరిగి రావడం లేదో తెలియక మరో ఇరువురు విచ్చంగి కృష్ణారావు కొరతాడు గుంజుబాబులు దిగారు. వీరు దిగి ఊపిరాడక మరణించారు. మరల విచ్చంగి నర్సింగ్ రావు కట్టమూరి జగదీష్ యల్లమిల్లి దుర్గాప్రసాదులు వరుసగా దిగడంతో వీరందరూ ఎడిబుల్ ఆయిల్ ఇనుప ట్యాంకులో పడి మరణించారు. స ఈ ఘోర దుర్ఘటన తెలిసిన వెంటనే పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప వైఎస్ఆర్సిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర హౌసింగ్ కమిటీ చైర్మన్ దవులూరి దొరబాబు పెద్దాపురం జనసేన నియోజకవర్గం ఇన్చార్జ్ తుమ్మలపల్లి బాబు మరియు కొంతమంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు వ సంఘటన స్థలానికి చేరుకున్నారు. బాధిత కుటుంబాలను ఓదార్చారు. బాగా ఆ ఇనుప ఆయిల్ ట్యాంకను వెల్డింగ్ తో కట్ చేసి నూనె జిడ్డులో పడుకున్నా ఏడు మృతదేహాలను బయటకు తీశారు . ఈ సంఘటన తో ఈ ప్రాంతమంతా సంచలనంగా మారింది. కాగా సమాచారం అందుకున్న జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల సంఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాలను ఓదార్చి సంఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల మాట్లాడుతూ పరిశ్రమలో జరిగిన దుర్ఘటన గురించి దర్యాప్తు ఆశించామని తెలిపారు ఇలా జరగటం చాలా విచారకరమని పేర్కొన్నారు. వెంటనే పరిశ్రమను మూసివేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఆ తదుపరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ దవులూరి దొరబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తో మాట్లాడి చనిపోయిన ఒక్కొక్క బాధ్యత కుటుంబానికి 25 లక్షల రూపాయలు చొప్పున ప్రభుత్వ సహాయం అందిస్తున్నట్లు ప్రకటించారు. కాగా మృతుని బంధువులు తమకు న్యాయం చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మకాయలు చిన్న రాజప్ప రాష్ట్ర హౌసింగ్ కమిటీ చైర్మన్ దవులూరి దొరబాబు మరియు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తుమ్మలపల్లి బాబు అరకు ఎంపీ కొట్టేడు మాధవి భర్త మరియు ఫ్యాక్టరీ ప్రతినిధులు కలిసి మృతులకు మరో 25 లక్షల రూపాయలు చొప్పున ఇవ్వాలని నిర్ణయం ప్రకటించారు మొత్తం మీద ప్రతి బాధిత కుటుంబానికి 50 లక్షలు రూపాయలు వారికి పరిశ్రమలోఉద్యోగము ప్రభుత్వం నుండి జగనన్న ఇల్లు ఇచ్చేలా నిర్ణయం ప్రకటించారు ఆ ప్రాంతమంతా బాధిత బంధువులు తో రోదనులతో నిండిపోయింది. వెంటనే ఈ ఏడుగురు మృతదేహాలను కాకినాడ జనరల్ ఆస్పత్రికి తరలించారు అయితే ఈ మృతులలో విచ్చంగి సాగర్

8 లో..



# చంద్రబాబు పర్యటన విజయవంతం చెయ్యండి : మాజీ మంత్రి యనమల

**కాకినాడ సిటీ, ఫిబ్రవరి 9, (ప్రభాతవార్త)**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఈనెల, 15,16,17, తేదీల్లో జగ్గంపేట, పెద్దాపురం, అనపర్తి నియోజకవర్గాల్లో జరిగే ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొంటున్న చంద్రబాబు కార్యక్రమం విజయవంతం చేయాలని, కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ఆధ్వర్యంలో పార్టీ ఎమ్మెల్యేలు ఇన్చార్జ్ లతో గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యనమల మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్రంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ ముఖ్యమంత్రి అవగాహన రాహిత్యం వల్ల అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రజలు భస్మాసురుడు (జగన్ రెడ్డి ) చేతిలో ఇరుక్కు పోయారని అటువంటి భస్మాసురుడు కబంద హస్తాల నుండి కాపాడగల శక్తి ఒక్క తెలుగుదేశం పార్టీకి చంద్రబాబు నాయుడు కే సాధ్యం అని అన్నారు, మాజీ మంత్రి రాజప్ప, జగ్గంపేట ఇన్చార్జ్, జ్యోతుల నెహ్రూ, అనపర్తి ఇన్చార్జ్ పడాల



రామకృష్ణారెడ్డి, మాట్లాడుతూ ఎక్కడో శ్రీలంకలో కరువు వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విన్నాం, ఇప్పుడు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారని, యువత ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అందుకే ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం లో పాల్గని ప్రజలకు భరోసా కల్పించేందుకు మన జిల్లాకు వస్తున్నారని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు యావత్ ప్రజానీకానికి పిలుపునిచ్చారు అలాగే ఇన్చార్జ్ లు మాట్లాడుతూ మూడు నియోజకవర్గాల్లో అన్ని వర్గాల సమస్యలు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న యువత సమస్యలపై కూడా చర్చించే విధంగా ఈ పర్యటన ఉండాలని సూచించారు ఈ సమావేశంలో ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్సీ శాసన మండలి మాజీ వైస్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఆదిరెడ్డి అప్పారావు, మాజీ మంత్రి కాకినాడ జిల్లా పార్టీ ఇన్చార్జ్ బండారు సత్యనారాయణమూర్తి, మాజీ మంత్రి రాజమండ్రి పార్లమెంటు అధ్యక్షుడు కె, ఎస్ జవహర్, మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, గన్నీ కృష్ణ, తదితర పార్టీ నాయకులు పాల్గొని చంద్రబాబు పర్యటన విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ, రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ , పార్టీ అధికార ప్రతినిధి మోకా ఆనంద్ సాగర్, వాసిరెడ్డి ఏసుదాసు, పేరాబత్తుల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ పరిధిలో పెండింగ్ పనులను పూర్తి చేయండి

**- జాతీయ రహదారుల సెక్రటరీ ఆల్కా ఉపాధ్యాయను కోరిన ఎంపీ గీత**

**కాకినాడ సిటీ, ఫిబ్రవరి 9,(ప్రభాతవార్త)**

కాకినాడ పార్లమెంట్ పరిధిలో జాతియ రహదారులకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర జాతీయ రహదారుల సెక్రటరీ ఆల్కా ఉపాధ్యాయ, డైరెక్టర్ ఆఫ్ జనరల్ రవి ప్రసాద్ లను గురువారం ఢిల్లీలో పార్లమెంట్ సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్ గారు మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. నూతనముగా మంజూరైన సాగరమాల రోడ్డు నిర్మాణ నిమిత్తం భూములు తీసుకున్న రైతుల భూనష్టపరిహారం గురించి చర్చించారు.కాకినాడ పార్లమెంట్ లో ఉన్న జాతీయ రహదారి ప్రధాని కూడలిలో లైటింగ్ సదుపాయం తక్షణమే కల్పించాలని, కాకినాడ



జొన్నాడ రోడ్డు వయా మండపేట రామచంద్రపురం రొడ్డు, కాకినాడ వేమగిరి రోడ్డు వయా కెనాల్ రోడ్డు, కాకినాడ అమలాపురం రోడ్డు వయా దాక్షారామ కోటిపల్లి రాష్ట్రరహదారులను జాతీయ రహదారులుగా మార్పు చేయాలని కోరారు.

# వెట్టి చాకిరీ నిర్మూలన దినోత్సవ గోడ పత్రికను ఆవిష్కరించిన కలెక్టర్ శుక్లా



**అమలాపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త.**

వెట్టిచాకిరి అనేది చట్టరీత్యా నేరమని ఫిబ్రవరి 9వ తేదీని వెట్టి చాకిరి నిర్మూలన దినంగా ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక కలెక్టరేట్ నందు వెట్టి చాకిరి నిర్మూలన దినోత్సవ గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 9వతేదీని వెట్టిచాకిరి నిర్మూలన దినం నిర్వహించడం జరుగుతుందన్నారు.వెట్టిచాకిరి వ్యవస్థ అనేది ఒక కార్మిక సంబం ధితమైన నేరం మాత్రమే కాదని ఇదొక తీవ్రమైన మానవహక్కుల ఉల్లంఘన నేరం కూడా అన్నారు. 1976 నాటి వెట్టి చాకిరి నిర్మూలన చట్టం ద్వారా, ప్రభుత్వం ఈ విధమైన బానిసత్వానికి గురి చేయడాన్ని చట్టవిరుద్ధంగా చేసిందన్నారు ఈ చట్టం గురించి, ఈ నేరం గురించి ప్రజల్లో అవగా హన కల్పించడం ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాను వెట్టిచాకిరి కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దడం కోసం కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. వెట్టి చాకిరి అనేది ఒక విధమైన బలవంతంగా చేయించే శ్రమ క్రిందకు వస్తుందన్నారు. పోలీసు శాఖ వెట్టిచాకిరి నిర్మూలన పర్యవేక్షణ కమిటీ వెట్టి చాకిరీ పని విధానం నిర్మూ లి%శీ%చి వ్యక్తి స్వాతంత్రాన్ని పరి రక్షించాలని కలెక్టర్ శుక్లా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, కార్మిక శాఖ సహాయ కమిషనర్ నాగలక్ష్మి, ఐసిడిఎస్ పిడి జీవీ సత్యవాణి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ రోడ్లకు సాంకేతిక పరిష్కారం..!



- ఎఫ్‌డీఆర్ సాంకేతికతతో రహదారుల అభివృద్ధి.
- పైలట్ ప్రాజెక్ట్‌గా నియోజకవర్గానికి పది కిలోమీటర్లు..
- పరిశీలన చేసిన పీఆర్ చీఫ్ ఇంజనీర్




**అల్లవరం, పిబ్రవరి 09, ప్రభాతవార్త:**

గ్రామీణ రోడ్లులో సరికొత్త సాంకేతిక ఆవిష్కరణ కాబోతోంది.. గ్రామాలను కలిపే అంతర్గత బీటీ రోడ్లు(ఫ్లెక్సిబుల్) స్థానంలో నూతన సాంకేతిక రహదారులు సాకారమవ్వబోతున్నాయి.. అలా అని మనకు పరిచయమున్న సీసీ రోడ్లు(సాలిడ్) కాకుండా ఎఫ్‌డీఆర్(ఫుల్ డెప్త్ రిక్లేమేషన్) సాంకేతికతతో సెమీ రిజీట్ పేమెంట్ పద్ధతిన సరికొత్త సాంకేతిక విధానంలో రోడ్లు అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.. ఇంతవరకు నేషనల్ హైవేలలో ఈ విధానాన్ని అమలు చేయగా ఇప్పుడు గ్రామీణ రోడ్లకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. దీంట్లో భాగంగా పంచాయితీరాజ్‌శాఖ ద్వారా నియోజకవర్గంలో పది కిలోమీటర్లు చొప్పున పైలట్ ప్రాజెక్ట్‌గా రోడ్డు నిర్మాణాలనుచేపడుతోంది..

సుదీర్ఘకాలంగా చాలా గ్రామాల్లో రోడ్లు అభివృద్ధికి నోచుకోని పరిస్థితి కనిపిస్తోంది. ప్రధానంగా గ్రామాలను కలిపే అంతర్గత బీటీ రోడ్లు మరీ అధ్వాన్నంగా మారాయి. ఈరోడ్లుపై ప్రయాణం నరకానికి నకళ్లుగా మారగా భారీ గుంతలతో ఈ రోడ్లుపై రాకపోకలు పెద్ద ప్రహసనంగా మారింది. అయితే తాజాగా ప్రభుత్వం సరికొత్త సాంకేతికతతో బీటీ రోడ్లు నిర్మాణానికి సమాయత్తమవుతోంది. దీంట్లో భాగంగా పీఆర్ ప్రాజెక్ట్స్ కింద నియోజకవర్గానికి పది కిలోమీటర్లు చొప్పున పీడీఆర్ టెక్నాలజీ తో కేటగిరి 1, కేటగిరీ 2గా పాడైపోయిన బీటీ రోడ్లును పుణనిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నిస్తోంది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం నియోజకవర్గంలో ఎన్.కొత్తపల్లి, ఉప్పలగుప్తం, బోడసకుర్రు గౌతమీ నగర్, నడిపూడి, అప్పారివారిపాలెం ప్రాంతాల్లో బీటీ రోడ్లును పంచాయితీరాజ్ శాఖ చీఫ్ ఇంజనీర్ అమర్‌నాథ్ రెడ్డి పరిశీలించారు. పంచాయితీరాజ్ ఈఈ కె.చంటిబాబు, పీఆర్ ప్రాజెక్ట్స్ అడ్వైజర్ ప్రభాకర్‌రెడ్డి, డీఈఈ అన్యం రాంబాబు రోడ్డు మట్టి నమూనాలను

8 లో..



## శెట్టి బలిజ పేటలో ఆంజనేయుని 9వ వార్షికోత్సవం



**బిక్కవోలు ప్రభాత వార్త ఫిబ్రవరి 9**

శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి 9వ వార్షికోత్సవం సందర్భంగా బిక్కవోలు మండలం బలభద్రపురం తాతా నగరం శెట్టి బలిజ రామాలయం వద్ద శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం చేపట్టారు.వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదం స్వీకరించారు. తాతా నగరం లో శెట్టి బలిజ రామాలయం వద్ద శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి దివ్య మంగళ విగ్రహం నరాల వెంకుల వారి కుమారుడు కృష్ణ ప్రతిష్ఠించి వున్నారు.ఈ రోజు వార్షికోత్సవం సందర్భంగా ఉదయం నుండి స్వామికి పూజాదికాలు నిర్వహించారు.



## గ్రాసిమ్ వద్దు.ఆరోగ్యమే ముద్దు ఎమ్మెల్యే నల్లమిల్లి

**బిక్కవోలు ప్రభాత వార్త ఫిబ్రవరి 9**

తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురంలో ఈ రోజు గ్రాసిమ్ పరిశ్రమ విస్తరణను వ్యతిరేకిస్తూ మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణా రెడ్డి మాజీ ఎంపీటీసీ నల్లమిల్లి సుబ్బారెడ్డి ఇంటి వద్ద నుండి బలభద్రపురం వంతెన వరకు పాదయాత్ర చేసి కెనాల్ రోడ్ పై బైఠాయించి గో బ్యాక్ గ్రాసిమ్. గ్రాసిమ్ విస్తరణ వద్దు - ప్రజల ఆరోగ్యమే ముద్దు అంటూ నినాదంతో నిరసన వ్యక్తం చేశారు. ఆయన వెంట అనపర్తి రంగంపేట,బిక్కవోలు మండలాల నాయకులు బలభద్రపురం కు చెందిన టీడీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ నల్లమిల్లి సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ మల్లిడి అబ్బాయి రెడ్డి,కె.శ్రీనివాస్ యాదవ్,గొడుగు శ్రీనివాస్, సత్తి వెంకట రెడ్డి ,పంపన బోయిన సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బుచ్చిబాబు పుట్టినరోజు వేడుకలు

**ముమ్మిడివరం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు కేకును తాడి నరసింహారావు చెల్లి అశోక్ లు కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా బుచ్చిబాబుకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు పళ్ళు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో నడింపల్లి శ్రీనివాసరాజు దాట్ల బాబు పిల్లి నాగరాజు లతోపాటు పలువురు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ ముగ్గురి ఎంపిక

**ముమ్మిడివరం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :**

హెల్ది లైఫ్ జిమ్ కు చెందిన ముగ్గురు విద్యార్థులు జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ ఎంపికైనట్లు ఆ జిమ్ కోచ్ వాసం శెట్టి నరేష్ తెలిపారు ఇటీవల 17 సబ్ జూనియర్ విభాగంలో కర్నూలు జిల్లాలో నిర్వహించిన స్వీట్ షాప్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో దొమ్మేటి వేణు సాగర్ సిల్వర్ మెడలు ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో జరిగిన స్టేట్ స్కూల్ గేమ్స్ పవర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో రెండు గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు అలాగే వాసంశెట్టి లవ కుమార్ నన్నయ యూనివర్సిటీ నిర్వహించిన బాడీ బిల్డింగ్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో నాలుగు పథకాలు సాధించి పంజాబ్ గురుకాశి యూనివర్సిటీలో ఈ నెల 18న జరిగే ఆల్ ఇండియా యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక య్యాడు ఉమెన్ విభాగంలో మట్ట శ్రేయ నన్నయ యూనివర్సిటీ నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మెడల్ సాధించి హిమాచల్ ప్రదేశ్ లో జరిగే ఆల్ ఇండియా యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్ ఎంపికైనట్లు కోచ్ తెలిపారు వీరిని గురువారం హెల్దీ జిమ్ లో పూలమాలలో దుశ్యాలవతో ఘనంగా సత్కరించారు ఈ కళాకారులు గత నెలలో 15 మెడల్స్ సాధించినట్లు కోచ్ నరేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ జంధ్యాల శివకుమార్ రోటరీ అధ్యక్షులు ఆదిరాజు సతీష్ టీ నాగరాజారావు కామేశ్వరరావు నలమాటి కిరణ్ ఆచంట సతీష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు

## మార్కెటింగ్ నైపుణ్యాలపై,ఆర్గానిక్ ఉత్పత్తుల తయారీ శిక్షణ




**యానాం ఫిబ్రవరి 9,ప్రభాత వార్త:**

యానాం నియోజకవర్గం యానాంలోని షెడ్యూల్డ్ కులాల మహిళలు, పురుషులకు శ్రీకలాష్ ఎడ్యు స్కిల్స్ ఆధ్వర్యంలో సీహెచ్ చరణ్ సింగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ మార్కెటింగ్, జైపూర్ స్పాన్సర్ గా ఐసీటీ టెక్నిక్స్ ఆన్ ఫార్మింగ్ అండ్ మార్కెటింగ్ నైపుణ్యాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యానాం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోన వివిహెచ్ సత్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్గానిక్ ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ తదితర అంశాలపై వివరించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న వారికి బ్యాగ్ తో పాటు పుస్తకాలను అంద జేశారు. శ్రీ కలాష్ ఎడ్యు స్కిల్స్ డైరెక్టర్ బి.శర్మ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బుచ్చిబాబు జన్మదిన వేడుక



**ఐ.పోలవరం, పిబ్రవరి 09, ప్రభాతవార్త :**

ఐ పోలవరం మండలం మురమళ్ళగ్రామంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం ఇంచార్జ్ దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అభిమానులు కార్యకర్తలు కాకినాడ రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో కార్యకర్తలు రక్తదానం చేశారు. కార్యకర్తలు అభిమానులు బుచ్చి బాబు కు పూల మాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అమలాపురం పార్లమెంట్ ఇంచార్జి గంటి హరీష్ బాలయోగి పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు...

**సాయిబాబా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా**

**రాజానగరం ఫిబ్రవరి 9 ( ప్రభాత వార్త)**



సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత,సేవ భావం కలిగి ఉండాలని తూర్పుగోదావరి జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు.ముక్కినాడ గ్రామం నందు జరిగిన సాయిబాబా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు కోటి రూపాయల వ్యయంతో గ్రామ ప్రజల, అన్నదాసు సాయిరాం సహకారంతో ఆలయ నిర్మాణన్నీ ఆలయ కమిటీ సభ్యులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం షిరిడిలోని మాదిరి గానే ఈ క్షేత్రంలో కూడా విగ్రహాన్ని ఎంతో అపురూపంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. సాయిబాబా కరుణాకటాక్షాలు ప్రజల అందరి మీద ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని మనస్పూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు. ఆలయానికి స్థల దాతలైన అన్నదాసు సోమరాజు, శేషయ్య సోదరులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆలయ ప్రాంగణం నందు నిర్వహించిన హోమ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దూలం పెద్ద, జడ్పిటీసీ వాసంశెట్టి పెద్ద వెంకన్న,ఎంపీపీ మందారపు సీతారత్నం,మందారపు వీర్రాజు, గండి నానిబాబు, పోతురాజు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలు



**మలికిపురం ఫిబ్రరీ 09 ప్రభాత వార్త :**

కార్యకర్తలే పార్టీ కి పట్టు కొమ్మలు అని పార్టీ సీనియర్ నాయకులు పెద్దకపు అన్నారు పెదకాపు ఇంటి వద్ద జనసేన పార్టీ మలికిపురం గ్రామాశాఖ ఆద్వర్యం లో జరిగిన కార్యక్రమం లో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాల నమోదు మరియు రెన్యువల్ ప్రారంభం కానున్న నేపథ్యంలో మలికిపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మలికిపురం జనసేన పార్టీ సమావేశం జరిగింది ఈ గ్రామ శాఖ సమావేశం లో క్రియాశీలక సభ్యత్వాలు గత సంవత్సరము కన్నా అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయాలని నాయకులు కోరారు అంతే కాకుండా జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలోకి తీసుకెళ్లని ఈ సమావేశం నిర్ణయించింది.కార్యకర్తల భద్రత భరోసా భవిష్యత్తులను దృష్టిలో ఉంచుకొని పవన్ కళ్యాణ్ ఎంతో దూర దృష్టితో ఈ కార్యక్రమం తలపెట్టారని, కీలక సమయాల్లో పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న జనసైనికుల కుటుంబాలకు అండగా ఉంటుందని ఈ సందర్భం గా అన్నారు ఈకార్యక్రమాం లో గ్రామాశాఖ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులు దృష్టికి పోలవరం పునరావాస సమస్యలు

**- గోకవరం వద్ద నిర్మిస్తున్న కాలనీలు పరిశీలించిన అధికారులు**

**గోకవరం ఫిబ్రవరి 9ప్రభాత వార్త**



గోకవరం మండలం గంగాలమ్మ గుడి సమీపంలో నిర్మిస్తున్న పోలవరం పునరావాస కాలనీలను రంపచోడవరం అధికారులు పరిశీలించారు. సబ్ కలెక్టర్ శుభం బన్సాల్ దేవీపట్నం, పూడిపల్లి కాలనీలను పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా నష్టపోయిన ముంపు బాధితులు వారి సమస్యలను సబ్ కలెక్టర్ కి వివరించారు. భూమికి భూమి విషయాలు, ప్యాకేజీ ఇంకా ఇవ్వకపోవడం, ఇళ్ల నిర్మాణాలు నాణ్యత గురించి, ఇళ్ల2స్థలాలు గురించి నిర్వాసితులు అధికారులకు పూర్తిగా వివరించారు. పోలవరం కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు నాణ్యతగా ఉండడం లేదనే విషయం పై దృష్టి సాటించాలని కోరారు. 30 మందికి ఇళ్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉందనే విషయాన్ని ప్రస్తావించారు.. ఇళ్ల స్థలాలు విషయం పరిశీలించి, వారికి స్థలాలు కేటాయించాలని గోకవరం మండల రెవెన్యూ అధికారులకు సబ్ కలెక్టర్ సూచించారు. పొలాలు విషయం కోర్టు పరిధిలో ఉంది కాబట్టి సమస్య పరిష్కారం త్వరలో అవుతుందని చెప్పారు. వచ్చే సోమవారం రంపచోడవరం గ్రీవెన్స్ కి వచ్చి అధికారులకు కొన్ని విషయాలకు సంబంధించి వినతిపత్రం ఇవ్వాలని సూచించారు..ఈ కార్యక్రమంలో అధికారులు, ముంపు బాధితులు పాల్గొన్నారు.

## జోడోయాత్రకు మద్దతుగా చేయి చేయి కలుపుదాం

**- రుద్రరాజు గోపాలకృష్ణంరాజు**

**మలికిపురం ఫిబ్రవరి 09 ప్రభాత వార్త :**



కాంగ్రెస్ పార్టీ యువ నేత చేపట్టిన భారత్ జోడోయాత్ర కు మద్దతుగా చేయి చేయి కలుపుదామని నినాదంతో దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ పాదయాత్ర చేసిన సందర్భములో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తరపున పి సి సి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మరియు జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు ఇచ్చిన పిలుపుమేరకు గురువారం రాజోలు నియోజకవర్గం లక్కవరంలో చేయి చేయి కలుపుదాం కార్యక్రమం జరిగినది. అనంతరం పీసీసీ సభ్యులు రుద్రరాజు గోపాలకృష్ణరాజు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అండతో కొంతమంది వ్యాపార నిమిత్తం వేల కోట్లు రుణములు తీసుకుని చెల్లింపు విషయంలో బ్యాంకులను, ఎల్ఐసి లను మోసం చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని రుద్రారాజు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇటువంటి సంఘటనలు జరగలేదని ప్రజలందరికీ మంచి పరిపాలన కావాలంటే దేశంలో కాంగ్రెస్ పార్టీని మల్లి అధికారంలో తీసుకురావాలని గోపాలకృష్ణరాజు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ చిలకపాటి శ్రీధర్, అప్పారి శ్రీనివాస్, విత్తనాల సత్యనారాయణ, చింతపల్లి రాము, బొలిగర్ల మనోజ్ఞదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**అమలాపురం రూరల్ , ఫిబ్రవరి 9, (ప్రభాతవార్త):**



ఇటీవల జరిగిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న కామనగరువు గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షురాలు, నియోజకవర్గ సర్పంచుల ప్రతినిధి నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ దంపతులను ఘనంగా సన్మానించారు. అమలాపురం రూరల్ మండలం కామనగరువు గ్రామ పంచాయితీలో గురువారం జరిగిన సన్మాన సభకు ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధితో పాటు పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ కు జిల్లా ఉత్తమ సర్పంచ్ అవార్డు రావడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరరావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న సర్పంచ్ అరుణకుమారి చంద్రశేఖర్ కు ఉత్తమ సేవా పురస్కారం లభించడం హర్షణీయమన్నారు. అవార్డు గ్రహీత అరుణకుమారి చంద్రశేఖర్ దంపతులకు దుస్సాల్వాలు కప్పి భారీ గజమాలలతో ఘన సత్కారం చేశారు. సర్పంచ్ దంపతులను సన్మానించేందుకు ఉద్యోగులతో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సన్మాన గ్రహీత అరుణకుమారి చంద్రశేఖర్ మాట్లాడుతూ తన పట్ల ఎంతో అభిమానాన్ని చూపిస్తున్న ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నక్కా రాజారత్నవాణి కృష్ణ, పొనకల గణేష్ , పందిరి విజయలక్ష్మి శ్రీను, ఎంపీటీసీలు మెండు గంగాభవాని ప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ చొల్లంగి శ్రీనివాసరావు, వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శి ఏఎస్ వివిఎస్ రాజేశ్వరరావు, జేఏబిసి పి ఆదినారాయణ, కృష్ణ ,సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగనన్నా ఇంటింటా ప్రతిధ్వనించాలి

**- జక్కంపూడిరాజా**

**కోరుకొండ ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)**



గత నాలుగేళ్లుగా నిరంతరం రకరకాల సంక్షేమ పథకాలతో ప్రజలందరికీ లబ్ధి చేకూర్చిన నేపథ్యంలో ఇంటింటా'మా నమ్మకం నువ్వే జగనన్నా' అనే నినాదం ప్రతిధ్వనించేలా చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు జక్కంపూడి రాజా పిలుపునిచ్చారు. మండల కేంద్రమైనకోరుకొండసుబ్రహ్మణ్య మైదానంలో గురువారం సాయంత్రం నిర్వహించిన గృహ సారథులు, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్ల సమావేశంలో రాజా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..ప్రజలకు మరింతగా చేరువ కావడానికి ఈ నెల 20వ తేదీనుండిప్రారంభిస్తున్న గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు మమేకమై ఈ సంక్షేమ స్రవంతి నిరంతరాయంగా కొనసాగాలంటే మరోసారి జగనన్న ముఖ్యమంత్రి కావాలనే విషయాన్ని ప్రజలకు సమర్థవంతంగా వివరించడానికికంకణబద్ధులు కావాలన్నారు. ప్రతీ వాలంటీరు క్లస్టరులోని ఇంటింటికీ తిరిగి, జగనన్న సంక్షేమ పథకాల ద్వారా ఎవరెవరికి ఎటువంటి లబ్ధి చేకూరిందనే విషయాన్ని వివరించి, ప్రజలందరినీ పార్టీకిమద్దతుదార్లుగా మార్చుకోవాలన్నారు. ఈ బాధ్యతగృహసారథులపైనే ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలుచేస్తున్న పథకాలే మన గెలుపుకు కారణమన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాబోయే ఎన్నికల్లో మరోసారి రాష్ట్రంలో పథకాలు కొనసాగాలంటే కచ్చితంగా 'నువ్వే మా నమ్మం జగనన్న' అనేమనోబలాన్ని ప్రజలకు ఇవ్వాలన్నారు. గతంలో ఎప్పుడూ లేని రీతిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు, మహిళలకు పదవుల్లోను, పథకాల్లోనూ పెద్దపీట వేస్తూ, ఆర్థికంగా చేదోడునిచ్చి పైకి తీసుకువచ్చే కార్యక్రమం జగనన్న ప్రభుత్వం చేస్తోందన్నారు.ప్రతి వాలంటీర్ క్లస్టర్ కు వాలంటీరు,ఇద్దరు గృహ సారథులకు ఒక బ్యాగ్, గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన వర్గాలు, వారి సంక్షేమం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, మహిళలకు చేస్తున్న తేడాను చూపిస్తూ కరపత్రంఅందిస్తామన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యులను కూర్చోబెట్టి, ఆ కుటుంబానికి అందిన సంక్షేమాన్ని తెలిపితే బుక్ లెట్లో ఉన్న ప్రశ్నలకు వారినుంచి పాజిటివ్ రెస్పాన్స్ కనిపిస్తుందన్నారు.పార్టీకి సాయపడవలసిన సమయంఆసన్నమయ్యిందని, గృహ సారథులు, కన్వీనర్లు సమయం కేటాయించాలన్నారు. ఎవరైతే బాధ్యతగా చేస్తారో వారికి మాత్రమే తగిన గుర్తింపు ఉంటుందనేవిషయాన్నిమరచిపోరాదన్నారు.ఈ కార్యక్రమం మండల కన్వీనర్ అడపాకనకరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కర్రినాగేశ్వరరావు మండల కన్వీనర్ అడపా కనకరాజు కోకన్వీనర్ గణేశుల పోశయ్య,వుల్లి బుజ్జి బాబు, కళ్యాణం రాంబాబు, వెంటపాటి దుర్గారావు, మండలంలో గల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆయనపుట్టినరోజుకానుక
## భారీగా పార్టీ లోచేరిక

**కాట్రేనికోన ఫిబ్రవరి9ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జ్ దాట్ల బుచ్చిబాబు పుట్టినరోజు సందర్భంగా కాట్రేనికోన మండలం కందికుప్ప పంచాయతీ పరిధిలో గురువుపేటకి చెందిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కందికుప్ప హైస్కూల్ %వాీజ% చైర్మన్,కందికుప్ప పంచాయతీ వార్డు మెంబర్ కాశి పద్మ వెంకటరమణ గురువారం తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయ్యారు తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయిన నాయకులు, కార్యకర్తలకు దాట్ల బుచ్చిబాబు తెలుగుదేశం పార్టీ కండువకప్పి పార్టీలోనికి ఆహ్వానించినారు కాశి పద్మవెంకటరమణతో పాటు 30 మంది వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాశి శివబాబు, కాశి సురేష్, కాశి నవీన్, బళ్ళ నాగేంద్రప్రసాద్, కాశి ఏడుకొండలు, కందికట్ల ధనకేశవరావు, మట్టా నరేష్, దేవరపల్లి పండు, చుట్టుగుళ్ల మనోహర్, చుట్టూగుళ్ల చిన్నా, నల్లా సత్యనారాయణ, కాశి శేఖర్ బాబు, కందికట్ల పవన్ కుమార్ తదితరులుచేరారు. అదేవిధంగా దాసరివారిపేటకి చెందిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దాసరి బంగారుబాబు, బలుసుతిప్ప వైస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు ఇసుకపట్ల విజయ్ ఈ రోజు దాట్ల బుచ్చిబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయ్యారు. వెంట్రు సుధీర్, విత్తనాల వెంకటరమణ, ఆకాశం శ్రీనివాస్, గెడ్డం అరుణ్, నూకల పెదకాపు, గ్రామకమిటీ ప్రధాన కార్యదర్శి, కడలి వెంకట సత్యనారాయణ, విత్తనాల జయభార్గవ్, బరువు ధనబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీశైలం దర్శనానికి
## ఆర్టీసీ ద్వారా ప్రత్యేక టికెట్లు....

**అమలాపురం రూరల్ ,ఫిబ్రవరి 9, (ప్రభాతవార్త)**



శ్రీశైలం మల్లిఖార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు ఏపీఎస్ఆర్టీసీ ద్వారా ప్రత్యేక టిక్కెట్ల సదుపాయాన్ని కల్పించడం జరిగిందని అమలాపురం డిపో మేనేజర్ సిహెచ్ఎస్ఎన్ మూర్తి తెలిపారు. అమలాపురం డిపో నుండి శ్రీశైలం కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్ సర్వీసులు నడపడం జరుగుతుందన్నారు. ఈ బస్సులో ప్రయాణించేందుకు ముందస్తుగా రిజర్వేషన్ టికెట్ల సదుపాయాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. అంతేకాకుండా బస్ టికెట్లను రిజర్వేషన్ చేసుకోవడంతో పాటు శ్రీశైలం స్వామి వారి దర్శనాల కోసం కూడా ఆన్లైన్ లో టికెట్ల సదుపాయాన్ని కల్పించామన్నారు. శ్రీశైలం వెళ్లే భక్తులు ఇబ్బందులు పడకూడదన్న సదుద్దేశ్యంతో ఇటు ఆర్టీసీ టికెట్లు, అటు శ్రీశైలం స్వామివారి దర్శనాల టికెట్లను ఆన్లైన్ ద్వారా పొందేందుకు అతి సులువైన సదుపాయాన్ని కల్పించామని డిఎం వివరించారు. ఈనెల 9వ తేదీ నుండి టికెట్ల సదుపాయాన్ని ఆన్లైన్లో పొందవచ్చునని, ఈ అవకాశాన్ని భక్తులంతా సద్వినియోగం చేసుకుని శ్రీశైలం మల్లిఖార్జున స్వామిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందాలని డిఎం సిహెచ్ఎస్ఎల్ మూర్తి సూచించారు. అదేవిధంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 11వ తేదీ నుండి ప్రత్యేక బస్ సర్వీసులు కూడా శ్రీశైలంకు నడపడం జరుగుతుందని ఆయన తెలిపారు. అందువల్ల భక్తులంతా ముందస్తుగా ఆర్టీసీ టికెట్లను రిజర్వేషన్ చేయించుకోవాలని ఆయన కోరారు.



## గడపగడపకూ మన ప్రభుత్వంలో వచ్చిన
## విద్యుత్ సమస్యలకు పరిష్కారం

**- ఎమ్మెల్యేకు గిరిజనులు కృతజ్ఞతలు**

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం మారేడుబాక, వంచంగి పంచాయతీల్లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచులు తొంటా ఆదిరాజు, కూంట్రు కాంతంలు గిరిజనులు సంయుక్తంగా విద్యుత్ లైన్ వల్ల పొంచి ఉన్న ప్రమాదాలపై రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మికి చూపించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో విద్యుత్ అధికారులు సమస్యను పరిష్కరించడం జరిగింది. 9 తేదీ గురువారం రెండు పంచాయతీల్లో విద్యుత్ సమస్యలను జె ఇ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో లైన్ ఇన్ స్పెక్టర్ జామి వెంకట్రావు, చికిలింత సచివాలయ ప్రాంచైజి వర్కర్ బీరబోయిన వరప్రసాద్ లు పర్యవేక్షణలో సంబంధిత కాంట్రాక్టర్ పనులను చేయించడం జరిగింది. రత్నాలపేట ..మంగంపాడు గ్రామాల మధ్య ఆర్ అండ్ బి రహదారి పక్కనే చేతికి అందే ఎత్తులో విద్యుత్ లైన్లు వేలాడే ప్రాంతాల్లో రెండు స్తంభాలను ఏర్పాటు చేశారు. రత్నాలపేట నుండి మారేడుబాక గ్రామానికి వెళ్లే ప్రాంతంలో విద్యుత్ వైర్లు వ్రేలాడి ఉన్న ఆప్రాంతంలో మరొక స్తంభం, మారేడుబాక రత్నాలపేటలో కలిపి మూడు విద్యుత్ స్తంభాలను నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది. రత్నాలపేట గ్రామంలో వలంటరీ ఉల్లి సత్తిబాబు ఇంటిపై విద్యుత్ వీధిలైను కర్రలపై ఏర్పాటు చేసుకున్న ప్రమాదకర సమస్యను ఎమ్మెల్యే చూశారు. ఆ ప్రాంతంలో నూతనంగా ఒక విద్యుత్ స్తంభాన్ని వేశారు. వంచంగి పంచాయతీ జి కొత్తపల్లి గ్రామ పాఠశాల ప్రక్కనే చిన్నారులకు చేతికి అందే ఎత్తులో ఉన్న విద్యుత్ ట్రాన్స్ పార్మర్ వలన ప్రమాదం జరగకుండా ఏర్పాటు చేశామని సురేష్ కుమార్ వెల్లడించారు. గడపగడపకూ మన ప్రభుత్వంలో వచ్చిన సమస్య పట్ల తక్షణం స్పందించి గత పది సంవత్సరాలుగా రత్నాలపేట.. మంగంపాడు గ్రామాల మధ్య వేలాడే విద్యుత్ లైన్ వైర్ల సమస్యను పరిష్కరించినందుకు రెండు పంచాయతీల గిరిజనులు సర్పంచులు, ఎంపీటీసీ కోసూరి చిన్నాలమ్మ, పార్టీ శ్రేణులు రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. ఫిబ్రవరి ఒకటో తేదీన వార్తలో వేలాడే విద్యుత్ వైర్లు రాటే విద్యుత్ స్తంభం (గడపగడపలో ఎమ్మెల్యేకు గిరిజనులు మొర) అంటూ కథనం వెలువడింది.

## క్రియాశీల సభ్యత్వాల నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలి



**జగ్గంపేట ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

జనసేన పార్టీకి సంబంధించి క్రియాశీల సభ్యత్వాలు నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మైత్రీ ఇనిస్టూట్ జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లాకార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మూడో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 10 నుండి 28 వరకూ జరుగుతుందని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గత రెండు సంవత్సరాలుగా క్రియాశీలక సభ్యత్వ నమోదు అనేది ఆంధ్ర రాష్ట్రములో జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రమాదవశాత్తూ మరణించిన 96 మంది జనసేన క్రియాశీలక సభ్యుల కుటుంబాలకి రు.4.80 కోట్లు, ప్రమాద బారినపడిన 165 మందికి మెడికల్ బిల్లుల నిమిత్తం సుమారు 2 కోట్ల రూపాయలు అందించి పార్టీ వారి కుటుంబాలకి అండగా తెలిసిందన్నారు. ఐదు లక్షల రూపాయలు వాళ్ళ కుటుంబానికి అందజేసే విధంగా పవన్ కళ్యాణ్ తీసుకున్న క్రియాశీలక సభ్యత్వ నిర్ణయం ఎంతో ఉత్తమమైందని జనసేన పార్టీలో పనిచేసే ప్రతి జనసేన సైనికుడు జనసేన నాయకులు వీర మహిళలు ప్రతి ఒక్కరూ ఈ క్రియాశీలక సభ్యత్వాల కార్యక్రమంలో పాల్గొని ఈనెల పదో తేదీ నుంచి 28వ తారీకు వరకు భారీసంఖ్యలో సభ్యత్వ నమోదులు జరిగే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గనాయకులు పాలిశెట్టి సతీష్, కిర్లంపూడి మండలాధ్యక్షులు ఉలిసి అయిరాజు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి , రుడా ఛైర్మన్ షర్మిలా రెడ్డి



**రావులపాలెం, ఫిబ్రవరి 09 (ప్రభాతవార్త) :**

విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, రుడా ఛైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డి, కోరారు. రావులపాలెం జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో పిఎంసి ఛైర్మన్ గొలుగూరి సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన గురువారం రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (రుడా) ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డితో కలసి షర్మిలారెడ్డి విద్యార్థులకు 250 ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ స్టడీ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకుని ఎక్కువ మంది విద్యార్థులు 10 కి 10 జిపిఏ సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం షర్మిలా రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ సాకా మణికుమారి, వైస్ ఎంపీపీ బొక్క ప్రసాద్, ఎంపీటీసీ దొండపాటి వీర్రాజు, గూటం తిమోతి ప్రకాశరావు, జక్కంపూడి సత్యవతి, కోట విజయకుమారి, వైసీపీ నాయకులు కర్రి వీర్రెడ్డి, జెడ్పీ బాలుర హైస్కూల్ పిఎంసి ఛైర్మన్ చిర్ల కనికిరెడ్డి, ఎంపీడీవో జి.రాజేంద్రప్రసాద్, ఎంఈఓ ఎం.హరిప్రసాద్, ప్రధానోపాధ్యాయులు కె. సువర్ణకుమారి, ఎం. సుబ్బరాజు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన యూత్ సోషల్ మీడియా ఇన్చార్జిగా చల్లా దుర్గాప్రసాద్



**కోరుకొండ ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)**

రాజానగరం నియోజకవర్గ కాపు సంక్షేమ సేనయూత్ సోషల్ మీడియా ఇన్చార్జిగా చల్లా దుర్గాప్రసాద్ ని ఎంపిక చేసినట్లుగా ఒక ప్రకటన ద్వారాతెలిపారు. కాపు సంక్షేమ శాఖ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలని, తమ అధినాయకులు చెప్పడం జరిగిందని అన్నారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఎల్లవేళలా నడుచుకుంటానని, పార్టీ కార్యక్రమాలను విస్తృత స్థాయిలో సోషల్ మీడియాలో ప్రచారం చేస్తానని ఆయన తెలిపారు. జనసేన పార్టీ యూత్ సోషల్ మీడియా ఇన్చార్జిగా ఎంపికైన ప్రసాద్ కి పలువురు అభినందనలు తెలియజేశారు.


## బషీర్ బీబీ ఉర్సు ఉత్సవాలు ప్రారంభం



**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):**

మండలంలోని పొన్నాడ గ్రామంలో ప్రసిద్ధి గాంచిన బషీర్ బీబీ ఔలియా ( బంగారు పాప) 68వ ఉరుసు ఉత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభం కానున్నాయని స్థానిక ముజావర్లు తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలు శుక్ర, వారముతో ప్రారంభమై ఆదివారంతో వరకు ఘనంగా జరుగుతాయి. ఈ ఉర్సు ఉత్సవాలకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. శుక్రవారం ప్రారంభం అయ్యే ఉత్సవాలు ఆదివారం గందోత్సవంతో ముగుస్తాయి. బషీర్ బిబి ఔలియాను దర్శించుకోవడానికి స్థానికులే కాకుండా సుదూర ప్రాంతాల నుండి కూడా ముస్లిం భక్తులు వస్తుంటారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చి కుటుంబాలతో సహా బషీర్ బీబీని దర్శించుకుంటారు. ముస్లింలతో పాటు స్థానిక హిందువులు కూడా అధిక సంఖ్యలో దర్శించుకుంటారు.

## వైఎస్సార్ చేయూత పథకం ద్వారా చేయూత



**గోకవరం ఫిబ్రవరి 9ప్రభాత వార్త**

గోకవరం గ్రామంలో మూడవ ఎంపీటీసీ పరిధిలో చల్లపల్లి చిన్నారావు పెరాలసిస్ కారణంగా 2023 వ సంవత్సరంలో మరణించినారు.. వీరు భార్య నాగమణి గారికి వైయస్సార్ బీమా పథకం మట్టి ఖర్చులు నిమిత్తం 10 వేల రూపాయలు తక్షణ సహాయం అందించడం జరిగినదని ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు తెలిపారు.. మిగిలిన 90 వేల రూపాయలు నామిని బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేయబడతాయని చెప్పారు.. వైసిపి నాయకులు సుంకర వీరబాబు గజ్జరపు శ్రీనివాసు, సచివాలయ సిబ్బంది తేజ పాల్గొన్నారు.

## గర్భిణిలకు పౌష్టికాహారం పంపిణి



**ఏలేశ్వరం ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):**

గర్భిణీలకు తల్లులకు ఒక పూట ఆకలి తీర్చి వారికి పౌష్టికాహారం అందజేయడం పూర్వజన్మ సుకృతం అని ప్రతిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వరుపుల రాజా అన్నారు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో సుమారు 150 మంది గర్భిణీ స్త్రీలకు వివేకానంద సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో విలువలతో కూడిన పౌష్టికాహారం దాదాపుగా 16 నెలల నుండి ప్రతి నెల 9వ తారీఖున అందజేస్తున్నారని రాజా తెలియజేశారు ఈ సందర్భంగా రాజ మాట్లాడుతూ జన్మనిచ్చే తల్లులకు ఆహారాన్ని అందజేయడం సహాయం అందజేయడం ఎంతో మంచి కార్యక్రమమని ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల పాలిట ద్రోహి జగన్ రెడ్డి : ఆనందరావు



**అమలాపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇప్పటివరకు ఒక్క ఎస్సీ విద్యార్థికి కూడా విదేశీ విద్య దీవెన అందుకుండా అడ్డగోలు నిర్ణయలను తీసుకుంటూ విద్యార్థులను చదువుకు దూరం చేస్తుందని తెలుగుదేశం పార్టీ అమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. గురువారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ వద్ద విదేశీ విద్య పథకాన్ని జగన్మోహన్ రెడ్డి రద్దు చేయడంపై నిరసనగా ధర్నా నిర్వహించి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం విదేశీ విద్యను ఆపివేసి పాదయాత్రలో మాత్రం 20 లక్షల చేస్తానని హామీ యిచ్చి నేడు ఆ పథకాలను అపివేసిన జగన్ ను ఎందుకు 420 అనకూడదో చెప్పాలని తెలిపారు. 2014 నుండి 2019 వరకు 5,000 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 లక్షల కట్టి అన్ని వర్గాల పేదలను ఎన్ ఆర్ ఐ గా తీర్చిదిద్దిన ఘనత ఒక్క నారా చంద్రబాబు నాయుడు దక్కుతుందన్నారు. గాలి ముఖ్యమంత్రి గాలి హామీలు ఇస్తూ పేద విద్యార్థులను మోసం చేశారని, ఇప్పుడు మళ్లీ విదేశీ విద్యను తిరిగి ప్రవేశపెట్టి కేవలం 213 మందిని మాత్రమే విదేశాలకు పంపిన జగన్ మోహన్ రెడ్డి ఇది నీకు న్యాయమా అని విద్యార్థుల తరపున అడుగుతున్నామని ఆనందరావు అన్నారు. రాష్ట్రం లో లోకేష్ పాదయాత్ర విజయవంతం అవడం ఖాయం, తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి అవడం ఖాయం అప్పుడు మళ్ళీ విదేశీవిద్య దీవెన పథకం ప్రారంభించి 10వేల మందిని పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి మెట్ల రమణబాబు, అమలాపురం నియోజకవర్గ అబ్జర్వర్ పెచెట్టి బాబు, తిక్కరెడ్డి నేతాజీ,పెచ్చేట్టి విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, అల్లాడ సోంబాబు, నల్లా స్వామి, దెందుకూరి సత్తిబాబు రాజు, పొలామూరి ధర్మాపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించండి



**జగ్గంపేట ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అవకాశం కల్పించాలని చింతలపూడి రమేష్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక క్షత్రియ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే నియోజకవర్గ అభివృద్ధిని సాధిస్తానని ఎమ్మెల్యే సీటు జగన్మోహన్ రెడ్డి కాయిస్తే ఇస్తానన్నారు. తాను దివంగత రాజశేఖర్ రెడ్డి పాదయాత్రలో పాల్గొనాలని అప్పటినుంచి రాజశేఖర్ రెడ్డి కుటుంబం అంటే తనకు ఎంతో గౌరవం అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అటువంటి నాయకుడు ఎక్కడా చూడలేదు అన్నారు. ఇటీవల కాలంలో గోకవరం మండలం గుమ్మలదొడ్డి విచ్చేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డికి తాను బీసీ సామాజిక వర్గానికి చెందిన వాడిని ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు ఒక అవకాశం కల్పించాలని విన్నవించుకున్నామన్నారు. దీంతో జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. తాను ఎమ్మెల్యేగా నెగ్గితే అవినీతి రహిత పాలన అందిస్తానని బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటానని ప్రతినిత్యం ప్రజల్లో మమేకమై ఉంటానన్నారు. నా జీవితాన్ని ప్రజలకు పార్టీకి అంకితం చేస్తానన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని ఆయన చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే సీటు కేటాయిస్తే కచ్చితంగా ఎమ్మెల్యేగా గెలిచి పార్టీ ప్రతిష్టను కాపాడతానని రమేష్ బాబు హామీ ఇచ్చారు.

## సమిష్టి కృషితోనే మెరుగైన పారిశుద్ధ్య సేవలు

### ఏ డి సి నాగ నరసింహారావు

**కాకినాడ సిటీ ,ఫిబ్రవరి 9,(ప్రభాతవార్త)**

ప్రజలు,పారిశుధ్య సిబ్బంది, సమిష్టి సహకారంతోనే మెరుగైన పారిశుధ్య నిర్వహణ సాధ్యమని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు పేర్కొన్నారు. గురువారం ఆయన కాకినాడ ఏడో డివిజన్ పరిధిలోని పద్మనాభ నగర్ లో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఇంటింటికి చెత్త సేకరణ, తడి పొడి చెత్తను విభజించి ఇస్తున్న తీరును పర్యవేక్షించారు. అక్కడక్కడ చెత్తను రోడ్లపై వేయడానికి గుర్తించారు. చెత్త సేకరణకు ప్రతి ఇంటికి సిబ్బంది వస్తున్నప్పుడు చెత్తను రోడ్లపై వేయడం సరికాదని సూచించారు. ఈ విషయంలో పారిశుద్ధ్య విభాగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగుల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యం పై మరింత అవగాహన కల్పించాలన్నారు. అప్పుడే కాకినాడ నగరాన్ని సుందరంగా, క్లీన్ సిటీగా, ఉంచగలమని స్పష్టం చేశారు. పారిశుధ్యం విషయంలో ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉన్నా ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతుందన్నారు. సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్,సిబ్బంది ఉన్నారు.



## వైసీపీ పాలనలో ఇదేమి ఖర్మ మన కాకినాడకు

### - మాజీ ఎమ్మెల్యే కొండబాబు



**కాకినాడ సిటీ, (ప్రభాతవార్త)**

నిరంకుశ నిర్ణయాలతో జగన్ రెడ్డి దుర్మార్గపు పాలన కొనసాగిస్తుడని, చెత్తకు పన్ను వేసి వేల కోట్లు రూపాయలు జనం నెత్తిన భారం మోపారని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు మండిపడ్డారు. వైసీపీ పాలనలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి ఇదేమి కర్మ మన కాకినాడకి కార్యక్రమంలో భాగంగా 30 వ డివిజన్ నందు పర్యటించి వైసీపీ ప్రభుత్వ అవలంబిస్తున్న నిరంకుశ వైఖరిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ పేద వర్గాలపై బాదుడే బాదుడు పెట్టి ప్రతి ఏటా జనం నెత్తిన వేల కోట్ల భారం వేసాడని, ఆస్తి పన్ను 15 రెట్లు పెంచాడని, పెట్రో బాదుడులో ఏపీనే అధికమని, నిరంకుశ నిర్ణయాలతో పాలన కొనసాగిస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు నోరెత్తకుండా చేయాలనే ఉద్దేశ్యంతో ప్రజా సమస్యలపై మాట్లాడే గొంతులను అణదొక్కేందుకే జగన్ రెడ్డి ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని, ప్రజా సమస్యలపై తెలుగుదేశం పార్టీ నిరంతరంగా పోరాటం చేస్తుందని, ప్రజలకు అండగా నిలుస్తుందని, తర్వాలు భారీకేడ్లు పోలీసు బలగాలతో రోడ్ షోలు చేసే జగన్ రెడ్డికి ప్రజా సమస్యలు ఎలా తెలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధి నారాయణరావు (బాబ్జి), మల్లిపూడి వీరు, అమన్ జైన్, బచ్చు శేఖర్, దంగేటి సతీష్, తాళ్లూరి కనకరాజు, వై. కొండలరావు, మురళి, బుస్వామి, తదితరులు పాల్గొన్నారు.


ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
పాలకొల్లు బ్రాంచ్, డి.నెం. 14-4-20, కానూరి కాంప్లెక్స్,
మెయిన్ రోడ్డు, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534260, ఆంధ్రప్రదేశ్.
ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు
సర్ఫేసీ చట్టం, 2002 నందలి సెక్షన్ 13, సబ్-సెక్షన్ (2) ప్రకారం జారీచేయబడినది
టు:
1. శ్రీ కొనకళ్ల రాము, తండ్రి: శ్రీరాములు, డి.నెం. 4-170/1, కామనగరువు, అమలాపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా (పాత), ప్రస్తుతం కోనసీమ జిల్లా (కొత్త) -533213 ...(ఋణగ్రహీత & తనఖాదారు).

| నెం. | ఋణ స్వభావం | లిమిట్ (రూ.లలో) | వడ్డీ రేటు (బకాయి వడ్డీ కలుపుకొని) & రెస్ట్స్ | తేది. 31.01.2023 నాటికి మొత్తం బకాయి* |
|---|---|---|---|---|
| 1 | FT-KCC 260203521500007 | రూ. 10,00,000 | 14.50 % p.a | రూ. 43,66,635/- |

మొత్తం బకాయి: రూ. 43,66,635/- (అక్షరాల నలభై మూడు లక్షల అరవై ఆరు వేల ఆరు వందల ముప్పై ఐదు రూపాయలు) తేది 31.01.2023 నాటికి + అంగీకరించబడిన వడ్డీ రేటు ప్రకారం ప్రతి నెలవడ్డీని కలుపు విధముగా బకాయి మొత్తము చెల్లించు తేదీ వరకు జమకూడు వడ్డీతో కలిపి మొత్తము బకాయిని చెల్లించవలెను. NPA తేది: 01.07.2015 డిమాండ్ నోటీసు తేది: 01.02.2023


## విద్యుత్ సబ్-స్టేషన్ల శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

### 8 కోట్ల రూపాయలతో రెండు విద్యుత్ ఉప కేంద్రాలు ఏర్పాటుకు శ్రీకారం...

**రాజానగరం ఫిబ్రవరి 9 ( ప్రభాత వార్త)**

నియోజకవర్గంలో విద్యుత్ సమస్య అనే మాట వినిపించకూడదనే లక్ష్యంతో సబ్-స్టేషన్ల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. నియోజకవర్గంలోని రాజానగరం మండలం మెట్ట ప్రాంతం కావడంతో వ్యవసాయ విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉండి, లో-వోల్టేజీ సమస్యలు ఎదురవుతాయన్నారు. అందుకే నియోజకవర్గంలో విరివిగా సబ్-స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. రాజానగరం మండలం రాధేయ పాలెం గ్రామంలో రూ.2.8 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రానికి ఎమ్మెల్యే జక్కంపూడి రాజా శంకుస్థాపన చేశారు. అనంతరం వెలుగు బంధ గ్రామంలోని జగనన్న కాలనీ నందు 5 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ నియోజకవర్గంలో మరో ఐదారు ప్రాంతాల్లో సబ్-స్టేషన్ల నిర్మాణానికి ప్రతిపాదించామని, వాటికి కూడా త్వరలో అనుమతులు, నిధులు మంజూరై,పనులు ప్రారంభించేలా కృషిచేయాలని ఈపీడీసీఎల్ అధికారులను కోరారు. తమ నియోజకవర్గంలో ఏ నిర్మాణం చేపట్టినా శంకుస్థాపన రోజునే ప్రారంభోత్సవ తేదీ ప్రకటించడం సాంప్రదాయంగా వస్తోందని, అలాగే రాయుడుపాలెం, వెలుగుబంద సబ్-స్టేషన్ల ను ప్రారంభించే తేదీని ప్రకటించాలని అధికారులను కోరామని రాజా తెలిపారు. 3-4 నెలల్లో నిర్మాణం పూర్తిచేసి, సబ్-స్టేషన్ ఛార్జింగ్ చేస్తామని అధికారులు చెబుతున్నారన్నారు. రాధేయపాలెం గ్రామంలో విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణం వలన కొత్త తుంగపాడు మరియు పాత తుంగపాడు గ్రామాలతో పాటు ఇతర 5 గ్రామాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. వెలుగు బంధ విద్యుత్ ఉపకేంద్రం ద్వారా జగనన్న కాలనీలో 11,719 హౌసింగ్ గృహాలకు నిరంతరాయ విద్యుత్ సదుపాయం కల్పించడమే కాక వెలుగు బంధ గ్రామ వినియోగదారులకు నాణ్యత పూరితమైన విద్యుత్ సరఫరా అందించవచ్చునని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాసంశెట్టి పెద్ద వెంకన్న, మండల కన్వీనర్ దూలం పెద్ద,ఎంపీపీ మందారపు వీర్రాజు సీతారత్నం మందారపు వీర్రాజు,గండి నాని బాబు,కొలపాటి వెంకన్న, ప్రగడ గోవిందు,నాతి బోయిన రాంబాబు, నూరుకుర్తి దుర్గ శ్రీనివాస్,విద్యుత్ శాఖ అధికారులు ఎస్.ఇ టి.వి.ఎస్ .ఎన్ మూర్తి,ఇ. ఇ శ్యామ్యూల్, ఏడి ఈ నటరాజన్, ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
పాలకొల్లు బ్రాంచ్, డి.నెం. 14-4-20, కానూరి కాంప్లెక్స్,
మెయిన్ రోడ్డు, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534260, ఆంధ్రప్రదేశ్.

ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

సర్ఫేసీ చట్టం, 2002 నందలి సెక్షన్ 13, సబ్-సెక్షన్ (2) ప్రకారం జారీచేయబడినది

టు:
1. శ్రీ కొనకళ్ల రాము, తండ్రి: శ్రీరాములు, డి.నెం. 4-170/1, కామనగరువు, అమలాపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా (పాత), ప్రస్తుతం కోనసీమ జిల్లా (కొత్త) -533213 ...(ఋణగ్రహీత & తనఖాదారు).

| నెం. | ఋణ స్వభావం | లిమిట్ (రూ.లలో) | వడ్డీ రేటు (బకాయి వడ్డీ కలుపుకొని) & రెస్ట్స్ | తేది. 31.01.2023 నాటికి మొత్తం బకాయి* |
|---|---|---|---|---|
| 1 | FT-KCC 260203521500007 | రూ. 10,00,000 | 14.50 % p.a | రూ. 43,66,635/- |

మొత్తం బకాయి: రూ. 43,66,635/- (అక్షరాల నలభై మూడు లక్షల అరవై ఆరు వేల ఆరు వందల ముప్పై ఐదు రూపాయలు) తేది 31.01.2023 నాటికి + అంగీకరించబడిన వడ్డీ రేటు ప్రకారం ప్రతి నెలవడ్డీని కలుపు విధముగా బకాయి మొత్తము చెల్లించు తేదీ వరకు జమకూడు వడ్డీతో కలిపి మొత్తము బకాయిని చెల్లించవలెను. NPA తేది: 01.07.2015 డిమాండ్ నోటీసు తేది: 01.02.2023

సెక్యూర్డ్ ఆస్తుల వివరములు:

1. హైపోథికేషన్: ఫిష్, స్టాక్స్, ఫీడ్స్ వగైరా.
2. తూర్పుగోదావరి జిల్లా (పాత), ప్రస్తుతం కోనసీమ జిల్లా (కొత్త), అమలాపురం సబ్-రిజిస్ట్రీ, అమలాపురం రూరల్ మండలం, కామనగరువు గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 1042/1ఎ నందు ఎ. 0.40 సెంట్లులో ఉత్తరంవైపుగా ఎ. 0.13 సెంట్లు దీనిలో పశ్చిమంవైపుగా ఎ. 0.01 సెంట్లు భూమిని ఉమ్మడి దారి కొరకు విడిచిపెట్టారు. హద్దులు: తూర్పు: సిరిగిబత్తిన జగన్ మోహన్‌రావు భూమి, దక్షిణం: ముప్పిడి వేణు మరియు బడుగు ధర్మరాజు భూములు, పడమర: 12 అ॥ వెడల్పు దారి, ఉత్తరం: ఆర్.ఎస్.నెం. లో కోదాటి నాగ సుబ్రహ్మణ్యం భూమి. ఈ హద్దులలో ఎ. 0.12 సెంట్లు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో.

(1). సర్ఫేసీ యాక్ట్ (SARFAESI) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించినఅధికారములతో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్షన్ 13(2) ప్రకారం సదరు నోటీసు తేదీనుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తమును మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసినదిగా పైన పేర్కొనబడిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులును కోరుతూ డిమాండ్ నోటీసులను జారీచేయడమైనది. (2). సదరు చట్టం ప్రకారం బ్యాంకు వారి వద్దనున్న సమాచారం మేరకు పైన పేర్కొనబడిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారుల చిరునామాలకు బ్యాంకు వారు పోస్టల్ డిపార్ట్‌మెంట్ నుండి తిరుగు రశీదుతో రిజిష్టర్డ్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు "పంపినవారికి వెనక్కి ఇవ్వబడినది" అనే రిమార్కుతో / మీరు తిరస్కరించడం వలన బట్వాడా కాకుండా తిరిగివచ్చినది. అందువల్ల ఈ పత్రికా ప్రకటన జారీ చేయడమైనది. మీకు పంపగా తిరిగి వచ్చిన ఒరిజినల్ డిమాండ్ నోటీస్‌ను మరియు పూర్తి సమగ్రవివరములను ఈ దిగువ సంతకందారైన అధీకృత అధికారి నుండి బ్యాంక్ పనిదినములలో పొందవచ్చునని సూచించడమైనది. (3). పైన పేర్కొనబడిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు ఈ పత్రికా ప్రకటన ద్వారా మరొకసారి డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. ఈ పత్రికా ప్రకటన ప్రచురణ తేది నుండి సదరు పైన తెలిపిన ఆస్తులను తనఖా/హామీగా పెట్టి, మీరు పొందిన ఋణము మొత్తములను మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసినదిగా పైన పేర్కొనబడిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులను కోరడమైనది. (4). సదరు పైన తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు పైన తెలిపిన బకాయిని చెల్లించని యెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూరిటీ SARFAESI చట్టంలోని నిబంధనలు అమలు చేసేందుకు, చర్యలు చేపట్టుటకు సెక్యూర్డు క్రెడిటార్ అగు దిగువ సంతకందారునకు అధికారం కలదు. (5). సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) చట్టప్రకారము ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు తమ తనఖా / హామీ పెట్టిన ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు. (6). సదరు సర్ఫేసి చట్టం ప్రకారం, బ్యాంకు వారి వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన ఉదహరించిన స్థిరాస్తులను అమ్ముట ద్వారా గాని, లీజుకిచ్చుట ద్వారా గాని లేదా ఇతరములైన పద్దతుల ద్వారా గాని ఇతరులకు బదిలీ చేయుట నిషేధించబడినది. పైన పేర్కొనబడిన చట్టములోని నిబంధనలకు అంగీకరించకపోవడం / అతిక్రమించడం వంటివి చేయడం సదరు చట్టములోని సెక్షన్ 29 ప్రకారం జైలు మరియు లేదా ఫైన్ ద్వారా శిక్షింపబడు నేరముగా పరిగణింపబడునని తెలియజేయటమైనది.

తేది: 01.02.2023 , ప్రదేశం: పాలకొల్లు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్



ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
పాలకొల్లు బ్రాంచ్, డి.నెం. 14-4-20, కానూరి కాంప్లెక్స్,
మెయిన్ రోడ్డు, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534260, ఆంధ్రప్రదేశ్.

ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

సర్ఫేసీ చట్టం, 2002 నందలి సెక్షన్ 13, సబ్-సెక్షన్ (2) ప్రకారం జారీచేయబడినది

టు:
1. శ్రీ. చిటికిన ఏడుకొండలు, తండ్రి: రామబ్రహ్మం, డి.నెం. 4-170/1, కామనగరువు, అమలాపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా (పాత) ప్రస్తుతం కోనసీమ జిల్లా (కొత్త)-533213 ...(ఋణగ్రహీత & తనఖాదారు).
2. ముప్పిడి వేణు, తండ్రి: వీరాస్వామి, డి.నెం. 4-173/1, కామనగరువు పంచాయితీ, అమలాపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా (పాత) ప్రస్తుతం కోనసీమ జిల్లా (కొత్త)-533213 ...(హామీదారు).

| నెం. | ఋణ స్వభావం | లిమిట్ (రూ.లలో) | వడ్డీ రేటు (బకాయి వడ్డీ కలుపుకొని) & రెస్ట్స్ | తేది. 31.01.2023 నాటికి మొత్తం బకాయి* |
|---|---|---|---|---|
| 1 | FT-KCC 260203521500009 | రూ. 10,00,000 | 14.50 % p.a | రూ. 43,66,626/- |

మొత్తం బకాయి: రూ. 43,66,626/- (అక్షరాల నలభై మూడు లక్షల అరవై ఆరు వేల ఆరు వందల ఇరవై ఆరు రూపాయలు) తేది 31.01.2023 నాటికి + అంగీకరించబడిన వడ్డీ రేటు ప్రకారం ప్రతి నెలవడ్డీని కలుపు విధముగా బకాయి మొత్తము చెల్లించు తేదీ వరకు జమకూడు వడ్డీతో కలిపి మొత్తము బకాయిని చెల్లించవలెను. NPA తేది: 01.07.2015 డిమాండ్ నోటీసు తేది: 01.02.2023

సెక్యూర్డ్ ఆస్తుల వివరములు:

1. హైపోథికేషన్: ఫిష్, స్టాక్స్, ఫీడ్స్ వగైరా.
2. తూర్పుగోదావరి జిల్లా (పాత), ప్రస్తుతం కోనసీమ జిల్లా (కొత్త), అమలాపురం సబ్-రిజిస్ట్రీ, అమలాపురం రూరల్ మండలం, కామనగరువు గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 1042/1ఎ నందు ఎ. 0.40 సెంట్లులో ఉత్తరంవైపుగా ఎ. 0.14 సెంట్లు దీనిలో పశ్చిమంవైపుగా ఎ. 0.01 సెంట్లు భూమిని ఉమ్మడి దారి కొరకు విడిచిపెట్టారు. హద్దులు: తూర్పు: సిరిగిబత్తిన జగన్ మోహన్‌రావు భూమి, దక్షిణం: ఇదే ఆర్.ఎస్. నెం.లో కొడాటి నాగ సుబ్రహ్మణ్యం భూమి, పడమర: 12 అ॥ వెడల్పు దారి, ఉత్తరం: సిరిగిబత్తిన జగన్ మోహన్‌రావు భూమి. ఈ హద్దులలో ఎ. 0.13 సెంట్లు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో.

(1). సర్ఫేసీ యాక్ట్ (SARFAESI) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించినఅధికారములతో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్షన్ 13(2) ప్రకారం సదరు నోటీసు తేదీనుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తమును మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసినదిగా పైన పేర్కొనబడిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులును కోరుతూ డిమాండ్ నోటీసులను జారీచేయడమైనది. (2). సదరు చట్టం ప్రకారం బ్యాంకు వారి వద్దనున్న సమాచారం మేరకు పైన పేర్కొనబడిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారుల చిరునామాలకు బ్యాంకు వారు పోస్టల్ డిపార్ట్‌మెంట్ నుండి తిరుగు రశీదుతో రిజిష్టర్డ్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు "పంపినవారికి వెనక్కి ఇవ్వబడినది" అనే రిమార్కుతో / మీరు తిరస్కరించడం వలన బట్వాడా కాకుండా తిరిగివచ్చినది. అందువల్ల ఈ పత్రికా ప్రకటన జారీ చేయడమైనది. మీకు పంపగా తిరిగి వచ్చిన ఒరిజినల్ డిమాండ్ నోటీస్‌ను మరియు పూర్తి సమగ్రవివరములను ఈ దిగువ సంతకందారైన అధీకృత అధికారి నుండి బ్యాంక్ పనిదినములలో పొందవచ్చునని సూచించడమైనది. (3). పైన పేర్కొనబడిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు ఈ పత్రికా ప్రకటన ద్వారా మరొకసారి డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. ఈ పత్రికా ప్రకటన ప్రచురణ తేది నుండి సదరు పైన తెలిపిన ఆస్తులను తనఖా/హామీగా పెట్టి, మీరు పొందిన ఋణము మొత్తములను మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసినదిగా పైన పేర్కొనబడిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులను కోరడమైనది. (4). సదరు పైన తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు పైన తెలిపిన బకాయిని చెల్లించని యెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూరిటీ SARFAESI చట్టంలోని నిబంధనలు అమలు చేసేందుకు, చర్యలు చేపట్టుటకు సెక్యూర్డు క్రెడిటార్ అగు దిగువ సంతకందారునకు అధికారం కలదు. (5). సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) చట్టప్రకారము ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు తమ తనఖా / హామీ పెట్టిన ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు. (6). సదరు సర్ఫేసి చట్టం ప్రకారం, బ్యాంకు వారి వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన ఉదహరించిన స్థిరాస్తులను అమ్ముట ద్వారా గాని, లీజుకిచ్చుట ద్వారా గాని లేదా ఇతరములైన పద్దతుల ద్వారా గాని ఇతరులకు బదిలీ చేయుట నిషేధించబడినది. పైన పేర్కొనబడిన చట్టములోని నిబంధనలకు అంగీకరించకపోవడం / అతిక్రమించడం వంటివి చేయడం సదరు చట్టములోని సెక్షన్ 29 ప్రకారం జైలు మరియు లేదా ఫైన్ ద్వారా శిక్షింపబడు నేరముగా పరిగణింపబడునని తెలియజేయటమైనది.

తేది: 01.02.2023 , ప్రదేశం: పాలకొల్లు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్



ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
పాలకొల్లు బ్రాంచ్, డి.నెం. 14-4-20, కానూరి కాంప్లెక్స్,
మెయిన్ రోడ్డు, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534260, ఆంధ్రప్రదేశ్.

ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

సర్ఫేసీ చట్టం, 2002 నందలి సెక్షన్ 13, సబ్-సెక్షన్ (2) ప్రకారం జారీచేయబడినది

టు:
1. శ్రీ కోదాటి నాగ సుబ్రహ్మణ్యం, తండ్రి: వెంకటేశ్వరరావు, డి.నెం. 4-170/2, కామనగరువు, తూర్పుగోదావరి జిల్లా (పాత), ప్రస్తుతం కోనసీమ జిల్లా (కొత్త), అమలాపురం-533213 ...(ఋణగ్రహీత & తనఖాదారు).
2. శ్రీమతి ముప్పిడి అనంత లక్ష్మీ సత్యవతి, భర్త: ముప్పిడి వేణు, డి.నెం. 4-173/1, కామనగరువు, తూర్పుగోదావరి జిల్లా (పాత), ప్రస్తుతం కోనసీమ జిల్లా (కొత్త), అమలాపురం-533213 ...(హామీదారు).

| నెం. | ఋణ స్వభావం | లిమిట్ (రూ.లలో) | వడ్డీ రేటు (బకాయి వడ్డీ కలుపుకొని) & రెస్ట్స్ | తేది. 31.01.2023 నాటికి మొత్తం బకాయి* |
|---|---|---|---|---|
| 1 | FT-KCC 260203521500011 | రూ. 10,00,000 | 14.50 % p.a | రూ. 43,66,635/- |

మొత్తం బకాయి: రూ. 43,66,635/- (అక్షరాల నలభై మూడు లక్షల అరవై ఆరు వేల ఆరు వందల ముప్పై ఐదు రూపాయలు) తేది 31.01.2023 నాటికి + అంగీకరించబడిన వడ్డీ రేటు ప్రకారం ప్రతి నెలవడ్డీని కలుపు విధముగా బకాయి మొత్తము చెల్లించు తేదీ వరకు జమకూడు వడ్డీతో కలిపి మొత్తము బకాయిని చెల్లించవలెను. NPA తేది: 01.07.2015 డిమాండ్ నోటీసు తేది: 01.02.2023

సెక్యూర్డ్ ఆస్తుల వివరములు:

1. హైపోథికేషన్: ఫిష్, స్టాక్స్, ఫీడ్స్ వగైరా.
2. తూర్పుగోదావరి జిల్లా (పాత), ప్రస్తుతం కోనసీమ జిల్లా (కొత్త), అమలాపురం సబ్-రిజిస్ట్రీ, అమలాపురం రూరల్ మండలం, కామనగరువు గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 1042/1ఎ నందు ఎ. 0.40 సెంట్లులో ఉత్తరంవైపుగా ఎ. 0.13 సెంట్లు దీనిలో పశ్చిమంవైపుగా ఎ. 0.01 సెంట్లు భూమిని ఉమ్మడి దారి కొరకు విడిచిపెట్టారు. హద్దులు: తూర్పు: సిరిగిబత్తిన జగన్ మోహన్‌రావు భూమి, దక్షిణం: ఇదే ఆర్.ఎస్.నెం. లో కొనకళ్ల రాము భూమి, పడమర: 12 అ॥ వెడల్పు దారి (బోధి), ఉత్తరం: ఇదే ఆర్.ఎస్. నెం.లో చిటికిన ఏడుకొండలు భూమి. ఈ హద్దులలో ఎ. 0.12 సెంట్లు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో.

(1). సర్ఫేసీ యాక్ట్ (SARFAESI) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించినఅధికారములతో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్షన్ 13(2) ప్రకారం సదరు నోటీసు తేదీనుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తమును మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసినదిగా పైన పేర్కొనబడిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులును కోరుతూ డిమాండ్ నోటీసులను జారీచేయడమైనది. (2). సదరు చట్టం ప్రకారం బ్యాంకు వారి వద్దనున్న సమాచారం మేరకు పైన పేర్కొనబడిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారుల చిరునామాలకు బ్యాంకు వారు పోస్టల్ డిపార్ట్‌మెంట్ నుండి తిరుగు రశీదుతో రిజిష్టర్డ్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు "పంపినవారికి వెనక్కి ఇవ్వబడినది" అనే రిమార్కుతో / మీరు తిరస్కరించడం వలన బట్వాడా కాకుండా తిరిగివచ్చినది. అందువల్ల ఈ పత్రికా ప్రకటన జారీ చేయడమైనది. మీకు పంపగా తిరిగి వచ్చిన ఒరిజినల్ డిమాండ్ నోటీస్‌ను మరియు పూర్తి సమగ్రవివరములను ఈ దిగువ సంతకందారైన అధీకృత అధికారి నుండి బ్యాంక్ పనిదినములలో పొందవచ్చునని సూచించడమైనది. (3). పైన పేర్కొనబడిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు ఈ పత్రికా ప్రకటన ద్వారా మరొకసారి డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. ఈ పత్రికా ప్రకటన ప్రచురణ తేది నుండి సదరు పైన తెలిపిన ఆస్తులను తనఖా/హామీగా పెట్టి, మీరు పొందిన ఋణము మొత్తములను మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసినదిగా పైన పేర్కొనబడిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులను కోరడమైనది. (4). సదరు పైన తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు పైన తెలిపిన బకాయిని చెల్లించని యెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూరిటీ SARFAESI చట్టంలోని నిబంధనలు అమలు చేసేందుకు, చర్యలు చేపట్టుటకు సెక్యూర్డు క్రెడిటార్ అగు దిగువ సంతకందారునకు అధికారం కలదు. (5). సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) చట్టప్రకారము ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు తమ తనఖా / హామీ పెట్టిన ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు. (6). సదరు సర్ఫేసి చట్టం ప్రకారం, బ్యాంకు వారి వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన ఉదహరించిన స్థిరాస్తులను అమ్ముట ద్వారా గాని, లీజుకిచ్చుట ద్వారా గాని లేదా ఇతరములైన పద్దతుల ద్వారా గాని ఇతరులకు బదిలీ చేయుట నిషేధించబడినది. పైన పేర్కొనబడిన చట్టములోని నిబంధనలకు అంగీకరించకపోవడం / అతిక్రమించడం వంటివి చేయడం సదరు చట్టములోని సెక్షన్ 29 ప్రకారం జైలు మరియు లేదా ఫైన్ ద్వారా శిక్షింపబడు నేరముగా పరిగణింపబడునని తెలియజేయటమైనది.

తేది: 01.02.2023 , ప్రదేశం: పాలకొల్లు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

## ఘనంగా లోవ శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థాన పాలకమండలి ప్రమాణ స్వీకారం



**తుని, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం లోవ శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థాన నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. లోవ దేవస్థాన పాలక మండలి కార్యాలయంలో రాష్ట్ర మంత్రి దాడిశెట్టి రాజా ఆదేశాలతో ఈవో పెన్మత్స విశ్వనాథరాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఛైర్మెన్ గా గొర్లి అచ్చెయ్యనాయుడు,పాలకమండలి సభ్యులుగా కొప్పర్తి వినోద్ కుమార్,నడిగట్ల అనిల్ బాబు, రాచపోతుల చిట్టబ్బాయి, అన్నంరెడ్డి నూకరత్నం,సాపిరెడ్డి సత్యశ్రీనివాస్, పలివెల చిట్టిబాబు, సప్ప రామలక్ష్మి, గొంప వరలక్ష్మి,రాయవరపు సూర్యకళ, టి.త్రినాధరావు ప్రమాణ స్వీకారం చేశారు.కార్యక్రమంలో వైసిపి నాయకులు పోతుల లక్ష్మణ్, తుని మండల జడ్పిటిసి పోతల రమణ సూర్యమణి ,తుని మండల ఎంపీపీ శ్రీ బొప్పన రాము ,తుని మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినిడి బాబు ,కోటనందూరు ఎంపీపీ లగుడు శ్రీనివాస్ , లోవ కొత్తూరు సర్పంచ్ లంక కృపానందం వెంకట లక్ష్మీ తదితరులు పాల్గొని నూతన పాలక మండలికి శుభాకాంక్షలు తెలిపారు.

## పాడి పశువులకు ఆహారం పచ్చి మేత...



**అమలాపురం రూరల్ , ఫిబ్రవరి 9, (ప్రభాత వార్త):**

పాడి రైతులకు ఆర్థిక భరోసా కల్పించే పాడి పశువులకు పచ్చిమేతే పౌష్టికాహారమని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జైపాల్ అడిదెల స్పష్టం చేశారు. పశు వైద్యాధికారిణి డాక్టర్ కావ్య ఆధ్వర్యంలో అమలాపురం రూరల్ మండలం ఈదరపల్లిలో గల పశు గ్రాస క్షేత్రాలను గురువారం జైపాల్ ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు ఆర్థిక భద్రత కల్పించే పాడి పశువులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని సూచించారు. పచ్చి మేతలో అధిక పోషక విలువలు ఉంటాయని, అందువల్ల పశువులకు పచ్చిమేత అందించేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పశుగ్రాసంపై రైతులకు అవగాహన కల్పించేందుకు పశుగ్రాస క్షేత్రంలో పిల్లి పెసర, అలసంద, మొక్కజొన్న వంటి పశుగ్రాసాలను పెంచుతున్నామని జైపాల్ వివరించారు. అనంతరం ఇందుపల్లి గ్రామానికి చెందిన సాయిబాబు సమకూర్చిన 20 కొబ్బరి మొక్కలను పశుగ్రాస క్షేత్రంలో నాటారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎల్ విజయ రెడ్డి, పశు వైద్య సిబ్బంది అంబిక, శ్రీను, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహిత్య , సాంస్కృతిక అకాడమి చైర్మన్‌గా కత్తిమండ ప్రతాప్ నియామకం



**సఖినేటిపల్లి, ఫిబ్రవరి 9,ప్రభాత వార్త:**

ప్రపంచంలోని తెలుగు కవులు, కళాకారులు,రచయితల ప్రోత్సాహం కొరకు, సాహిత్య , సాంస్కృతిక విస్తరణ కొరకు ఆవిర్భవించిన ప్రపంచ తెలుగు సాహిత్య ,సాంస్కృతిక అకాడమి చైర్మన్ గా ప్రముఖ కవి , రచయిత, ప్రభుత్వ గుర్రం జాషువా కవి అవార్డు గ్రహీత శతాధిక శత కవి సమ్మేళనాల నిర్వాహకుడు డాక్టర్ కత్తిమండ ప్రతాప్ నియమితులయ్యారు .గురువారం నాడు జూమ్ వేదికగా వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్న కార్యక్రమంలో కత్తిమండ ప్రతాప్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . అమెరికా ,కువైట్ , దుబాయ్ ,మలేషియా, ఆస్ట్రేలియా దేశాలతో పాటు అనేక దేశాలలో ప్రపంచ తెలుగు సాహిత్య , సాంస్కృతిక అకాడమి విస్తరించనుంది .ఇప్పటికే ఆయా దేశాల్లో ఉన్న తెలుగు కవులు , కళాకారులతో కమిటీలు రూపొందించడం జరిగింది. అంతర్జాతీయ , జాతీయ కమిటీలతో పాటు .ఆంధ్రా ,తెలంగాణా రాష్ట్రాలతో పాటు దేశంలో అన్ని రాష్ట్రాల్లో కూడా కమిటీలు ఏర్పాటు చేయనున్నారు . ప్రపంచ తెలుగు సాహిత్య ,సాంస్కృతిక అకాడమి ద్వారా త్వరలోనే కువైట్ లో ఒక కార్యక్రమం చేయనున్నట్లు ప్రతాప్ తెలిపారు . ప్రపంచ తెలుగు సాహిత్య , సాంస్కృతిక అకాడమి చైర్మన్ గా ఎన్నిక కాబడ్డ ప్రతాప్ కు రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు , గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు , మాజీ ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావులు అభినందనలు తెలిపారు

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి

### - ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు అశ్విని



**శంఖవరం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నవరం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు నక్క అశ్విని నాగేశ్వరరావు పేర్కొన్నారు ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం దేవస్థానానికి నూతనంగా నియమించిన పాలకవర్గ సభ్యులు గురువారం ఉదయం సమావేశపు హాల్లో పదవి బాధ్యతలు చేపట్టారు వీరందరితో ప్రమాణ స్వీకారం చేయించారు స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదం అందించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ట్రస్ట్ బోర్డు సభ్యురాలు నక్క అశ్విని నాగేశ్వరరావు మాట్లాడుతూ భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఆధ్యాత్మిక భావనలు పెంపొందిస్తూ భక్తులకు దేవస్థానం తరుపున అందించాల్సిన సకల సౌకర్యాలు కల్పిస్తూ స్వామివారి కీర్తిని పెంపొందించేలా కృషి చేస్తానన్నారు స్వామివారి సేవ చేసుకునే అవకాశం లభించడం ఎంతో ఆనందంగా ఉందని తనకి అవకాశం కల్పించిన స్థానిక శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు .ప్రమాణ స్వీకారం అనంతరం శంకవరం చేరుకున్న ఆమెకు పలు గ్రామాల ప్రజలు మహిళలు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రేషన్ పంపిణీ వాహన దారునిపై సర్పంచ్ ఫిర్యాదు

**అల్లవరం, ఫిబ్రవరి 09, ప్రభాతవార్తబీ**

అల్లవరం మండలం గూడాల గ్రామంలో ఇంటింటికి రేషన్ పంపిణీ విధానం సక్రమంగా అమలు చేయడం లేదని ఆ గ్రామ సర్పంచ్ దాకారపు చిరంజీవి తహసీల్దార్ ఎన్ఎస్ఎస్ ప్రసాద్ కు గురువారం ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి రేషన్ సరుకులను పంపిణీ చేయాల్సి ఉండగా కోడూరుపాడు నుంచి రేషన్ వాహనం తమ గ్రామం తిప్పుతున్నారని,ఈ వాహన నిర్వాహకుడు పాటి సింహాచలం అనే వ్యక్తి గ్రామంలో సక్రమంగా రేషన్ ను పంపిణీ చేయడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎక్కడో ఒక చోట వాహనాన్ని పెట్టి రేషన్ కార్డు దారులను అక్కడికే రమ్మంటున్నారని, దీనిపై ప్రశ్నిస్తే మీకు ఇష్ట మొచ్చిన వారికి ఫిర్యాదు చేసుకోండని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడని తెలిపారు. సర్పంచ్ ఫిర్యాదుతో విచారణ చేసిన తహసీల్దార్ రేషన్ పంపిణీ వాహనాన్ని తాత్కాలికంగా స్వాదీనం చేసుకున్నారు

## కోనసీమ కలల రైలు నిజం చేయండి

### - సీఎంకు చైతన్య స్టూడెంట్స్ వినతి



**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త.**

కోనసిమ యువ రైల్వే సాధన సమితి ఆద్వర్యంలో శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ లో స్టూడెంట్స్ చే గురువారం పోస్ట్ కార్డు లు, ఈ సందర్బంగా సార్' సీఎం జగన్ మామయ్య గారు ' మా కోనసీమ వాసుల కలల రైల్వే ప్రాజెక్ట్ అగిపొయిందీ ' కల నిజం చేయాలని' రాష్ట్ర వాటా నిధులు ఇస్తే పనులు జరిగి కోనసీమకు రైలు వస్తుంది' ఇవ్వండి సీఎం సార్ అని' విన్నపంతో స్టూడెంట్స్ పోస్ట్ కార్డులు వ్రాసి పోస్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన కాలేజ్ ప్రిన్సిపాల్ వేగి రాంబాబు గారికి సిబ్బంది కి ధన్యవాదాలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో కోనసిమ యువ రైల్వే సాధన సమితి అధ్యక్షుడు యల్లమిల్లి ఆజాద్ నాగసుధా కొండ, జక్కం జయకృష్ణ, పాల్నాటి సురేష్, ఉపద్రష్ట వినయ్,కొత్తపల్లి వంశి,మద్దింశెట్టి ప్రసాద్,ఆకెళ్ల నారాయణ మూర్తి (బుజ్జి) తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రావులమ్మ అమ్మవారి పంట జాతర..



**అంబాజీపేట, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త**

మండలంలోని గంగలకుర్రు అగ్రహారం గ్రామ దేవత శ్రీ రావులమ్మ అమ్మవారి పంట జాతరను గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతీ ఏడాది ఫిబ్రవరి నెలలో 15 రోజులు పాటు అమ్మవారిని గ్రామంలో పూజ ఘటాలతో ఊరేగిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పంటలు బాగా పండి సిరులు కురిపించాలని అమ్మవారికి ముడుపులు, మొక్కుబడులు, చలివిడి పానకాలు చెల్లించుకున్నారు. కె. పెదపూడి గ్రామంలో వేంచేసికయున్న శ్రీ రాజరాజేశ్వరి రావులమ్మ అమ్మవారి 20 వార్షికోత్సవ ఏకాహ మహోత్సవాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## వైస్సార్సీపీతో యువత భవిష్యత్తు అందకారం : మాజీమంత్రి గొల్లపల్లి



**సఖినేటిపల్లి,ఫిబ్రవరి 9,ప్రభాత వార్త :**

వైస్సార్సీపీ పరిపాలన లో యువత భవిష్యత్తు అందకరమైపోయిందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. అంతర్వేది పాలెం గ్రామశేఖ అద్యక్షులు కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరిశీలకులుగా చిటికెల రామ్మోహనరావు తో కలిసి ఆయన పాల్గొని ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ఈ సందర్భంగా జరిగిన రచ్చబండ కార్యక్రమంలో గొల్లపల్లి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రచారంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్రతీ సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ను రిలీజ్ చేస్తామని, ఖాళీగా ఉన్న బాక్ లాక్ పోస్టులకు వెంటనే భర్తీ చేస్తామని నిరుద్యోగ యువతకు సుష్ట వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించారని అన్నారు.జగన్ ప్రభుత్వ పాలనలో ఒక పరిశ్రమ కూడ రాష్ట్రానికి తీసుకురాలేకపోయారన్నారు.అమ్మ ఒడి ఒక బిడ్డకు ఇచ్చి మరో బిడ్డకు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం వివక్షత చూపిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మంగెన భూదేవి, ముప్పర్తి నాని, తాడి సత్యనారాయణ, అంతర్వేదిపాలెం పుల్లయ్య, వీరా కర్ణుడు, అల్లూరి నారాయణ రాజు, మంగళంపల్లి బుల్లి బాబులు, చెల్లింగి సత్యనారాయణ, సర్పంచ్ ముప్పర్తి అలివేలు గంగాత్రివేణి, బందెల పద్మ, మోకా పార్వతి, కడలి పద్మావతి, చెల్లింగి సీతామహాలక్ష్మి, చాగంటి స్వామి, పిండి సత్యనారాయణ, జిల్లెళ్ల బాబుప్రసాద్,గోణిపాటి రాజు, తదితరులు పాల్గొన్నారు.



## పెద్దాపురం అంబటి ఆయిల్స్‌లో ఘోర ప్రమాదం

అవివాహితుడు కాగా కుర్ర రామారావు 8 మంది పిల్లలు ఉన్నట్లు బోరున వినిపిస్తూ బంధువులు తెలిపారు మృతుని భార్య ఏడవ నెల గర్భవతి కావడం విచారకరం. ఈ సంఘటనతో ఈ ప్రాంతమంతా సంచలనంగా మారింది.కాగా సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ ఎం రవీంద్రనాథ్ బాబు అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్ డిఎస్పి సుంకర మురళీమోహన్ పెద్దాపురం ఆర్డిఓ డిఎం అండ్ హెచ్ ఓ శాంతి ప్రభ సందర్శించారు. ఇంకా సీఐలు అబ్దుల్ నబి ప్రతిపాడు సిఐ శోభన్ బాబు పెద్దాపురం ఎస్ఐ వెలుగుల సురేష్ బాబు సునీత తదితరులు ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలి..

### - ఎమ్మెల్యే కొండేటి



**అంబాజీపేట, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త**

ప్రభుత్వ మానస పుత్రిక నవరత్నాల పథకాలు ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. గడపగడపకు-మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మాచవరం పంచాయతీ పరిధిలో ఆరవరోజు కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందరి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ. పార్టీలకు, కులాలకు, మతాలకు, వర్గాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న తీరును ప్రజలంతా గుర్తించాలని కోరారు. చిన్నపాటి వర్షానికి నీరు నిల్వ ఉండిపోవడం, వాడకం నీరు బయటకు వెళ్లేందుకు డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నాగాబత్తుల వారికాలనీ వాసులు ఎమ్మెల్యేను కోరారు. దీనిపై ఎమ్మెల్యే చిట్టిబాబు స్పందించి మురుగునీరు బయటకు వెళ్లేందుకు డ్రైనేజీలను నిర్మించనున్నామన్నారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పిటిసి సభ్యురాలు బూదిద వరలక్ష్మి, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, ఏఎంసీ చైర్మన్ వేటుకూరి వెంకటరాజు, వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, సొసైటీ అధ్యక్షులు కొర్లపాటి కోటబాబు, వైఎస్సార్సీపీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు, అప్పన శ్రీను,సూదా బత్తుల రాము,మైలా ఆనందరావు, కుసుమ శ్రీను, కోట సత్తిబాబు, మట్టపర్తి బాలాజీ,చింతపల్లి వెంకటేశ్వరరావు, అంబటి శ్రీను, వాకపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ రోడ్లకు సాంకేతిక పరిష్కారం..!

(మొదటి పేజీ నుంచి)

సేకరించారు. ఇవి జేఎన్‌టీయూకేలో అనాలసిస్ చేసిన తరువాత వచ్చిన రిపోర్టులను ప్రభుత్వానికి పంపనున్నారు.

**పీడీఆర్ టెక్నాలజీ అంటే..**

గ్రామాల్లో ఇంతవరకు బీటీ రోడ్లు లేదా సీసీ రోడ్లు మనకు పరిచయం.. తాజాగా ప్రభుత్వం ప్రతిపాదించిన పీడీఆర్(ఫుల్ డెప్త్ రిక్లేమేషన్) విధానం రోడ్ల నిర్మాణంలో నూతన సాంకేతిక పరిజ్ఞానంగా అధికారులు చెబుతున్నారు. ఈ విధానంలో రోడ్డు నిర్మాణ ముఖ్య పరికరాలు మలేషియా నుంచి వస్తాయి. నిర్దేశించిన రోడ్డులో పది అంగుళాల నుంచి అడుగున్నర వరకు ఆయా రోడ్డు గత నిర్మాణ పరిస్థితిని బట్టి మెషనరీ పూర్తి లోతుల్లోకి తొలిచివేస్తుంది.. తొలిచిన రోడ్డు మెటీరియల్ మిషనరీ ట్రక్‌లోకి వెళ్లి అక్కడ మళ్లీ కెమికల్, సిమెంట్ మిక్స్ అయ్యి ఆపై వెనుక సాలిడ్ మెటీరియల్‌గా మారి తొలిచిన రోడ్డుగోతిలోనే పూడ్చుతుంది.. వెంటనే వెనక మరో మిషనరీ రోలింగ్ చేయడం ద్వారా అత్యంత వేగంగా రోడ్డు నిర్మాణం పూర్తవుతుంది. ఇంతవరకు పొరలుగా రోడ్డు పైన వేసే పరిస్థితి నుంచి మొత్తం లోతుల్లోకి వెళ్లి రోడ్డు నిర్మాణం జరుగుతుంది. దీంతో రోడ్డు సుదీర్ఘకాలం చెక్కు చెదరకుండా ఉండేందుకు ఈ సాంకేతికత ఉపయోగపడుతుందని అధికారులు చెబుతున్నారు.

**భారీ వాహనాలను తట్టుకునే విధంగా..**

పెరిగిన అవసరాలను బట్టి రవాణా విధానాలు భారీ మార్పులు చోటుచేసుకున్నాయి..గతంలో మెటీరియల్ రవాణా విషయంలో రెండు యూనిట్లు వాహనాలే ఉండేయి. అయితే ఇప్పుడు వాటి స్థానంలో అయిదు, ఆరు యూనిట్లు వరకు మార్పులు చోటుచేసుకున్నాయి. గ్రామీణ రోడ్లు వీటిని తట్టుకునేందుకు చాలా వరకు ఈ రోడ్లు దోహదపడతాయి.

### తక్కువ సమయంలో నిర్మాణం పూర్తి..



ఎఫ్‌డీఆర్ టెక్నాలజీతో అతితక్కువ సమయంలో రోడ్డునిర్మాణం పూర్తిచేయగలం. సాంప్రదాయ పద్ధతిలో రోడ్డు నిర్మించేందుకు రెండు నుంచి మూడు నెలలు సమయం పట్టేది. అయితే ఈ విధానంలో పది రోజుల్లో కంప్లీట్ అవుతుంది.. వెంటనే రాకపోకలు సాగించవచ్చు.. ఉన్న రోడ్డు మరింత బలోపేతం అవుతుంది.. నియోజకవర్గానికి పది కిలోమీటర్లు ప్రతిపాదించారు..

**- అన్యం రాంబాబు, డీఈఈ, పీఆర్ ప్రాజెక్ట్స్, అమలాపురం**

## పట్టా భూముల్లో మట్టి తవ్వకాలు అరికట్టాలి

### - జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్



**కొత్తపేట ఫిబ్రవరి09 ప్రభాతవార్త :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం జొన్నాడ .చొప్పెల్ల. గ్రామాలలో ప్రభుత్వం ఎస్సీ వర్గానికి ఇచ్చిన పట్టా భూముల్లో నేడు అధికార పార్టీ దళారీలు మట్టి మాఫియా చేసి అమ్ముకోవడంపై ఈరోజు కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి వారికి వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలమూరు మండలంలో జొన్నాడ .చొప్పెల్ల. లంక గ్రామాలలో అధికార పార్టీకి చెందిన నాయకులు అండదండలతో లారీలతో ట్రాక్టర్లతో మట్టి తరలించుకోవడం పట్ల ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టా భూములు పంట పండించుకోవడానికి తప్ప అక్రమ మట్టి తవ్వకాలకు కాదని సుమారు ఐదు నుంచి పది అడుగులు మేర మట్టి తవ్వకాలు చేయడం పట్ల డివిజనల్ అధికారి వెంటనే స్పందించి అక్రమ తవ్వకాలు అరికట్టాలని డిమాండ్ చేశారు. వాలంటరీ వ్యవస్థ పై మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడానికి వాలంటీర్లతో పాటు పార్టీ నాయకులను తీసుకువెళ్లడం మండల అభివృద్ధి అధికారులు ఆ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల అసహనం వ్యక్తం చేశారు పార్టీ కార్యక్రమాలకి వాలంటీర్లు ప్రభుత్వ అధికారులు ఏమిటని ప్రశ్నించారు ఆవిడి గ్రామంలో జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో కొన్న భూములు ఆనుకొని అక్రమ రొయ్యల చెరువు త్రవ్వకాలు చేస్తుంటే దానికి అధికారులు వత్తాసు పలకడం పట్ల శ్రీనివాస్ అసహనం వ్యక్తం చేశారు ప్రభుత్వం చేస్తున్న పనికి కార్యకర్తలు నాయకులు పక్కనే చెరువుల తవ్వితే రేపు ఇల్లు కట్టుకునేటప్పుడు వారు ఇ క్కడ ఎలా నివాసముంటారనే సంగతి ప్రభుత్వ అధికారులకు తెలియకుండానే పర్మిషన్లు ఇస్తున్నారా అని ప్రశ్నించారు అలాగే లారీ మట్టి ?10000నుండి ?12000 రూపాయలు అమ్మకాలు జరుగుతున్నాయని మట్టి మాఫియాల గురించి పోరాటం తప్ప బట్టి యజమాలతో కాదన వారికి మేము వ్యతిరేకం కాదని మట్టిని ఎవరు తయారు చేయలేరని ఉన్న మట్టిని దళారుల చేతిలో అధిక ధరలకు కోనుక్కునే పరిస్థితి నుండి స్థానికబట్టి యజమానులకు లారీ మట్టి?5000లకే దక్కాలని ఈ పోరాటమని ఇప్పటికైనా అధికారులు స్పందించి అడ్డు కోనకపోతే మాపార్టీ నాయకులతో చర్చించి పోరాటం ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు .కార్యక్రమంలో ఆలమూరు గ్రామానికి చెందిన పలువురు సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం

**ముమ్మిడివరం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

ముమ్మిడివరం మండలం కర్రి వాని రేవు అగ్నికుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో 20 లక్షలతో నిర్మించిన శ్రీ విజయ దుర్గమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం విగ్రహ ప్రతిష్ట మహోత్స వాలు గురువారం నుండి ప్రారంభమయ్యే కాళ్ళకూరి కామేశ్వర శర్మ మంత్రోచ్చారణ వాస్తు పూజ క్షీరాభిషేకం నవగ్రహ హెూమం బండి పూజా కార్యక్రమాలు నిర్వహించారు పోలా బత్తుల వీర వెంకట సత్యనారాయణ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు శుక్రవారం ఆలయ విగ్రహ ప్రతిష్ట పూర్ణాహుతి పంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనుమాస్పదంగా వ్యక్తి మృతదేహం

**అల్లవరం, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:**

రొయ్యల చెరువుల వద్ద అనుమానాస్పదంగా ఓ వ్యక్తి మృతదేహం కలకలం రేపింది.. అల్లవరం మండలం కొమరగిరిపట్నం శివారు అడవిపత్ర వద్ద 55 ఏళ్ల గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మరణించాడు. పోలీసుల కథనం ప్రకారం కొమరగిరిపట్నం శివారు సామంతకుర్రు వెళ్ళే రోడ్డు లో రొయ్యల చెరువులు వద్ద సుమారు 55 ఏళ్ళ వయస్సు ఉన్న వ్యక్తి మృత దేహం ఉందన్న సమాచారం తో ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించామని, వంటిపై గళ్ల లుంగీ, గళ్ల చొక్కా ధరించి ఉన్నాడని, వంటిపై గాయాలు లేవన్నారు. వీఆర్వో



పెనుమాల వేంకటేశ్వర రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. చనిపోయి మూడు రోజులు అయినట్లు భావిస్తున్నట్లు తెలిపారు. అమలాపురం రూరల్ సీఐ పి. వీరబాబు ఆధ్వర్యంలో అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్సై జంగా సత్యనారాయణ తెలిపారు.

## నేడు డిసిసి అధ్యక్షుడుగా కామన ప్రమాణ స్వీకారం

### - హాజరు కానున్న పిసిసి అధ్యక్షుడు గిడుగు

**అమలాపురం, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పాదయాత్ర కు కొనసాగింపుగా చేయి చేయి కలుపుదాం రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుద్దాం కార్యక్రమాన్ని అమలాపురంలో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అమలాపురం వింటేజ్ గ్రాండ్ నందు పట్టణ కాంగె)స్ అధ్యక్షులు వంటెద్దు బాబి అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ఈమేరకు తీర్మానించారు.అదేవిదంగా జిల్లా కాంగె)స్ అధ్యక్షులు కామన ప)బాకరరావు నూతన పదవీ బాధ్యతలు స్వీకరణ కార్యక్రమం ఘనంగా జరిపేందుకు సమావేసంలో కాంగె)స్ నాయకులు తీర్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు హాజరు అవుతారని నాయకులు తెలిపారు. అమలాపురం గడియార స్తంబం సెంటర్ నుండి మద్యానం 1గంటకు పాదయాత్ర గా బయలు దేరి అమలాపురం పె)స్ క్లబ్ నందు జరుగు సమావేశంలో జిల్లా అధ్యక్షులు కామన ప)బాకరావు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని ఈ కార్యక్రమానికి జిల్లా నలు మూలలనుండి



కాంగె)స్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్య లో హాజరుకావాలని పార్టీ నాయకులు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు జంగా గౌతమ్, సుంకర పద్మశ),జిల్లా కోఆర్డినేటర్లు నులుకుర్తి వెంకటేశ్వరావు,అంకం సీతారామ్ పాల్గొంటారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగె)స్ అధికార ప)తినిది ముషిణి రామకృష్ణారావు,పిసిసి డిలిగేట్ మాచవరపు శివన్నారాయణ, జిల్లా యూత్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గంటి ప్రవీణ్ కుమార్, మండల అధ్యక్షులు కుడుపూడి శీ)నివాస్,యార్లగడ్డ రవీంద్ర, డాక్టర్ దేవరపల్లి రాజేంద్ర బాబు,పేరి శర్మ, సుభ)మణ్యం, ఆరీఫ్, మహ్మద్ షకీలా, రెడ్డి బాబు, సుగ్గు ప)సాద్,మెల్లేటి వెంకటేశ్వరావు, ఈతకోట సోమ రాజు ,మేడిశెట్టి సురేష్, ముషిణి లక్ష్మణ్, దొమ్మేటి వెంకట్ ,వస్కా బాబు తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# పర్యావరణ, మహిళా సాధికారతకు..

చిన్నప్పుడే గుండెకు శస్త్రచికిత్స.. ఆ తర్వాత క్యాన్సర్‌పై పోరాటం, భర్త మరణం.. ఇలా జీవితం విసిరిన ప్రతి సవాల్‌నీ నవ్వుతూ స్వీకరించారామె. మనం బతుకుతూ, మరో పదిమందికి చేయూతవ్వడంలోనే సంతృప్తి అనే ఆవిడ.. జీరోవేస్ట్ పద్ధతిలో జీవనం సాగిస్తూ పర్యావరణ పరిరక్షణకూ, మహిళా సాధికారతకూ దారి చూపిస్తున్నారు. ఆమే ఇండౌర్‌కి చెందిన పద్మశ్రీ గ్రహీత 'జనక్ పాల్తా మెక్ గాల్లిగాన్. ఆమె స్ఫూర్తిదాయక ప్రయాణమిది.



పంజాబీ కుటుంబంలో పుట్టి పెరిగిన జనక్ పాల్తా మెక్‌గిల్లిగాన్ బాల్యమంతా చండీగఢ్‌లో సాగింది. పదిహేడేళ్ల వయసులో గుండె జబ్బు బారిన పడ్డారామె. ఆంగ్ల సాహిత్యంలో పిజి, పొలిటికల్ సైన్స్‌లో ఎంఫిల్, పిహెచ్‌డి చేశారు. సితార్‌లో సంగీత విశారద్ పట్టా అందుకున్నారు. చదువుకుంటూ, ఆ తర్వాత కూడా పిఎస్ ఆఫీస్, చండీగఢ్ హైకోర్టు, గ్రామీణ పారిశ్రామిక అభివృద్ధి కేంద్రాల్లో పనిచేశారు. ఆ సమయంలోనే ఐరిష్ దేశానికి చెందిన జేమ్స్ మెక్‌గిల్లగాన్‌తో ఏర్పడిన పరిచయం కాస్తా ప్రేమగా మారి పెళ్లి చేసుకున్నారు. జీవితమంటే మనం బతకడమే కాదు పదిమందికీ దారి చూపించాలి అనే మనస్తత్వం కలిగిన ఈ జంట మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై పనిచేయాలనుకున్నారు. ఆ దిశగా 'బర్లీ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ విమెన్' ఏర్పాటుతో మొదటి అడుగు వేశారు. చదువుకి దూరమైన గ్రామీణ, గిరిజన మహిళలకు నైపుణ్యాల శిక్షణ, ఉపాధి కల్పన దిశగా పనిచేస్తుంది ఈ సంస్థ.



బర్లీ అనేది మధ్యప్రదేశ్ భిలాలా అనే గిరిజన తెగలో సాధారణంగా వినిపించే స్త్రీ పేరు.

**ఆహ్వానంతో...** 1992లో పాల్తాకు రియో డిజనీరోలో జరిగిన మొట్ట మొదటి ఎర్త్ సమ్మిట్‌కు ఆహ్వానం అందింది. అక్కడే ఆమె ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యావరణ సమస్యలను తెలుసుకున్నారు. ఆ రోజే పుడమికి హాని చేసే పనులు చేయకూడదని నిర్ణయించుకున్నారు. ఆ మార్పు తన ఇంటి నుంచే మొదలు పెట్టాలనుకున్నారు. ఇండౌర్‌లో జిమ్మి 'మెక్‌గిల్లిగాన్ సెంటర్ ఫర్ సబ్‌స్టాన్షియల్ డెవలప్‌మెంట్' సంస్థను స్థాపించారు. ఆమె సారథ్యంలో వెయ్యి గ్రామాల్లోని లక్షా యాభై వేలకు పైగా యువతకు ఆరువేలకు పైగా గ్రామీణ, గిరిజన మహిళలకు సౌరశక్తిని ఉపయోగించి వంటచేయటంలో శిక్షణనిచ్చారు. స్థానికుల కష్టసుఖాలను పంచుకునే జనక్‌ని 'దీదీ' అని అక్కడి వారంతా ఆప్యాయంగా పిలుచుకుంటారు.

**మహిళలకు చేయూతగా...** చిన్నప్పుడే గుండె సంబంధిత సమస్య నుంచి గటెక్కిన ఆమె 2007లో క్యాన్సర్ బారిన పడ్డారు. తన జీవనశైలిని ఆహ్లాదంగా మార్చుకొనేందుకు తన సంస్థనీ. నివాసాన్ని సనావాడియాకు తరలించి అక్కడ జీరోవేస్ట్ విధానంలో భవన నిర్మాణం పూర్తి చేశారు. సోలార్, విండ్ పవర్ స్టేషన్ల నిర్మాణంతో తన ఇంటికి కావలసిన విద్యుత్‌ను సమకూర్చుకోవడమే కాదు..మరో యాభై ఇళ్లల్లో దీపాలు వెలిగించారు. సోలార్ దీపాలూ, కుక్కర్ల వినియోగాన్ని స్థానిక మహిళలకు నేర్పించడం ద్వారా 20-30 మైళ్ల దూరం వంట చెరకు కోసం నడిచి వెళ్లే పని తప్పించారు. ఈ లోగా జరిగిన ఓ ప్రమాదంలో తాను గాయాలపాలయ్యారు. భర్త జిమ్మీని దూరం చేసుకున్నారు. ప్రస్తుతం జనక్‌కి 74 ఏళ్లు. ఆవిడ సామాజిక సేవను గుర్తించిన భారతప్రభుత్వం 2015లో పద్మశ్రీతో గౌరవించింది. ప్రకృతికి హాని చేయకుండా తాను జీవించడమే కాకుండా ఇతరులకూ అందులో శిక్షణనిస్తున్న జనక్ జీవితం నిజంగా స్ఫూర్తిదాయకమే కదా! ❑

# బాబోయ్ బస్సు ప్రయాణం !

**బస్టాండ్‌లో స్వాతి** బస్‌కోసం ఎదురుచూస్తోంది. అప్పటికే చాలాసేపటి నుంచి బస్ వచ్చినట్లుగా లేదు. చాలామంది ప్రయాణికులు పోగై ఉన్నారు. ఇంతలో ఒక బస్ వచ్చింది. అప్పటికే బస్ పూర్తిగా నిండిపోయింది. అందుకే డ్రైవర్ బస్టాప్‌లో కాకుండా ముందుకు దూసుకెళ్లి ఆపాడు. స్వాతి ఒక్కసారిగా హుసేన్‌బోల్ట్‌ను గుర్తుచేసుకుని పరుగులు తీస్తూ బస్‌ను క్యాచ్ చేసింది. అసలు యుద్ధం అప్పుడే మొదలైంది. సీనియర్ సిటిజన్ సీటు కోసం ఒకామె ఒక టీనేజ్ అమ్మాయితో పోట్లాడుతోంది. మగవారు వస్తే లేస్తారు, ఆడవారు వస్తే లేవరు, అంటే ఆడవాళ్లలో సీనియర్ సిటిజన్స్ ఉండరా? కాస్త గట్టిగా అడిగేసరికి ఆమె లేచి సీటిచ్చింది. కాలేజీ అమ్మాయిలు కొందరు తమ బ్యాగులన్నీ కూర్చున్నవారి ఒడిలో పడేసారు. చేతిలో సెల్‌ఫోన్ల ప్రపంచంలో మునిగిపోయారు. వారి బరువు నంతా పక్కవారిపై వేసేసి, చాటింగ్‌లో బిజీబిజీగా అయిపోయారు. కండెక్టర్ 'టిక్కెట్...టిక్కెట్' అంటున్నా.. బస్ పాస్ ఉందా? లేక టిక్కెట్టా ఏమీ చెప్పడం లేదు. చిరాకొచ్చిన కండెక్టర్ 'అమ్మా ఆ సెల్‌ఫోన్లు తర్వాత ముందు టిక్కెట్టా? పాసా? చెప్పండి లేదంటే బస్ దిగండి' అన్నాడు. 'పాస్...పాసే అంకుల్' అంటూ అమ్మాయిల కేకలు. పుట్‌బోర్డుపై నిలబడ్డ ఒకమ్మాయి సెల్‌ఫోన్లో మాట్లాతూనే ఉంది. కోపమొచ్చిన డ్రైవర్ బస్‌ను ఆపేసి, 'నువ్వు ముందు ఆ సెల్‌ఫోన్ బ్యాగులైనా పెట్టు, లేదంటే మాట్లాడిన తర్వాతే బస్ ఎక్కు' అంటూ కోప్పడ్డాడు. స్వాతి వీటన్నిటిని గమనిస్తూనే ఉంది. ఎప్పుడూ మామూలుగా జరిగే విషయాలే ఇవి అనుకుని, మౌనంగా నిలబడి బయట చూస్తోంది. కాళ్లు నొప్పితో లాగుతున్నాయి. నిలబడే ఓపిక లేకపోయినా తప్పదని నిలబడింది. ఒక ముసలావిడ సీటులేక దారిలోనే కింద కూర్చుంది. మరొక లావుపాటి మహిళ కూడా కింద కూర్చుంది. బాగా లావుగా ఉంది. కాళ్లుచాపుకుని ఉంది. స్వాతికి ఎందుకో మనసు బాధగా అనిపించి, సీట్లో ఉన్న ఒక టీనేజ్ అమ్మాయిని 'కాస్త ఈ పెద్దావిడకు సీట్ ఇవ్వండి, చూడండి కింద కూర్చుంది' అంది.



అందుకు ఆ అమ్మాయి 'నేను చాలాదూరం వెళ్లాలి, ఇవ్వలేనని' నిక్కచ్చిగా చెప్పింది. ఎవరూ ఎవరిని గమనించే పరిస్థితి లేదు. సెల్‌ఫోన్లు వచ్చాక నిజంగా మానవత్వం పలుచబడిపోతున్నదని అనుకుంది స్వాతి. బస్టాపులో మాత్రం మగవారే ఇంట్లో పనులన్నీ చేసేసి వస్తారు అనేలా ఉన్న రెండు,మూడు బెంచీలను వారే స్వాధీనం చేసుకుని కూర్చుంటారు. ఇక బస్సు ఎక్కిన తర్వాత నిలబడడం తప్ప కూర్చోవడం అరుదుగా జరుగుతుంది. మీకంటే నేనేమీ తీసిపోను అని డ్రైవర్ కూడా ఫోన్‌లో మాట్లాడూ డ్రైవింగ్ చేస్తున్నాడు. మధ్యమధ్యలో జేబులో పెట్టుకుంటున్నాడు. ఇంతలో ఒకమ్మాయి తన స్టాప్ వచ్చిందని అందరిని తోసుకుంటూ ముందుకు వెళ్లింది.



'నా చున్నీ..నా చున్నీ' అంటూ అరుస్తుంది. జనాల్లో ఆమె చున్నీ ఇరుక్కునిపోయి లాగుతున్నా రావడం లేదు. మరొక అమ్మాయి 'అబ్బా! నా జుట్టు' అంటూ కేకలు వేసింది. 'ఈ బస్సులో వచ్చేదానికంటే నడచుకుంటూ వెళ్లడం ఉత్తమం' అంటూ ఓ మధ్యవయసు మహిళ గొణుగుతోంది. 'నా బ్యాగులో ఉన్న పర్సు పోయిందని' ఓ మహిళ ఏడుస్తోంది. అందులో డబ్బులతోపాటు విలువైన బ్యాంకు, ఇతర గుర్తింపు కార్డులున్నాయని అరుస్తూ నే ఉంది. 'ఏంటి కండెక్టర్ మీకంతా తమాషాగా ఉందా? మీ సార్‌కి చెప్పి నాలుగు బస్సులు వేయిస్తే మీ సొమ్మేమి పోతుంది. చూడండి రోజూ ఇలాగ ఇబ్బందులు పడుతూ ప్రయాణించాలా? వారికేం ఏసీ కార్లో తిరుగు తారు. మా బాధలు వారికి అర్థం కావు, మీరైనా చెప్పాలికదా' ఉగ్రరూపంతో స్పీచ్ ఇచ్చింది. 'ఇక పండుగలొస్తే ఊర్లోకి ఈ బస్సులనే పంపిస్తారు. మాకెమో తక్కువ జేస్తారు, ఇదిగో ఇలా నరకం చూపిస్తారు, అధికారులు నిద్రపోతున్నారా? మా బాధలు వారికి పట్టవా?' అని ఒక అమ్మాయి ఆవేదన, ఆక్రోశంతో ఊగిపోయింది. 'అమ్మా! మేం ఏం చెప్పినా వారు నమ్మరు, మీరే డిపోకు వచ్చి, మీ బాధల్ని చెప్పుకోండి' కండెక్టర్ వివరణ ఇస్తున్నాడు. 'ఉద్యోగం చేయడం ఒక పోరాటం అయితే, ఈ బస్సులలో ప్రయాణం చేయడం మరో యుద్ధం' అని స్వాతి వారి మాటలకు మద్దతుగా చెప్పింది. 'ఏంది అమ్మా ఇందాకటి నుంచి చూస్తున్నాను, ఆ ఫోన్ మౌకంలో పడి, నామీదే పడుతున్నావ్! మాయదారి ఫోన్లు, కాస్త కూడా మెదడు పనిచేయదు' కాస్త కటువుగానే మాట్లాడింది ఓ పల్లెటూరి మహిళ. బస్సు డ్రైవర్లు కూడా మేం ఏమీ తీసిపోం అని బస్టాపుల్లో క్షణాలు మాత్రమే బస్సులను ఆపేస్తారు. దిగమని కేకలు వేస్తుంటారు. కొందరైతే ప్రయాణికులను కసురుకుంటూ తమ కోపతాపాలను ప్రదర్శిస్తుంటారు. వారూ ప్రయాణీకుల ప్రవర్తనా విధానాలను చూసి, విసుగు తో డ్యూటీలు చేస్తున్నట్లు ఉందని, మహిళా బస్సుల సంఖ్యను పెంచితే బాగుంటుందని స్వాతి అనుకుంది. పెరిగిన పెట్రోలు, డీజల్ ధరలతో సొంత వాహనంలో కంటే పబ్లిక్ బస్సుల్లోనే ప్రయాణం సుఖమైనదని చాలా మంది అనుకుంటున్నందువల్లే బస్సులకు డిమాండ్ పెరిగిం ది. ఇలా ఆలోచిస్తుండగానే తన బస్టాప్ వచ్చేసింది. హమ్మయ్య! అంటూనే ఇంటివైపు అడుగులేసింది స్వాతి. ❑

# కందతో ప్రయోజనం

**కందా, బచ్చలి.. కందకూర.. ఇలా రుచిలో అద్భుతంగా ఉండే ఈ కూర, పోషకాల్లోనూ అద్భుతమే తెలుసా?**

- కొవ్వు తక్కువగా ఉండి.. చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించే ఈ ఆహారంలో ఒమెగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలు ఉంటాయి.
- యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఈ ఆహారం చర్మం ముడతలు పడకుండా కాపాడుతుంది.



- దీనిలో పెద్దమొత్తంలో ఉండే పీచు శరీరంలోని వ్యర్థాలని బయటకు నెట్టేసి కాలేయాన్ని కాపాడుతుంది. పొట్టలో నులిపురుగులు వంటివి లేకుండా చేస్తుంది.
- కంద సహజసిద్ధమైన ప్రొబయాటిక్ ఆహారం. జీర్ణక్రియకు అవసరమైన మంచి బ్యాక్టీరియాని బతికించి జీర్ణశక్తి పెంచుతుంది.
- మధుమేహంతో బాధపడేవారిలో.. ఈ ఆహారం ఒక్కసారిగా చక్కెర స్థాయిలు పెరగకుండా చూస్తుంది.
- సహజసిద్ధమైన పెయిన్‌కిల్లర్‌గా పనిచేసే కందని చర్మరోగాలున్నవారు తినకపోవడమే మంచిది. రుచి ఎంత బాగున్నా ఎక్కువగా తినకపోవడమే మేలు. ❑

# రేగుతో అందం.. ఆరోగ్యం

ఔషధ గుణాలు పుష్క లంగా ఉండే రేగుపండు లోని ఎ,సి విటమిన్లు సహా పొటాషియం శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. రేగుపండు రుచికే కాదు, అందం.. ఆరోగ్యాన్ని అందించడంలోనూ ముందుంటుంది.



శరీరానికి కావాల్సిన పోషకాలు ఈ పండులో పుష్కలంగా ఉంటాయి. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులను పెంచి హృద్రోగాలను దరికి చేరనివ్వకుండా ఇది కాపాడుతుంది. మెనోపాజ్‌లోకి అడుగుపెట్టేటప్పుడు డి విటమిన్ తగ్గి ఎదురయ్యే కండరాల సమస్యలకు రేగుపండుతో చెక్ పెట్టోచ్చు. నెలసరిలో అధికస్రావాన్ని ఈ పండు తీసుకోవడం ద్వారా తగ్గించొచ్చు. రక్తహీనత సమస్యనూ.. దూరం చేస్తుంది. ఆర్థరైటిస్ ఉన్నవారు ఈ పండ్లను తీసుకొంటే, వీటిలోకి కాల్షియం ఫాస్పరస్ ఎముకలను దృఢంగా ఉంచి సమస్యకు దూరంగా ఉంచుతాయి. కీళ్లకు సంబంధించిన పలురకాల అనారోగ్యాలకు ఈ పండు ఔషధంలా పని చేస్తుంది. గర్భిణీలకెదురయ్యే వికారం, వాంతులు వటి సమస్యలకు ఇది ఉపశమనాన్నిస్తుంది.

**అందానికి...** రక్తాన్ని శుద్ధి చేసే గుణాలు రేగుపండ్లలో ఉండటంతో చర్మ ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. దీంతో ముఖచర్మం మెరుపులీను తుంది. ముఖంపై గీతలు, ముడతలను రానివ్వకుండా చర్మాన్ని మృదువుగా ఉంచుతాయివి. ముందప్తు వృద్ధాప్యఛాయలను దరికి చేరనీయవు. వీటిలోని పోషకాలు శిరోజాలను రాలకుండా పరిరక్షిస్తాయి. వీటిని సీజన్‌లో తీసుకొంటే, ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవచ్చు. కొవ్వు, కెలోరీలు తక్కువగా ఉండే ఈ పండ్లను తీసుకోవడంవల్ల అధికబరువు సమస్య దరి చేరదు. అలాగే రక్తంలో గ్లూటానిక్ ఆమ్లాన్ని విడుదలయ్యేలా చేసి మెదడును చురుకుగా పనిచేసేలా చేస్తాయి. రక్తప్రసరణ సజావుగా జరిగి ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు దరిచేరవు. నిద్రలేమికి దూరంగా ఉండొచ్చు. కాలేయానికి సంబంధించిన సమస్యలకూ.. దూరంగా ఉండొచ్చు. వీటి లోని పీచు జీర్ణాశయం పనితీరును మెరుగుపరిచి అజీర్తిని తగ్గిస్తుంది. ❑

# అందానికి ఆవిరి మంత్రం !

ముఖం అందంగా కనిపించాలని ఎవరికి ఉండదు. ఇందుకోసం మనకు తెలిసిన అన్ని బ్యూటీ టెక్నిక్‌లూ పాటించేస్తాం. వాటన్నింటినీ పక్కన ఉంచి ఈసారి ఆవిరి పట్టి చూడండి. కచ్చితంగా మీ మోము మెరిసిపోతుంది.



- చర్మం లోపలి పొరల్లో పేరుకున్న దుమ్మూ, ధూళీ, ఇతర మలినాలను శుభ్రపరచడానికి ఆవిరి ఉపయోగ పడుతుంది. సాధారణంగా బ్లాక్‌హెడ్స్, వైట్‌హెడ్స్‌ని తీయాలంటే నొప్పి తప్పదు. కానీ ఆవిరి పడితే.. వాటిని సులువుగా తీసేయొచ్చు. మృతకణాలు బయటికి వచ్చేస్తాయి. ఫలితంగా మొటిమలు తగ్గుతాయి.
- ఆవిరి చర్మానికి తేమనందిస్తుంది. అలాగని ఎక్కువ సేపు పెడితే.. నూనె స్రవించే సహజ గ్రంథులు పొడి బారిపోతాయి. అని ముడతలకు దారి తీయొచ్చు.
- మోము సహజ మెరుపుతో కనిపించాలంటే.. ఆవిరి పట్టాలి. ఇది రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. ఫలితంగా కొలాజెన్, ఎలాస్టిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దాంతో చర్మం యౌవనంగా కనిపిస్తుంది. ❑

## చెలి చిట్కా




అరకప్పు వెనిగర్‌కు నీళ్ల కలపండి. ఈ నీటిలో ముంచి వస్త్రంతో ఫ్రిజ్‌ను శుభ్రపరచండి. పదార్థాల తాలూకు దుర్వాసనతో పాటు మరకలూ పోతాయి. ❑

# జుట్టు బలానికి ..

**జుట్టుకి బలం చేకూరుస్తూ, మెరిపించే సుగుణాలు గుడ్డులో పుష్కలంగా ఉన్నాయి. మరి దీన్ని ఎలా ఉపయోగించాలో తెలుసా !**



- మూడు గుడ్లను పచ్చసొనతో సహా తీసుకుని నిమ్మరసం వేసి గిలకొట్టండి. దీన్ని తలకు రాసుకుని ఇరవై నిమిషాలయ్యాక కడిగేస్తే సరి. ఇది జుట్టుని బలంగా మారుస్తుంది. చుండ్రునూ తగ్గిస్తుంది.
- ఓ గుడ్డు కొట్టి దాంట్లో టేబుల్ స్పూన్ ఆవనూనె, రెండు చెంచాల కలబంద గుజ్జు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకి రాసి, గంటయ్యాక తల స్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే జుట్టు రాలడం తగ్గుతుంది. మృదువుగా, నిగారింపుతో కనిపిస్తుంది.
- పచ్చసొనలో కొంచెం కొబ్బరినూనె, తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు పట్టించి మర్దనా చేయండి. తరువాత చల్లని నీటితో కడిగేయండి. ఇలా చేస్తే జుట్టు బలంగా, మృదువుగా మారుతుంది. అలాగే జుట్టు చిట్లిపోయే సమస్య దూరమవుతుంది. ❑



# కారే రాజుల్

కారేరాజుల్ రాజ్యముల్‌గల్గవే?నారేరీ? సిరిన్‌మూట గట్టుకొని పోయిరే? గరోవ్వన్నతిన్ పొందరే! భూమిపై నిన్ పేరైన గలదే' అన్న ఆనాటి మహాభాగవత కర్త పోతన రాసిన రచనలో, ఆలోచింపతగ్గ అనేక సూక్తులు నిబిడీ కృతమై ఉన్నాయి. అంటే ఎవరు ఏమి చేసినా పది మందికి మంచిని పంచేలా, ఉండాలి కానీ వారి వారి స్వార్థాల కోసం ఉండకుడదనే సత్యం ఈ పద్యం తెలుపుతుంది. బలి, శిబి, కర్ణుడు, హరిశ్చంద్రుడు, వారి దానబలిమితో పురాణాలలో ప్రసిద్ధిగాంచారు. దైవ బలం లేనిదే మానవులు సాధించేది ఏదీ ఉండదు. లక్ష్యాలు, సమాజ సేవాపరంగా, పరోపకార కారణాలుగా, ఈర్ష్యా ద్వేషాలకు అతీతంగా ఉంటే వ్యక్తులు కారణ జన్యులుగా భూమిపై పేరొందగలరు. భగవంతుడిని ఏదో కావాలనే ధ్యాసతో కొలవకుండా ఉంటే అన్నీ తెలిసిన ఆయనే మన అభీష్టాలు నెరవేర్చగలడు. పత్రం, పుష్పం ఫలం, తోయం, అనే ఈ నాలుగు అంశాలతో ఆర్భాటాలతో కాకుండా శక్తి మేరకు చేసే పూజలతో, దేవుడు భక్తులను కరుణిస్తాడు. తీర్థయాత్రలు, పుష్పయాగాలు, భారీగా హోమాలు, ఆధునికమైన ఏర్పాట్లతో దేవాలయ నిర్మాణాలు చేసి ప్రతిభ చాటుకోవడం కన్న భక్తి ప్రధానమైన కార్యాచరణలు, పేదసాదలకు అందించే సహాయాలు, ఆదరణలతో. భగవతుడి కృప పొందవచ్చు. కేవలం కలిమితో బలం పొందగలమనే భావన, అవివేకం, అహం అంతకన్నా ప్రమాదం. అన్నీ నేనే అనుకునే వారందరూ తామొనరించిన హానితో బలిచక్రవర్తిలా, అధఃపాతాళానికే పోతారు. భోగభాగ్యాలను తృణప్రాయంగా ఎంచి, భక్తి మార్గంలో పయనించిన, పోతనవంటి మహానుభావులు తమ పాండిత్యాన్ని భగవంతుడిచ్చిన వరంగా అనుకుని పేరుప్రతిష్టల కోసం, పాకులాడకుండా, రాజదాస్యానికి బానిసలు కాలేదు. తమ రచనలు భగవదర్పితం చేసారేకానీ, ధననిమిత్తంగా వాటిని వాడుకోలేదు. చివరకు నిరసించిన రాజులందరు ఈ మహానుభావుల పాదాక్రాంతులై పురాణాలలో నిలిచారు. పూచికపుల్ల కూడా మనతో రాదని తెలిసినా అనుక్షణం ధనార్జనకై దుష్ట కార్యాలు చేసే వారిని, పైసాయే పరమాత్మ అనుకునేవారికి దైవానుగ్రహం దుర్లభం, దురదృష్టవశాన నేటి పవిత్ర పుణ్యక్షేత్రాలన్నీ, కృత్రిమత్వంతోనిండి, ధనవంతుల పరమై సామాన్యలకు దర్శనభాగ్యాలు కూడా కరనయినాయి. బ్రేక్ దర్శన బలాలు ఎక్కువయ్యాయి. కానీ ఇవన్నీ నీటి బుడగలైన అశాశ్వతాలు. లయకారుడైన ఈశ్వరుడికి ఇవేమీ అక్కరలేదు. ఆయన నిరాడంబరుడు, సృష్టి స్థితి లయకారుకులైన త్రిమూర్తులతో ఒకడై జ్యోతిర్లింగ స్వరూపుడై భక్తులందరి ఆరాధనలతో నిత్యపూజలు గైకొంటూ స్మశాన వాసిగా ధ్యానముద్రతో ఉంటాడే కాని రాజసింహాసనాలతో కూచుని ఉండడు. అందుకే ఆయన రాజుకాని, రాజుగా జన్మానికి శివరాత్రి చాలు అనే 'ధోరణితో ఉండే నిరాకారుడు, దేవుడే మహారాజు.

- యం.వి.రమణకుమారి

ఆధ్యాత్మికం

# ఆత్మీయులకు చిరుకానుకలు

స్నేహితులకు, బంధువులకు ప్రత్యేకమైన రోజులకు అంటే పుట్టిన రోజు, పెళ్లిరోజు, కొత్త సంవత్సర వేడుకకు కానుకలతో వేడుక చేసుకోండి.

**ఆమె చిత్రంతో...** మీ స్నేహితురాలి ఫొటో ముద్రించిన క్యాలెండర్, పోస్టర్, దుప్పటి (బ్లాంకెట్), కాఫీమగ్గు లాంటి కానుకేదైనా ఇవ్వండి. లేదంటే సెంట్‌బాటిల్ లాంటిది ఇవ్వండి. వీలైతే కలిసి ఏదైనా ఊరు వెళ్లి రండి. ఇలాంటివి మదుర జ్ఞాపకాలుగా మిగులుతాయి.

**ఫ్యాన్సీ నగలు..** మీ నేస్తానికి గాజులూ గొలుసులంటే మక్కువనుకోండి. ఫ్యాన్సీ నగలు వేల రకాల్లో దొరుకుతాయి. చేయాల్సిందల్లా ఆమెకి నచ్చే రంగులూ ఆకృతులకు తగ్గట్టుగా ఎంపిక చేయడం.

**హస్తకళలు..** కొందరికి హ్యాండీక్రాఫ్టులు తెగ నచ్చుతాయి. అలాంటివారికి నూలు లేదా నారతో తయారైన పర్సు, హ్యాండ్‌బ్యాగ్, కప్పులు లాంటివి బహూకరించండి.

**అలంకరణ సామగ్రి..** కొందరికి డెకొరేటివ్ పీసెస్ నచ్చుతాయి. అలాంటి ఆసక్తి ఉంటే బొమ్మలు, అలంకరణ సామగ్రి, పెయింటింగులు లేదా వాల్ హ్యాంగింగులు ఇవ్వొచ్చు.



**మొక్కలు :** మొక్కను మించిన కానుక లేదు. ఇది సజీవంగా ఉండి గొప్ప అనుభూతి నిస్తుంది. కనుక ఆమె అభిరుచీ, ఆసక్తికి తగిన మొక్కను ఇచ్చేయండి.

**తినుబండారాలు..** అబ్బా.. ఉన్న వస్తువులతోనే పిచ్చెక్కిపోతోంది. ఇంకా కొత్తవొద్దు బాబోయ్ అంటారు కొందరు. మీ ఆత్మీయురాలు ఆ కోవకి చెందితే లంచ్ లేదా టీ పార్టీ ఇవ్వండి. ఆమెకిష్టమైన ఆహార పదార్థాలు చేసిపెట్టండి లేదా తెప్పించండి. కబుర్లు కలబోసుకుంటూ విందు ఆరగించండి. మీరు పంచుకున్న ఆనందం ఏడాదంతా తీపి గుర్తుగా ఉండిపోతుంది.

**గ్రీటింగ్ కార్డు...** ఏదిచ్చినా దాంతోబాటు గ్రీటింగ్ కార్డు మర్చిపోవద్దు. మీ నెచ్చెలి పట్ల మీకున్న అభిమానాన్ని మాటల్లో వ్యక్తపరచండి. అంత కవిత్వం రాయలేనంటారా.. అయితే ఒక పొయెటిక్ కార్డును కొనవ్వండి. పరిచయస్థులు వందలమంది ఉన్నా మనసుకు దగ్గరైన వాళ్లు కొద్దిమందే ఉంటారు. మన కష్టం, సుఖం, ఆనందం, ఆందోళన ఏదైనా వాళ్లతోనే పంచుకుంటాం. మరి కొత్త సంవత్సర వేడుకను అలాంటి ఆత్మీయ వాతావరణంలో చేసుకుంటే మరింత సంతోషమేగా! ❑

# పేద విద్యార్థుల చదువుకోసం మాస్టారు పోరాటం

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన చిత్రం సార్ (తెలుగు), , వాతి (తమిళ్) శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈచిత్రానికి సూర్యదేవర నాగవంశీ , సాయిసౌజన్య నిర్మాతలు. స్టార్ యాక్టర్ ధనుష్, సంయుక్తామీనన్ జంటగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రం ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ధనుష్ నటించిన తొలి తెలుగు సినిమా కావటంతో



భారీ అంచనాలు నెలకొన్నాయి.. తాజాగా హైదరాబాద్‌లోని ఎంబి సినిమాస్‌లో ఈచిత్రం ట్రైలర్ను విడుదల చేశారు.. హీరో ధనుష్, సంయుక్తా మీనన్, దర్శకుడు వెంకీ అట్లూరి తదితరులు పాల్గొన్నారు. ధనుష్ మాట్లాడుతూ, ఇది నాకు ప్రత్యేకమైన రోజుల అన్నారు. ఇది నా మొదటి తెలుగుసినిమా అని చెబుతూ, చాలా సంతోషంగా ఉందన్నారు. ఒకపుడు తెలుగు సినిమా, తమిళ సినిమా , కన్నడ సినిమా, హిందీసినిమా అనేవాళ్లని, కానీ ఇపుడు ఇండియన్ సినిమా అనటం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈకథ చాలా బాగుంటుందని అన్నారు. నాకు ఇంతమంచి సినిమా ఇచ్చినందుకు వెంకీఅట్లూరి గారికి ధన్యవాదాలు అన్నారు. చినబాబుగారికి, నాగవంశీ గారికి, త్రివిక్రమ్ గారికి, సంయుక్తమీనన్‌గారికి అందరికీ ధన్యవాదాలు అన్నారు. దర్శకుడు వెంకీ మాట్లాడుతూ, లాక్‌డౌన్ సమయంలో ఈ కథ రాసుకుని వంశీ గారికి విన్పించటం జరిగిందని ఆయనకు నచ్చిందన్నారు. ధనుష్ కథ చెప్పటానికి రమ్మన్నారని, ఈసినిమా ఆయన చేసినా చేయకపోయినా ఆయనకు కథ చెప్పానన్న సంతృప్తి నాకు చాలా అనుకున్నానని, కానీ ఆయన కథ వినగానే ఈసినిమా చేస్తున్నానని అనటంతో సంతోషం వచ్చిందనాన్రు. కార్యక్రమంలో సంయుక్తామీనన్, హైపర్ ఆది తదితరులు మాట్లాడారు.

# నాని 'దసరా' నుంచి సెకండ్ సాంగ్



నాచురల్‌స్టార్ నాని మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా మూవీ దసరా.. మాస్-అపీలింగ్ ప్రమోషనల్ మెటీరియల్‌తో భారీ అంచనాలను నెలకొల్పింది.. నాని మాసియెస్ట్ ఫస్ట్‌లుక్‌తో పాటు ఫస్ట్‌సాంగ్ ధూమ్‌ధామ్..కు మంచి స్పందన వచ్చింది.. టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చింది.. తాజాగా మేకర్స దసరా సెకండ్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు. వాలెంటైన్స్ డేకు ఒక రోజు ముందు ఫిబ్రవరి 13న ఓరి వారి..అనే హార్ట్‌బ్రేకింగ్ సాంగ్‌ను విడుదల చేయనున్నారు. శ్రీలక్ష్మి వెంకటేశ్వర




# 'అమిగోస్' బ్లాక్‌బస్టర్ హిట్ గ్యారెంటీ

రాజేంద్ర అనే కొత్త దర్శకుడిని ఇండస్ట్రీకి పరిచయం చేస్తూ , నందమూరి కల్యాణ్‌రామ్ అమిగోస్ అనే సినిమాను చేశారు.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈసినిమాను ఈనెల 10న భారీస్థాయిలో రిలీజ్ చేస్తున్నారు.. ఈనేపథ్యంలో ఈసినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. హీరో కళ్యాణ్‌రామ్ మాటాడుతూ, మైత్రీ నా హోమ్ బ్యానర్ వంటిదే అన్నారు.. రొటీన్‌కు భిన్నంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈసినిమా సినిమా చేశానని

## నందమూరి కళ్యాణ్‌రామ్

అన్నారు. తప్పకుండా పెద్ద హిట్ అవుతుందన్నారు.. ఒక దర్శకుడిగా రాజేంద్రగారు ఎంతగా కష్టపడ్డారనేది నేనుచేశానని అన్నారు.. ఈసినిమాను ఆయన పేరెంట్స్‌కు అంకితం చేస్తున్నా మని అన్నారు.. నిర్మాతలు మాట్లాడుతూ, ఇవాళ ఉదయమే ఎన్టీఆర్ గారు ఈసినిమానుచూశారని అన్నారు.. పెద్ద హిట్ అవు తుందని అన్నారు.. బింబిసార చూసిన తర్వాత ఆయన చెప్పిన మాటనే నిజమైందన్నారు. అలాగే ఈసినిమా కూడ ఆయన చెప్పినట్టుగానే బ్లాక్‌బస్టర్ హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు.




# కాన్సెప్ట్ చాలా బాగుంది: సాయిధరమ్‌తేజ్

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో జిఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం వినరో భాగ్యము విష్ణు కథ.. ప్రముఖ నిర్మాత బన్నీవాసు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈసినిమా నుంచి రిలీజైన సాంగ్స్, టీజర్ మంచి అంచనాలను క్రియేట్ చేసింది.. ఈ తరుణంలో ట్రైలర్ లాంచ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. అల్లు అరవింద్ మాట్లాడుతూ,



ఈసినిమా నెంబర్ సైబర్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతుండటంతో ఒక సైబర్ నెంబర్‌కు కాల్ చేసి మాట్లాడారని, కిరణ్ అబ్బవరం ను స్టేజ్‌మీదకు ఆహ్వానించి తనకు ఇష్టమైన పర్సన్ అని చెప్పుకొచ్చారు.. కాన్సెప్ట్ సినిమాలు ఆడుతున్నాయని, అనే ఒక లైన్ ఉంటే ఈసినిమా కచ్చితంగా ఆడుతుందని అన్నారు. ఈచిత్రంలో మంచి కాన్సెప్ట్ ఉందన్నారు. ప్రముఖ నటుడు సాయిధరమ్ తేజ్ మాట్లాడుతూ, ఈసినిమా కాన్సెప్ట్ చాలా బాగుందన్నారు. బన్నీవాసు, అరవింద్‌గారు మంచి సపోర్ట్‌చేశారన్నారు. ఈసినిమా టీం అందరికీ చాలా థాంక్స్ అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ చైతన్ భరద్వాజ్‌కు నేను పెద్ద ఫ్యాన్ అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు మురళికిశోర్, నిర్మాత బన్నీ వాసు, దర్శకుడు హరీశ్ శంకర్, దర్శకుడు మారుతి, హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడారు.

## అందరికీ ప్రతిసీన్ నచ్చుతుంది



అవికా గోర్ .. 'చిన్నారి పెళ్లికూతురు'తో అందరికీ సుపరిచితం.. ఉయ్యాల జంపాలా హీరోయిన్‌గా తెలుగుతోపాటు పలు చిత్రాలు పెర్ఫామెన్స్‌కు అవకాశం ఉన్న పాత్రలనుచేసిన అమ్మాయిగా తెలిసింది.. ఇపుడు పాప్‌కార్న్ సినిమాలో హీరోయిన్‌గా నటించటమే కాకుండా ఈచిత్రానికి ప్రొడ్యూసర్‌గా పరిచయం అవుతున్నారు.. అవికా గోర్, సాయి రోనక్ జంటగా నటిస్తున్న చిత్రం పాప్‌కార్న్.. ఎంఎస్ చలపతి రాజు సమర్పిస్తున్నారు. ఆచార్య క్రియేషన్స్,అవికా స్క్రీన్ క్రియేషన్స్ బ్యానర్లపై మురళి గంధం దర్శకత్వం వహిస్తున్నారు. భోగేంద్ర గుప్తా ఈచిత్రాన్ని నిర్మించారు. ఈనెల 10న ఈచిత్రం విడుదల కానుంది..అవికాగోర్ మీడియాతో మాట్లాడారు.

**పాప్‌కార్న్ మూవీ ఎలా మొదలైంది?**

మా దర్శకుడు మురళి ఈ స్క్రిప్టుతో వచ్చారు. కాన్సెప్ట్ గురించి చెప్పారు.. చాలా ఆసక్తికరంగా అన్పించింది.

90శాతం లిఫ్ట్‌లో జరిగే కథ.. ఓ నటిగా నాకు చాలా ఛాలెంజింగ్‌గా అన్పించింది.. ఆద్యంతం హీరోను, నన్ను చూస్తూ కూర్చోవాలి.. ఇది చాలా టఫ్ ..ఎందుకంటే ఇపుడు ఆడియెన్స్‌కు మంచి కంటెంట్ కావాలి.. లేకంటే మాస్ మసాలా కావాలి. వాటి రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ ఈ కథను చెప్పారు. నటిగా నాకు ఎగ్జయిటింగ్‌గా అన్పించిన విషయం కూడ అదే.. నేనెపుడూ ఛాలెంజెస్‌ను తీసుకోవటానికి సిద్ధంగానే ఉంటాను. నేను గతంలో చేసిన సినిమాల్లోనూ స్క్రిప్టుకు ప్రాధాన్యంఉంటుంది.. నా నటనకు స్కోప్‌ఉంటుంది. అలాగే ఈ చిత్రంలోనూ నాకు, హీరోకి ఎక్కువ డైలాగులు ఉంటాయి.. సీన్‌ను బట్టి చేయటానికి చాలా సపోర్టింగ్ ఆర్టిస్టులు ఉండరు.. కామెడీ అయినా, ఏడుపు అయినా మేమిద్దరమే చేయాలి.. అంతగా అందరినీ మెప్పించాల్సిన అంశాలు ఉండటంతో ఈసినిమా చేయటానికి నేను రెడీ అనిచెప్పాను.

**కథ నచ్చి ప్రొడ్యూస్ చేశారా?**

కథ వినగానే, నా పరంగా ఎక్కువ టైమ్, అటెన్షన్ ఇవ్వాల్సిఉందేనన్న విషయం అర్థమైంది.. నటిగా సెట్‌కి వెళ్లిచెప్పింది చేసి వచ్చేస్తాం..కానీ నిర్మాతగా అయతే అన్నీ విషయాలను పట్టించుకుంటాం.. సినిమా ఎలా రావాలి? ఎలా ప్రమోట్ చేయాలి? స్క్రిప్ట ఇంకా ఎక్కువ మందికి రీచ్ కావాలంటే ఇంకేచేయొచ్చు.. ఇలాంటివన్నీ ఆలోచిస్తాం. నేను నిర్మాతని కావాలని ఎప్పటి నుంచో అనుకున్నా.. ఈసినిమా కథవిగానే, ఇదే పర్ఫెక్ట్ టైం అన్పించింది.. అందుకే ఫస్ట్‌స్టెప్ వేశాను.

**సినిమా చూశాక ఇండస్ట్రీవారు ఏమన్నారు?**

నాగార్జున, చైతన్య,నిచల్, వీళ్లందరూ చాలా ఆనందంగా ఫీలయ్యారు. పోస్టర్ చూసినపుడు నేన వాళ్లతో ఈ విషయం చెప్పినపుడు చాలా హ్యాపీగా ఫీలయ్యాను.. ఎందుకంటే ఈ వయసులో నేను ఫక్తు కమర్షియల్ సినిమాలు చేస్తూ హ్యాపీగా డబ్బులు పోగేసుకోవచ్చు. కానీ నేను ప్యాషన్‌తో చేస్తున్నాననే విషయం వాళ్లకు అర్థమైంది.. జనాలు నన్ను కేవలం మాస్ సినిమాల్లో నటిగా చూడదలుచుకోవటం లేదు. అంతకు మించి కోరుకుంటున్నారు. అందుకే నేను కూడ ఇష్టపడి చేయగలుగుతున్నా. ఎక్కడికి పోతావు చిన్నవాడా లో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారు.


**తెలుగులోకి వచ్చి పదేళ్లవుతుంది.. మీరు హ్యాపీయేనా?**

చాలా హ్యాపీ. చాలా మంచి పాత్రలు చేశా.. థాంక్యూలో నేను చైకి రాఖీ కట్టాను.. చాలా మంచి క్యారెక్టర్ ఇది.. హ్యాష్‌ట్యాగ్ బ్రో వల్ల మనిషిగా నాలో చాలా మార్పులొచ్చాయి.. ఏ పాత్ర చేసినా దాని వల్ల మనలో మార్పు చూసుకుంటాం.. నేను అలా మంచి విషయాలను అర్థం చేసుకుని నన్ను నేను మలచుకుంటాను.

**ఫ్యూచర్ ప్రాజెక్టులు ఏంటి?**

తెలుగు సినిమాలు కొన్ని చేస్తున్నా... త్వరలోనే అనౌన్స్‌మెంట్లు వస్తాయి.. హిందీలో మహేష్‌భట్, విక్రమ్ భట్ సినిమా ఖ1920'లో చేస్తున్నా.. మేలో ఆసినిమా విడుదల కానుంది.

# 'రుద్రుడు' ఫస్ట్ సింగిల్ రిలీజ్ డేట్



రాఘవ లారెన్స్ హీరోగా కతిరేసన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం రుద్రుడు.. ఫైవ్‌స్టార్ క్రియేషన్స్, ఎల్‌ఎల్‌పి ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. కతిరేశన్ సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో రాఘవ లారెన్స్ సరికొత్తగఆ ట్రాన్స్‌ఫార్మ్ అయ్యారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్‌ను స్టార్ చేశారు.. ఫస్ట్‌సింగిల్‌కు సంబంధించి అప్‌డేట్ ఇచ్చారు.. పాడాద పాటెలం .. ఫిబ్రవరి 11న విడుదల చేస్తున్నామని తెలిపారు.. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. శరత్‌కుమార్ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఏప్రిల్ 14న గ్రాండ్‌గా విడుదల కానుంది.

# ఫిలింఛాంబర్, నిర్మాతల మండలి ఎన్నికల్లో స్వార్థపరులకు ఓటు వేయకండి: నట్టి కుమార్



దర్శకరత్న దివంగత దాసరి నారాయణరావు మెడిక్లెయిమ్ పాలసీని నిర్మాతల మండలి 1100 మంది సభ్యులకు వర్తింపజేశారని, నిరంతరం పర్శిమ బాగుకోసం పాటుపడిన దాసరి లాంటి పెద్దలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవాల్సిన కొందరు నేటి సినీ పెద్దలు అలాంటి వాటికి తిలోదకాలు ఇచ్చే స్థితికి చేరుకోవటం దారుణమని ప్రముఖ నిర్మాత నట్టికుమార్ విమర్శించారు. హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 7 లక్షల మెడిక్లెయిమ్ పాలసీని కౌన్సిల్‌లోని ప్రతి సభ్యుడికి అందజేయాలని డిమాండ్ చేశారు. నిధులు తక్కువగా ఉంటే కనీసం 5లక్షలు పాలసీ అయినా అందరికీ వర్తింపజేయాలని సూచించారు.

**పార్లమెంట్ ఆవరణలో 'దాసరి' విగ్రహం ఏర్పాటు చేయాలి**

చిత్ర పరిశ్రమ నిలబడటానికి దాసరి లాంటి పెద్దలు కారణమని అన్నారు. కాపు, బలిజ, తెలగ, తదితర కులాల పక్షాన అలాగే రాజ్యసభ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా పనిచేయటంతోపాటు సినీరంగానికి దర్శకరత్న దాసరి నారాయణరావు చేసిన విశేష సేవలకు గుర్తించి ఆయన విగ్రహాన్ని పార్లమెంట్ ప్రాంగణంలో పెట్టాలని అన్నారు. అలాగేహైదరాబాద్ ఫిలింనగర్‌లోనూ, పుట్టిన ఊరు పాలకొల్లులో దాసరి పేరుతో ప్రత్యేకంగా పార్కులను నిర్మించేలా వివిధ రాజకీయ పక్షాలకు, పార్టీల నేతలకు ఆయన విజ్ఞప్తిచేశారు. తామే సినీ పెద్దలమని చెప్పుకునే కొందరు సినీ పెద్దలు పూర్తిగాస్వార్థ రాజకీయాలు చేస్తూ, చిన్న సినిమాలను చంపిస్తూ, చిన్న నిర్మాతల వినాశనానికి పూనుకుంటున్నారని ఆరోపించారు. త్వరలో జరగబోయే తెలుగు ఫిలిం ఛాంబర్, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి ఎన్నికలు ఇంకా నిర్మాతల గిల్డ్, రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు సినిమా పరిశ్రమతోఉన్న సంబంధాలకు సంబంధించిన అంశాలపై ఆయన ప్రస్తావించారు. 21 మంది నిర్మాతలు కేవలం వారి స్వార్థంకోసం గిల్డ్ అని వేరే కుంపటి పెట్టుకుని కూడ తెలుగు ఫిలిం ఛాంబర్, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలిపై కూడ పెత్తనం చెలాయించటం ఎంతవరకు కరెక్ట్ అనిఅన్నారు. దిల్‌రాజు, దామోదర ప్రసాద్, స్రవంతి రవికిశోర్ వంటివారు అక్కడా తమదే రాజ్యం..ఇక్కడా తమదే రాజ్యం అన్నరీతిలో వ్యవహరిస్తున్నారని అన్నారు.

# 'భీమదేవరపల్లి బ్రాంచి' టీజర్

ఎబి సినిమాస్, నిహాల్ ప్రొడక్షన్స్ పతాకంపై అంజి వల్లుమాస్, రాజవ్వ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ కీర్తి లత గౌడ్, అభిరామ్ రూప శ్రీనివాస్, సాయి ప్రసన్న నటీనటులుగా రమేష్ చెప్పాల దర్శకత్వంలో డాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్, రాజా నరేందర్ చెట్లపెల్లి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం భీమదేవరపల్లి బ్రాంచి... ఇంతకు ముందు ఎంతోమంది దర్శకుడు, నిర్మాతలు స్వయంగా రామ్ గోపాల్‌వర్మ తన సినిమాలో నటించమని అడిగినా నో చెప్పిన ప్రఖ్యాత రాజకీయ విశ్లేషకులు



ప్రొఫెసర్ నాగేశ్వర్ , సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, అద్దంకి దయాకర్ ఈచిత్రంలో నటించటం విశేషం.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షనన కార్యక్రమాలు జరుపుకుంటోంది.. ఈచిత్రానికి సంబంధించిన టీజర్‌ను తాజాగా తెలంగాణ మంత్రి కెటిఆర్ చేతులమీదుగా ఆవిష్కరిపంజేశారు. అనంతరం మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ, మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న ఈచిత్రం టీజర్‌ను చూసి చాలా ఇంప్రెస్ అయ్యానని అనాన్రు. అలాగే మంచి మెసేజ్ ఉన్న సినిమా అని అర్థం అవుతోందన్నారు. పూరిసినిమాను తప్పకుండా చూస్తానని అన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత డాక్టర్ బత్తిని కీర్తి లత గౌడ్ తదితరులు మాట్లాడారు.

# శివరాత్రి కానుకగా... 'ఊ అంటావా మావా ఊఊ అంటావా మావ'.



యశ్వంత్, రాకింగ్ రాజేష్, అనన్య, హిందోలా చక్రవర్తి , పూజ, సిమ్రాన్ కీలకపాత్రల్లో నటిస్తున్న చిత్రం 'ఊ అంటావా మావా ఊఊ అంటావా మావ'.. ఈ చిత్రా నికి సీనియర్ దర్శకుడు రేలంగి నరసింహారావు దర్శకత్వం వహిస్తున్నారు.. తుమ్మల ప్రసన్నకుమార్ నిర్మాత. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 18న విడుదల కానుంది.. తాజా గా ఫిల్మ్‌ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడారు.. ఇప్పటి వరకు రాని కామెడీ , హారర్ థ్రిల్లర్ మూవీ అన్నారు. మంచి సినిమా అవుతుందనే నమ్మ కం ఉందన్నారు. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, దర్శకుడు రేలంగి నరసింహారావు చేస్తున్న 76వ చిత్రమన్నారు. చక్కని కథతో తెరకెక్కించారని అన్నారు.. మా టీం అంతా డబ్బు కోసం కాకుండా ఇది మన సినిమా అని అప్యాయంగా పనిచేశారని అన్నారు. కాశ్మీర్, హైదరాబాద్ ప్రాంతాల్లో మంచి లొకేషన్లలో చిత్రీకరించినట్టు తెలిపారు. అవుట్‌పుట్ బాగా వచ్చిందన్నారు. ఇందులో కామెడీ, హారర్ సన్నివేశాలు ఆకట్టుకున్నాయన్నారు. యశ్వంత్, రాకింగ్ రాజేష్, అనన్య హిందోళా చక్రవర్తి, రఘు కుంచె, సురేష్ కొండేటి, తుమ్మలపల్లి రామారావు, రామసత్యనారాయణ కాదంబరి కిరణ్ పాల్గొన్నారు.

# మార్చి 22 నుండి శ్రీరామనవమి తిరునవాహ్నిక బ్రహ్మోత్సవాలు



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం

## ● 30న శ్రీరామనవమి ● 31న పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకోత్సవం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం వైదిక కమిటీ గురువారం శ్రీరామనవమి తిరుకళ్యాణ నవాహ్నికబ్రహ్మోత్సవాల వివరాలు వెల్లడించింది. శుభకృత్ నామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి బుధవారం నుండి చైత్ర శుద్ధ చతుర్దశి + పూర్ణిమ బుధవారం వరకు అనగా 22.03.2023 నుండి 05.04.2023 వరకు వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ నవాహ్నిక బ్రహ్మోత్సవములు జరుగనున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా చైత్ర శుద్ధ పాడ్యమి బుధవారం నుండి చైత్ర శుద్ధదశమి శుక్రవారం వరకు అనగా 22.03.2023 నుండి 31.03.2023 వరకు పుష్కర సామ్రాజ్యపట్టాభిషేక ప్రయుక్త ద్వాదశకుండాత్మక చతుర్వేదసహిత శ్రీరామాయణ మహాక్రతువు జరుగనుందని తెలియజేశారు. ఈ బ్రహోత్సవాలలో మొదటి రోజు నుండి చివరి రోజు వరకు జరిగే క్రతువులను దేవస్థాన వైదిక వివరంగా వెల్లడించింది. 22.03.2023న పాడ్యమి, బుధవారం, శోభకృత్ నామ సంవత్సరాది "ఉగాది" పండుగ, సాయంత్రం నూతన పంచాంగ శ్రవణం, తిరువీధిసేవలు ప్రారంభం అవుతాయని, పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక ప్రయుక్త ద్వాదశ కుండాత్మక చతుర్వేద సహిత శ్రీరామయణ మహాక్రతువు అంకురార్పణము జరుగనుందని తెలిపారు. 26.03.2023న పంచమి, ఆదివారం, ఉదయం ఉత్సవమూర్తులకు విశేష స్నపన తిరుమంజనం, సాయంత్రం బ్రహ్మోత్సవ అంకురారోపణము, తిరువీధిసేవ, కల్పవృక్ష వాహనం కార్యక్రమాలు జరుగుతుందని పేర్కొన్నారు. 27.03.2023న షష్టి, సోమవారం, ఉదయం ధ్వజపట, భద్రకమండల లేఖనము, సాయంత్రం గరుఢాధివాసం, శేషవాహనంపై తిరువీధిసేవ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 28.03.2023న సప్తమి, మంగళవారం ఉదయం అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, చతుఃస్థానార్చనము, సాయంత్రం భేరీ పూజ, దేవతాహ్వానము, బలిహారణం, హనుమద్వాహన సేవ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 29.03.2023న అష్టమి, బుధవారం సాయంత్రం ఎదుర్కోలు సేవ, గరుధ వాహన సేవ నిర్వహించనున్నారు. 30.03.2024నో శ్రీరామనవమి, గురువారం ఉదయం 10.30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12.30 నిమిషాల వరకు శ్రీసీతారాముల తిరుకళ్యాణోత్సవము జరుగునని, సాయంత్రం శ్రీరామ పునర్వసు దీక్షా ప్రారంభం చంద్రప్రభ, వాహనసేవ, గజ వాహన సేవ జరుగునని పేర్కొన్నారు. 31.03.2023న ధర్మరాజ దశమి, శుక్రవారం "పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకోత్సవము, శ్రీరామాయణ మహాక్రతు పూర్ణాహుతి, రాత్రి రథోత్సవము జరుగునని తెలిపారు. 01.04.2023న సర్వ ఏకాదశి, శనివారం సాయంత్రం సదస్యం (మహాదాశీర్వచనం), రాత్రి సింహవాహన సేవ జరుగునని, 02.04.2023 ద్వాదశి, ఆదివారం రాత్రి తెప్పోత్సవం, చోరోత్సవం, అశ్వవాహన సేవ జరుగునని తెలిపారు. 03.04.2023న ద్వాదశి + త్రయోదశి, సోమవారం రాత్రి ఊంజల్ సేవ, హంసవాహన సేవ జరుగునని పేర్కొన్నారు. అదేవిధంగా 04.04.2023 త్రయోదశి + చతుర్దశి, బుధవారం ఉదయం వసంతోత్సవం, రాత్రి చంద్రప్రభ వాహన సేవ, 05.04.2023 చతుర్దశి + పూర్ణిమ, బుధవారం ఉదయం చక్రతీర్థం, సూర్యప్రభ వాహనం, సాయంత్రం పూర్ణాహుతి, సార్వభౌమ సేవ, శేషవాహన సేవ, ధ్వజాపరోహణం, ద్వాదశప్రదక్షిణలు, ద్వాదశశారాధనలు, శ్రీపుష్పయాగం వంటి క్రతువులు జరుగునని తెలియజేశారు. పుష్కర సామ్రాజ్యపట్టాభిషేక సందర్భంగా నూతన వాహనాలతో తిరువీధి సేవలు జరుగుతాయని, మార్చి 22 నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు బ్రహ్మోత్సవాల కారణంగా నిత్య కళ్యాణాలు, నిర్వహించరని దేవస్థాన వైదిక కమిటీ పేర్కొంది. అదేవిధంగా మార్చి 26వ తేదీ నుండి ఏప్రిల్ 5 వరకు దర్బార్ సేవలు కూడా జరుపబడవన్నారు.

# జిఎస్టీ వసూళ్లు అధికమే

≫ స్తున్న శాఖలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆయన అధికారుల నుంచి ఆదాయ వృద్ధి, పన్నుల వసూళ్లపై సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఆరునెలలు ఆదాయాలను పరిశీలిస్తే రాబడి వృద్ధి బాగున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. జీఎస్టీ వసూళ్లతో సహా ఇతర ఆదాయాలు నిర్దేశించుకున్న లక్ష్యానికి చేరువలో ఉన్నాయని తెలిపారు. పారదర్శక విధానాలు, నిబంధనలు కచ్చితంగా గాడిలో ఉన్నట్లు అధికారులు వివరించారు. ట్యాక్స్ ఇన్ఫర్మేషన్, ఇన్వెస్టిమెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అభివృద్ధి పరిచామన్నారు. హెచ్ఓడి కార్యాలయంలో డేటా అనలిటిక్స్ సెంటర్ ఏర్పాటు చేసామన్నారు. దీనికి సంబంధించిన సిబ్బందిని కుడా నియమించామని తెలిపారు.

ఈసందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ ఆదాయ వృద్ధిలో నూటికి నూరుశాతంలక్ష్యాలను సాధించాలన్నారు. గ్రామాల్లో అక్రమ మద్యం, నాటు సారా నియంత్రణపై మహిళా పోలీసులు పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించి పనిచేయాలన్నారు. నివేదికలను రూపొందించి అధికారులకు పంపించాలన్నారు. ఈ నివేదిక ఆధారంగా చర్యలు చేపట్టాలన్నారు. స్థానికంగాను ఈ అంశాలపై వెంటనే ఎక్సైజ్. పోలీసు శాఖలకు సమాచారం అందించడం చేయాలన్నారు. ముందుగా తమపరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. నాటు సారా తయారీ వృత్తిగా కొనసాగిస్తున్న వారి జీవితాలను మార్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యామ్నాయ జీవనోపాధి మార్గాలను వారికి అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. దీని కోసం కార్యచరణ చేపట్టాలన్నారు. రిజిస్ట్రేషన్ ఆదాయాలపై అధికారులు పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు.

రిజిస్ట్రేషన్ ఆదాయాలపై ఉన్నత స్థాయిలో కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో ఐఎఎస్ అధికారులు ఎంటీ కృష్ణబాబు, రజత్ బార్గవ, నీరబ్‌కుమార్ ప్రసాద్, గుల్జార్‌లను సభ్యులుగా పెట్టాలన్నారు. రెండు వారాల్లోగా ఈ కమిటీ నివేదికను అందివ్వాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయించేకోవాల్సిన సేవలు ఏంటీ. వాటివల్ల ఎలాంటి హక్కులు దాఖలు పడతాయనే అంశంపై ఉపయోగాలను ప్రజలకు వివరించాలన్నారు. నాన్ రిజిస్ట్రేషన్ పరిస్థితులను పూర్తిగా తొలిగించాలన్నారు. ఇందులో ప్రొపెషనల్ ఏజెన్సీల సహకారం తీసుకోవాల న్నారు. ఆస్తుల విలువ మదింపు, మిగతా రాష్ట్రా లతో పోలిస్తే మన దగ్గర పరిస్థితులు ఎలా ఉన్నాయి? తదితరంశాలు హేతుబద్ధత ఉండేలా చూడాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రజలకు సులభతరం చేసేందుకు, అందుకు తగిన చర్యలు తీసుకునేందుకు ప్రొపెషనల్ ఏజెన్సీల నుంచి సల హాలు సూచనలు స్వీకరించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో సంపూర్ణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ నడిచేందుకు తగిన మార్గదర్శకాలను కూడా రూపొందించాలన్నారు. భూములు, ఆస్తులే కాకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోదగిన సేవల వివరాలను పోస్ట ర్లు రూపంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలతో ఏరా ్టటు చేయాలన్నారు. దీంతో పాటు గ్రామ వాలంటీర్లు సచివాలయాల సిబ్బంది సంబంధిత సమాచారాన్ని కలిగి ఉండాలన్నారు. ప్రతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ ఫిర్యాదు నెంబరు అందుబాటులో ఉంచాలన్నారు. గనులు, ఖనిజాల నుంచి గతేడాది మంచి ఆదాయం లభించిందన్నారు. మైనింగ్ కోసం ఇప్పటికే అనుమతులు పొందిన వారు, లీజు లైసెన్సులు పొందిన వారు మైనింగ్ ఆపరేషన్ కొనసాగించేలా చూడాలన్నారు. దీని వలన ఆదాయాలు పెరుగుతాయన్నారు. ఆపరేషన్‌లో లేని వాటిపై దృష్టి పెట్టి, లీజుదారులకున్న ఇబ్బందులను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మైనింగ్ ఆపరేషన్ చేయక పోవడానికి కారణం ఏమిటీ?. వారికున్న ఇబ్బందులు ఏమిటీ? వారికి చేదోడుగా ఎలా నిలవాలి తదితరంశాలపై మార్గదర్శక ప్రణాళికను తీసుకోవాలన్నారు.

రవాణా శాఖలో ఆదాయం పెంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కవలం పన్నులు పెంచడమే ఆదాయం అనుకో కుండా శాఖాపరంగా ఆలోచన చేయాలన్నారు. పొరుగు రాష్ట్రాలతోపోలిస్తే, వాహనాల కొనుగోలుకు తగిన సానుకూల పరిస్థితులు మన రాష్ట్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వంనుంచి డబ్బు తీసుకుని డీలర్లు లబ్దిదారులకు వాహనాలు ఇవ్వని పరిస్థితులు తమ దృష్టికి వచ్చాయన్నారు. ఇటువంటి వాటిపై అధికారులు వెంటనే స్పందించి సంబంధిత డీలర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఉపముఖ్యమంత్రి (ఎక్సైజ్) నారాయణస్వామి, అటవీ పర్యావరణ సైన్స్ టెక్నాలజీ ఎస్పీసీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్, ఎక్సైజ్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఎస్పీసీఎస్ రజత్ భార్గవ్, గనులు భూగర్భశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణస్వామి, హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరీష్‌కుమార్ గుప్తా, రవాణా శాఖ కమీషనర్ పీఎస్ఆర్ ఆంజనేయులు, వాణిజ్య పన్నుల శాఖ కమీషనర్ ఎం.గిరిజాశంకర్, ఆర్థిక శాఖ కార్యదర్శి గుల్జార్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ ప్రవీణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# తల్లి తల నరికిన కసాయి

### జనగామ జిల్లాలో దారుణం

### పోలీసుల ఎదుట లొంగిపోయిన నిందితుడు

### భూపంచాయతీ కారణమంటున్న గ్రామస్తులు

**జనగామ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** జనగామ మండలంలోని మరిగడి గ్రామంలో ఓ వ్యక్తి ఆస్తి విషయంలో కన్నతల్లిని కత్తితో తలనరికిన సంఘటన గురువారం ఉదయం జనగామ జిల్లాలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.....మరిగడి గ్రామానికిచెందిన కురాకుల మణెమ్మ(55)కు కొడుకు కన్నప్ప, కుమార్తెలావణ్య ఉన్నారు. భర్తరాజయ్య పదేళ్ల క్రితం చనిపోయాడు. వీరికి పది ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. మణెమ్మ కుమార్తె లావణ్య ఇటీవల భద్రాచలానికి చెందిన ఓర్సు సాయిని ప్రేమ వివాహం చేసుకుంది. ఉన్న భూమిలో నాలుగు ఎకరాలు కొడుకుకు తెలువకుండా కుమార్తెకు మణెమ్మ రిజిస్ట్రేషన్ చేసింది. దీంతో ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. వారం రోజుల క్రితం సైతం గొడవ జరిగిందని, ఈ గొడవలోమణెమ్మ తలకు గాయమై ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకుని బుధవారం రాత్రి ఇంటికి చేరుకుంది. మిగిలిన ఆరు ఎకరాల భూమిని కుమారెడికి తెలియకుండా మణెమ్మ తన పేరున రిజిస్ట్రేషన్ చేసుకునే క్రమంలో ఈవిషయం కన్నప్పకు తెలిసింది. ఆస్పత్రి నుంచి ఇంటికి వచినచన తల్లి కొడుకుల మధ్య గురువారం ఉదయం మళ్లీ గొడవ జరిగింది. ఈక్రమంలో క్షణికావేశంలో ఈ హత్యకు దారితీసిందని తెలిపారు. హత్యచేసిన అనంతరం నిందితుడు జనగామ పోలీస్‌స్టేషన్లఓ లొంగిపోయాడు. ఇదిలి ఉండగా ఘటన స్థలానికి జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ ఎలబోయిన శ్రీనివాసయాదవ్ చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 17 సమీకృత కలెక్టరేట్ల నిర్మాణాలు పూర్తి

### ● మిగిలిన వాటి పనులు వేగవంతం: మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయాల కోసం రూ.1581.62కోట్లు ప్రతిపాదనలు ఉంచినట్లు వాటిలో రూ.1000.53కోట్లు ఖర్చుచేసినట్లు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా ఆరూరు రమేష్, పద్మాదేవేందర్ రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలు 17 పూర్తయ్యాయి. మిగలిన వాటిని త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. మార్చిలోపు మెదక్ ఐడిఓసి పూర్తిచేస్తామని, అధికారులతో సమావేశం నిర్వహించాలని సభ్యురాలు పద్మాదేవేందర్‌రెడ్డి అడిగారని, త్వరలోనే అదికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇటీవలే ఖమ్మం కలెక్టరేట్ భవనాలకు ప్రారంభించామని, ఇక్కడి ఢిల్లీ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులు వచ్చారని, ఈ భవనాలను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారన్నారు. తమ దగ్గర కూడా ఇలాంటి లేవన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 29 కలెక్టరేట్ భవనాలకు అనుమతులు ఇచ్చినట్లు, వీటిలో 17 పూర్తయ్యాయని, 11 పురోగతిలో ఉన్నాయన్నారు. త్వరలోనే వీటిని పూర్తిచేస్తామన్నారు. వరంగల్‌లో అజాంజాహీ మిల్స్ లో నిర్మించేందుకు ఎంచుకున్నామని, 25 ఎకరాలలో నిర్మించాలనుకున్నామన్నారు. కానీ అక్కడి మిల్స్ ఉద్యోగులు తమకు స్థలం కావాలంటూ కోర్టును ఆశ్రయించడంతో పెం డింగ్‌లో పడింద న్నారు. ఆరు ఎకరాలకు సం బంధించి కోర్టులో ఉందని, త్వరలోనే సదను ఉద్యోగులకు ఇతర ప్రాంతాలలో స్థలం అలాట్‌చేసి సమస్యను పరిష్కరించి కలెక్టరేట్ భవనాన్ని నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు.

ధరణిని రద్దు చేయాలని కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని శాసనసభా వ్యవహారాల మంత్రి వి ప్రశాంతరెడ్డి ఆరోపించారు. బడ్జెట్ పద్దులపై అసెంబ్లీలో జరిగిన చర్చకు గురువారం మంత్రి సమాధానమిస్తూ ధరణిని రద్దుచేసి మళ్లీ పట్వారీ వ్యవస్థను తీసుకవచ్చినట్లయితే లాబీయింగ్, పైరవీలు, అక్రమాలకు అవకాశం ఉంటుదన్న ఉద్దేశ్యం ఉన్నట్లు కన్పిస్తోందన్నారు. ధరణి ద్వారా 24 లక్షల లావాదేవీలు జరిగినాయని చెప్పారు. ధరణికి సంబంధించి 90 శాతం సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. పారదర్శక పాలన తీసుకొచ్చేందుకు జిల్లాలు, మండలాల వంటి వాటిని పునర్వవస్థీకరించినట్లు వివరించారు. పేదల రైతులకు సంబంధించి ధరణి ద్వారా 2 లక్షల మందికి, అలాగే సింగరేణి కార్మికుల ఇళ్ల పట్టాలు 20 వేల మందికి రెగ్యులర్ చేసినట్లు తెలిపారు. ఎల్బీనగర్‌లో 44 కాలనీలకు నామమాత్ర రుసుముతో త్వరలోనే రెగ్యులర్ చేస్తామని స్పష్టం చేశారు. ఇక సాదాబైనామాలకు సంబంధించి 9 లక్షల దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, మరో 9 లక్షల దరఖాస్తులు కోర్టు కేసులతో పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు.



కేంద్రమంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

# బిసి డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### కేంద్రమంత్రి హార్దీప్‌సింగ్ పూరితో ఆర్.కృష్ణయ్య భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం బిసిల విద్య, ఉద్యోగ, శిక్షణ ,అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జాతీయ బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్. కృష్ణయ్య భేటీ కేంద్రమంత్రి హార్దీప్‌సింగ్ పూరితో భేటీ అయ్యారు. గురువారం ఢిల్లీలోని కేంద్రమంత్రి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పలుఅంశాలపై చర్చించి 15డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిసిబిల్లుపెట్టి బిసిలకు 50శాతం రిజర్వేషన్లు పెట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని అలాగే జనాభా గణనలో కులగణన జరిగేలా చూడాలని కోరినట్లు తెలిపారు. అంతేకాకుండా పంచాయితీరాజ్ సంస్థల్లో బిసిరిజర్వేషన్లలను 34శాతం నుంచి 52శాతానికి పెంచాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కోరామన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బిసిలకు సామాజిక రక్షణ ,భద్రత కల్పించడానికి బిసియాక్ట్ తీసుకురావాలన్నారు. అంతేకాకుండా కేంద్రంలో ఖాళీగా ఉన్న 16లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా హార్దీప్‌సింగ్ పూరి స్పందిస్తూ బిజెపి ప్రభుత్వం కులాల వారిగా లెక్కలు తీయడానికి సుముఖంగా ఉందని ప్రధానిమోదీతోపాటు ఇతర కేంద్ర మంత్రులతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, భూపేష్‌సాగర్, వేముల రామకృష్ణ, నందగోపాల్, ఎన్. మారేష్, భాషయ్య, రాకేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 74 బ్యాచ్ ఐపిఎస్ అధికారుల్లో ఇంజినీరింగ్ పట్టభద్రులే అధికం

### మహిళా అధికారుల శాతం 23

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** శనివారం జరగనున్న 74 బ్యాచ్ ఐపిఎస్ అధికారుల దీక్షాంత్ పరేడ్‌లో పాల్గొననున్న ప్రొబేషనరీల్లో ఇంజనీరింగ్ పట్టభద్రులే అ ధికంగా వున్నారు. మొత్తం 166 మంది ఐపిఎస్ అధికారుల్లో 114 మంది ఇంజనీరింగ్ పట్టభద్రులే కావడం విశేషం. అంటే వీరి శాతం 69 శాతంగా వుంది. వీరి తరు వాత ఆర్ట్స్‌లో 22 శాతం మంది పట్టభద్రులు కాగా వీరి శాతం 13గా వుంది. వీరి తరువాత సైన్స్‌లో 17 మంది పట్టభద్రులు కాగా వీరి శాతం 11గా వుంది. కామ ర్స్‌లో నలుగురు పట్టభద్రులు కాగా వీరి శాతం రెండుగా వుంది. వైద్య శాస్త్రంలో ఇద్దరు పట్టభద్రులు కాగా వీరి శాతం ఒకటిగా వుంది. ఇతర విభాగాల్లో ముగ్గురు పట్ట భద్రులు కాగా వీరి శాతం రెండుగా వుంది. కాగా మొత్తం ఐపిఎస్ అధికారుల్లో 129 మంది పురుషులు కాగా వీరి శాతం 77గా వుంది. మహిళా అధికారులు 37 మ ంది కాగా వీరి శాతం 27గా వుంది. ఇక వయస్సు అంశాన్ని పరిశీలిస్తే 28 ఏళ్లు దాటిన వారు ఈసారి 72 మంది వుండగా వీరి శాతం 43గా వుంది. 25 నుంచి 28 ఏళ్ల వయస్సు కలిగిన వారు 79 మంది వున్నారు. వీరి శాతం 48గా వుంది. 25 ఏళ్లలోపు వున్నవారు 15 మంది మాత్రమే వున్నారు. వీరి శాతం కేవలం తొమ్మిది శాతంగా వుంది. ఈసారి దీక్షాంత్ పరేడ్‌లో పాల్గొంటున్న వారిలో గతంలో ఏదైనా రంగంలో పనిచేసిన అనుభవం కలిగిన వారు 95 మంది వుండగా వీరి శాత ం 57గా వుంది. గతానుభవం లేని వారు 71 మంది వుండగా వీరి శాతం 43గా వుంది.

# సమస్యల ధరణిని రద్దు చేస్తాం

### ఘర్షణలు, హత్యలకు కేంద్ర బిందువు

### అసెంబ్లీలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** సమస్యలకు నిలయంగా, లోటుపాట్లతో ఉన్న ధరణిని రద్దు చేయాలన్నదే తమ పార్టీ నిర్ణయమని కాంగ్రెస్ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. శాసనసభలో రెవెన్యూ, రోడ్లు, ఎస్సీ, ఎస్టీ, బిసి, పౌర సరఫరాలు, ఎక్సైజ్ శాఖల డిమాండ్లపై గురువారం చర్చ జరిగింది. ఈ చర్చలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ధరణి సమస్యలను పరిష్కరిస్తార ని ఎదురు చూస్తున్నా అవి కావడం లేద న్నారు. హక్కు పత్రాలకు సంబంధించి రైతుల ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ధరణి పోర్టల్ పనితనానికి ఇది నిదర్శనమన్నారు. సాగుదారులైన రైతుల పేర్లు ఇందులో కనిపించడం లేదని, మ్యూటేషన్ వంటి అన్ని అంశాలు తప్పుల తడకగా ఉన్నాయని తెలిపారు. తమ భూములు ధరణిలో కనిపించక నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఘర్షణలు, హత్యలకు కేంద్ర బిందువుగా ధరణి మారిందని విమర్శించారు. భూములు అమ్ముకున్న వారికి సంబంధించిన పేర్లు మళ్లీ ధరణిలో ఉండటంతో వాటిని మళ్లీ ఇతరులకు విక్రయిస్తున్నారని తెలియచేశారు. తప్పొలకు సంబంధింది 5 లక్షల మంది రైతుల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ధరణి సమస్యలతో తహసీల్దారు హత్యకు గురయ్యారని వాపోయారు. సర్వే నెంబర్లు, యాజమాన్య పేర్లు, తప్పుడు విస్తీర్ణం ఇలా అన్నీ తప్పుల తడకగా ఉన్నాయని వెల్లడించారు. మాజీ సైనికులకు ఇచ్చిన భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని చెప్పారు. పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను రూ. 8లక్షలకు తీసుకుని వాటిని ఫార్మసిటీ కింద 1.30 కోట్ల రూపాయలకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో గతంలో పేదలకు పంపిణీ చేసిన 22 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను ప్రభుత్వం వెనుక్కి తీసుకుందని, వాటిని తిరిగి ఇచ్చివేయాలని డిమాండ్ చేశారు. అన్ని పార్టీలతో ఒక కమిటీని వేసి ధరణిలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అలాగే సంక్షేమ పథకాలకు సంబంధించి బడ్జెట్‌లో ఘనంగా కేటాయింపులు చేస్తున్నా, ఖర్చుకు వచ్చే సరికి కోతలు పెడుతున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈవిధంగానే గిరిజన సంక్షేమ శాఖలో 2019-20 నుండి వరుసగా 16, 31, 26 శాతం ఇలా ఖర్చు చేయకుండా మిగుల్చుకుంటున్నారని ఆరోపించారు. ఇక బిసిల విషయంలో మొత్తం బడ్జెట్ 2.90 లక్షల కోట్ల రూపాయలకు గాను కేవలం రూ. 6 వేల కోట్లను మాత్రమే కేటాయించారని, దీన్ని రూ. 20 వేల కోట్ల కు పెంచాలని డిమాండ్ చేశారు. బిసి ఫెడరేషన్లకు నిధులు కేటాయించడం లేదని, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, గిరిజనుల పోడు భూముల సమస్యను పరిష్కరించాలని, రైతులకు కనీస మద్దతు ధరలు కల్పించాలని, ధాన్యం కొనుగోలు నిమిత్తం రైతులకు చెల్లించాల్సిన రూ. 300 కోట్ల బకాయిలను విడు దల చేయాలని, పెండింగ్‌లో ఉన్న 8లక్షల కొత్త రేషన్‌కార్డు దర కాస్తు లను మంజూరు చేయాలని, బెల్ట్ షాపులను రద్దుచేయాలని డిమాండ్ చేశారు.

# రైతులకు 10 గంటలు కూడా నాణ్యమైన కరెంటు అందడం లేదు

### 13న విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా

### కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతులకు నాణ్యమైన కరెంటు కేవలం 10గంటలు కూడా అందడం లేదని కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం రైతులకు సాగుకు కరెంటు ఇవ్వడం లేదని, అసెంబ్లీలో చర్చకు కూడా అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సిఎల్‌పి బృందం అడిగితే కనీసం చర్చకు అవకాశం ఇవ్వనందున నిరసనగా ఈనెల 13వ తేదిన తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విద్యుత్ కార్యాలయాల ముందు కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. రైతులకు 24గంటలకు ఉచిత కరెంటు ఇస్తున్నామని గప్పాలు కొట్టుకుందన్నారు. అందులో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. కనీసం 10గంటలు కూడా అందడం లేదన్నారు. ఉండే కరెంటు కూడా ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో చెప్పలేని పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉందన్నారు. కెసిఆర్ ఆయన తాబేదారు మంత్రులను దిక్కుమాలిన ప్రభుత్వాన్ని నమ్మి పంటలు వేసుకున్న రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు.

దాదాపు నెల రోజులుగా విద్యుత్ సమస్యలు ఉత్పన్నమవుతున్నా ప్రభుత్వ ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. సరిగ్గా పది గంటల కూడా విద్యుత్ అందక రైతులు నానా ఇబ్బందులు పడుతుటే మంత్రులు మాత్రం ఏ మాత్రం సిగ్గు, ఎగ్గు లేకుండా శాసనసబలో 24గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామంటూ కారుకూతలు కూరుస్తున్నారన్నారు. మైక్రో ఇరిగేషన్‌ను పూర్తిగా నిర్వీర్యం చేశారని, డ్రిప్ కోసం వేలాది రైతులు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. బడ్జెట్ మాత్రం రూ.1.25కోట్లు కేటాయిం చారన్నారు. వ్యవసాయ పనిముట్ల కోసం కూడా పెద్ద ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. పంటల భీమా పథకాన్ని కూడా పూర్తిగా వదిలేశారని, దీనికి ఒక్కపైసా కేటాయించలేదన్నారు. సంప్రదాయ పంటలైన పసుపు, చెరుకు పంటలకు బడ్జెట్‌లో ఒక్క పైసా ఇవ్వలేదన్నారు. రైతులను ఆదుకోవడానికి ఏ మాత్రం ఆలోచన చేయలేదన్నారు.

# సంక్షేమం పట్ల అంకితభావం

### సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఈశ్వర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** సంక్షేమం పట్ల తమ ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తోందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాన రోల్ మోడల్‌గా ఉందని చెప్పారు. వివిధ పద్దులపై జరిగిన చర్చ సందర్భంగా శాసనసభలో గురువారం మంత్రి సమాధానమిస్తూ కేంద్రం నుండి ఎటువంట సహకారం లేకున్నా తెలంగాణ ప్రగతిలో దూసుకుపోతోందన్నారు. దారిద్ర్యం అనుభవిస్తున్న దళితుల్లో వెలుగులు నింపేందుకు దళిత బంధును తీసుకొచ్చారని చెప్పారు. దళిత చైతన్య జ్యోతి స్ఫూర్తితో దళిత బంధు పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. దళిత కుటుంబానికి ఉపాధి కల్పన కోసం 10 లక్షల రూపాయలు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా గ్రాంట్‌గా ఇస్తున్నామన్నారు. అనివార్యంగా దెబ్బతిన్న లబ్ధిదారుల కుటుంబాలను ఆదుకునేందుకు దళిత రక్షణ నిధిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దళిత బంధు ద్వారా మినీ డైరీలు, గొర్రెలు, మేకలు, ట్రాక్టర్లు, సెంట్రింగ్ తదితర స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకూ దళిత బంధు కింద 38,323 మంది లబ్ధిదారులకు 4,191.8 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఇందుకోసం బడ్జెట్లఓ 17,700 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు.

# మార్చి చివరి వారం నుంచి గొర్రెల పంపిణీ

### ● జీవాల పెంపకానికి 75 శాతం సబ్సిడీ

### ● మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత గొర్రెల పెంపకానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటి వరకు డిడి కట్టిన వారితో పాటు కొత్త వారు కూడా డిడిలు కట్టాలని అందరికి గొర్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గొర్రెల పెంపకానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వం 75శాతం ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, 25శాతం లబ్దిదారుల భరించాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తరువాత గొర్రెల పెంపకానికి ప్రాదాన్యత ఇస్తుందన్నారు. దాదాపు ఐదు వేల కోట్లకు పైగా ఖర్చుచేస్తుందని, రూ.1250 లబ్దిదారులకు చెల్లించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 5.5లక్షల నుంచి 10.88లక్షల మెట్రిక్ టన్నుల మాంసం పెరిగిందన్నారు. రెండవ విడుత గొర్లను ఎప్పటికి ఇస్తారు? అంటూ సభ్యులు ధర్మారెడ్డి, రవిశంశంకర్, సండ్ర వెంకటవీరయ్య అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. రూ.5000కోట్లతో ఈ ప్రాజెక్టును తీసుకున్నామన్నారు. సొసైటీలు కూడ చాలా తక్కువగా ఉండేవన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి ఇస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామన్నారు. పలు ఇబ్బందులు కూడా ఎదుర్కొంటున్నామన్నారు. ప్రారంభంలో కొన్ని సమస్యలు ఉండేవని, ఇప్పుడు సద్దుమణిగాయన్నారు. పక్క రాష్ట్రాల నుంచి సంపద తెచ్చుకోవాలన్నారు. తెలంగాణలో రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో కొన్ని వేల సంఖ్యలో గొర్లు వచ్చాయని, ఇప్పుడు ఎగుమతి చేసుకునే స్థితికి వచ్చాయన్నారు. మార్చి చివరి వారి నుంచి ఏప్రిల్ మొదటి వారంలో గొర్లపంపిణీ ఉంటుందన్నారు. అమ్ముకోవడం కాదు, సంపదను పెంచుకోవాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్నామన్నారు. 1.25 లక్షల యూనిట్ ధర్ ఉంటే దాన్ని 1.75లక్షలకు పెరిగిందన్నారు. మార్చి చివరి వారం నుంచి గానీ, ఏప్రిల్ నుంచి ప్రారంభించి నాలుగైదు నెలల్లో పూర్తిచేస్తామన్నారు.

# ట్రాక్టర్‌తో పొలం దున్నిన ధోనీ

**రాంచి:** టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్‌దోనీ రైతు అవతారం ఎత్తాడు. దోనీ ట్రాక్టర్ ఎక్కి పొలం దున్నినఫోటోలు ఇపుడు వైరల్ అయ్యాయి. క్రికెటర్‌గా ఆర్మీ మేజర్‌గా ఇటీవలే పోలీస్ అధికారిగా



విభిన్న అవతారాల్లో కనిపించిన ధోనీ రైతు లుక్‌లో చూడటంతోఅభిమానులు హర్షంప్రకటించారు. కొత్తది నేర్చుకోవడం బాగుంది. అయితే పనిపూర్తిచేయడానికి మాత్రం చాలా సమయం పట్టింది అంటూ ధోనీ తన ఇన్‌స్టాలో పోస్టుచేసిన ఫోటోకు క్యాప్షన్ ఇచ్చాడు. ధోనీకి వ్యవసాయం అంటే చాలా ఇష్టం అందుకే ఛాన్స్‌వస్తేచాలురైతుగా మారిపోతాడు. తరచూ విభిన్న ఫోజులతో తన ఇన్‌స్టాను నింపేస్తూ అభిమానులను అలరించే ధోనీ ఇపుడు తన వ్యవసాయ క్షేత్రంలో ట్రాక్టర్ ఎక్కి పొలం దున్నుతూ కనిపించాడు.

# కోన భరత్‌కు ఎపిసీఎం బెస్ట్ విషెస్

**నాగ్‌పూర్:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీ తొలిటెస్టుమ్యాచ్‌లో అరంగేట్రంచేసిన తెలుగుతేజం కెఎస్‌భరత్‌కు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ సిఎం చంద్రబాబు ఇతర నేతలనుంచి ప్రశంసలు లభించాయి. వెటరన్ బ్యాటర్ ఛతేశ్వర్‌పుజారానుంచి టెస్టుక్యాప్ అందుకున్నాడు వికెట్‌కీపర్ బ్యాటర్ అయిన భరత్. రిషబ్ పంత్‌కు ప్రమాదం కారణంగా క్రికెట్‌కు దూరం కావడంతో ఇషాన్‌కిషన్, కెఎస్‌భరత్‌లలో ఒకరు అరంగేట్రంచేయడం తప్పనిసరి అయింది. తొలి



టెస్టులో భరత్‌కే టీమ్‌మేనేజ్‌మెంట్ మొగ్గుచూపించింది. ట్విట్టర్‌లో భరత్‌ఫోటోను షేర్‌చేసిన సిఎం గన్ ఆసీస్‌తో జరుగుతున్న తొలిటెస్టులో మనలో ఒకడయిన కోనభరత్ భారత క్రికెట్ జట్టుతరపున అరంగేట్రంచేసాడు. నాశుభాకాంక్షలు తెలుగు జెండా ఉన్నతంగా ఎగురుతూనే ఉంటుందని ట్వీట్‌చేసారు. మాజీ సిఎం టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కూడా భరత్‌ను అభినందించారు.







# తొలిరోజే మ్యాచ్‌ను పట్టేసిన టీమిండియా

## 177 పరుగులకే ఆసీస్ ఆలౌట్

**నాగ్‌పూర్:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య ప్రారంభం అయిన తొలిటెస్టులో మొదటి రోజు ఆటముగిసింది. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా టీమ్ వందపరుగులకే ఆలౌట్ అయిపోగా మొదటి ఇన్నింగ్స్ ఆడిన భారత్ జట్టు ఈరోజు ఆటముగిసేసమయానికి 77/1తో నిలిచింది. బౌలింగ్‌లో ఆసీస్‌నుతక్కువ స్కోరుకే ఆలౌట్‌చేసింది. తర్వాత బ్యాటింగ్‌చేపట్టిన టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ 69 బంతుల్లో 56 పరుగులుచేసాడు. తొమ్మిదిఫోర్లు, ఒకసిక్స్‌తో చెలరేగాడు. రవిచంద్రన్ అశ్విన్ కూడా పరుగులు లేకపోయినా క్రీజులోనిలిచాడు. కెఎల్‌రాహుల్ 71 బంతుల్లో 20 పరుగులుచేసి ఒక ఫోర్‌సాధించాడు. కొద్దిసేపట్లో ఆటముగుస్తుం దనగా ఆరంగేట్రం బౌలర్ మర్ఫీకి రిటర్న్‌క్యాచ్‌ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. భారత్‌ప్రస్తుతం వందపరుగులు వెనుకంజలో ఉంది. మూడోసెషన్‌లో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌ను ఆసీస్ బౌలర్లు కట్టడిచేయలేకపోయారు. కమ్మిన్స్‌వేసిన తొలి ఓవర్‌లోనే రోహిత్ మూడు ఫోర్లుబాది బోణీచేసాడు. మరో ఓపెనర్ రాహుల్ మాత్రం ఇబ్బంది పడ్డాడు. ఫామ్‌లోలేనని తన బ్యాటింగ్‌తోనే చెప్పాడు. రోహిత్ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేస్తూ పరుగులు రాబట్టాడు. కొద్దిసేపటిలో ఆటముగుస్తుందనగా రాహుల్ మర్ఫీ బౌలింగ్‌లో కాటన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో భారత్ 76 పరుగులవద్ద తొలి వికెట్‌నష్ట పోయింది. అనంతరం మరో వికెట్‌పడకుండా టీమిండియా తొలిరోజును ముగించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆసీస్ జట్టును తమ తొలి ఇన్నింగ్స్‌లో 63.5 ఓవర్లలో 177 పరుగులకు ఆలౌట్‌చేసింది. జడేజా ఐదు వికెట్లుతీసాడు. అశ్విన్ మరోమూడు వికెట్లు పడగొట్టాడు. షమీ, సిరాజ్‌లు చెరోవికెట్‌సాధించారు. ఆసీస్‌తరపున మార్నస్ లబుషేన్ 123 బంతుల్లో 49 పరుగులుచేసాడు. స్టీవ్‌స్మిత్ 37, అలెక్స్ క్యారీ 36, హ్యాండ్స్ కాంబ్ 31 మినహా మిగిలిన ప్లేయర్లు సింగిల్ డిజిట్‌కే వెనక్కిపోయారు. టాస్‌గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్‌ను సిరాజ్, షమీలు దెబ్బకొట్టారు. ఖ్వాజాను ఒక్కపరుగుతోనే సిరాజ్ ఔట్‌చేస్తే వార్నర్‌ను కూడా ఒక్కపరుగుతోనే షమీ ఔట్‌చేసాడు. మార్నస్ లబుషేన్; స్టీవ్‌స్మిత్‌లు ఆడటంతో లంచ్‌విరామానికి ఆసీస్ 76/2గా నిలిచింది. రెండోసెషన్‌లో ఆస్ట్రేలియాకుప్పకూలింది. లబుషేన్49 అర్ధసెంచరీచేసేలా కనిపించాడు. అయితే స్పిన్‌ను బాగా ఆడుతున్నా అనే ఆత్మవిశ్వాసం కాస్తా అతివిశ్వాసంగా ఆతడికి మారింది. దాంతో జడేజా బౌలింగ్‌లోముందుకు వచ్చిఆడే ప్రయత్నంచేసి స్టంపౌట్ అయాఠ్యడు. ఇక్కడినుంచి ఆసీస్‌పతనం ప్రారంభం అయింది. ఆ తర్వాత బంతికే రేన్‌షా ఎల్బీగా ఔట్ అయ్యాడు. మరికాసేపటికే స్టీవ్‌స్మిత్ 37 పరుగులతో జడేజా బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. తర్వాత కాసేపు క్యారీ 36, హ్యాండ్స్‌కాబ్‌లు జట్టును ముందుకునడిపారు. ముఖ్యంగా క్యారీ రివర్స్ స్వీప్‌షాట్లతో వేగంగా పరుగులుసాధించాడు. పలు బౌండరీలను కూడా సాధించాడు. అయితే అశ్విన్ బౌలింగ్‌లోరివర్స్ స్వీప్‌కు వెళ్లి వికెట్ల మీదకు ఆడుకున్నాడు. కెప్టెన్ కమిన్స్ ఆరు, అరంగేంట్రం హీరో మర్ఫీలు పరుగులులేకుండా వెంటవెంటనే ఔట్ అయ్యారు. టీ విరామం తర్వాత హ్యాండ్స్ కాంబ్ ఔట్ అయ్యాక ఆసీస్ ఇన్నింగ్స్ ముగిసేందుకు ఎక్కువసమయం పట్టలేదు.

# ఫస్ట్‌డే ఆటగాళ్ల మధ్య స్లెడ్జింగ్!

**నాగ్‌పూర్:** భారత్ ఆస్ట్రేలియా మధ్య నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలిటెస్టులో తొలిరోజు ఆటగాళ్లమధ్యస్లెడ్జింగ్ మొదలయింది. ఫస్ట్‌సెషన్‌లో రవిచంద్రన్ అశ్విన్ బౌలింగ్‌చేస్తూండగా పిచ్‌నుంచి అనూహ్యంగా బౌన్స్ లభించింది. దీనితో ఆసీస్ బ్యాటర్ మార్కస్ లబుషేన్‌కి వార్నింగ్ ఇస్తూనే అశ్విన్ ఓ హింట్ కూడా ఇచ్చాడు. అశ్విన్ స్లెడ్జింగ్ తర్వాత లబుషేన్ మరింత పట్టుదలతో బ్యాటింగ్‌చేస్తూ కనిపించాడు. ఇన్నింగ్స్ 21వ ఓవర్‌వేసిన అశ్విన్ బౌలింగ్‌లో మార్కస్ లబుషేన్ అతిజాగ్రత్తగా ఆడుతూ కనిపించాడు. ఈ క్రమంలో అశ్విన్ ఓలెంగ్త్ డెలివరీ విసిరగా దాన్ని డిఫెన్స్ చేసేందుకు లబుషేన్ ప్రయత్నించాడు. కానీ బంతి ఊహించనివిధంగా బౌన్స్ అయి లబుషేన్ పక్కటెముకలకు తాకింది. దాంతో లబుషేన్‌వైపు కవ్వింపుగా చూసిన అశ్విన్ బంతి టర్న్ అవకడమే కాదు ఒక్కసారిగా బౌన్స్ కూడా అవుతోంది. ఇకచూసుకోమరి అంటూ వార్నింగ్ ఇస్తూనే హింట్ ఇచ్చాడు. దానికిలబుషేన్ కూడా అవును అన్నట్లు రిప్లై ఇచ్చాడు. తర్వాత కూడా ఈ ఇద్దరిమధ్య కవ్వింపులు కొనసాగాయి. అశ్విన్ స్లెడ్జింగ్ తర్వాత 15 ఓవర్లు పట్టుదలతో మార్కస్ ఆడి క్రీజులో నిలిచాడు. కానీ ఇన్నింగ్స్ 36వ ఓవర్ వేసిన రవీంద్ర జడేజా బౌలింగ్‌లో స్టంపౌట్ అయ్యాడు. జడేజా బంతిని అడ్డుకునేందుకు క్రీజువెలుపలికి వెళ్లిన లబుషేన్ బ్యాట్‌కి బంతి దొరక్కపోవడంతో మళ్లీక్రీజులోకి వెళ్లాడు. కానీ అప్పటికే ఆలస్యమైపోయింది. వికెట్‌కీపర్ కెఎస్ భరత్ వికెట్ల వెనుక చురుగ్గా కదిలి బెయిల్స్‌ని ఎగరగొట్టాడు. దాంతో అర్ధసెంచరీ ముంగిట లబుషేన్ నిరాశతో పెవిలియన్‌కు చేరాడు.

# స్పిన్నర్ అశ్విన్ 450 టెస్టు వికెట్ల రికార్డ్!

**నాగ్‌పూర్:** టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియాతోజరుగుతున్న తొలిటెస్టులో అద్భుతంగా బౌలింగ్‌చేసిన అశ్విన్ మూడు వికెట్లు తీసాడు. ఈ క్రమంలోనే అత్యంత వేగంగా 450 టెస్టు వికెట్లు తీసుకున్న టీమిండియా బౌలర్‌గా రికార్డు నమోదుచేసాడు. ప్రపంచ వ్యాప్తంగా ఈ జాబితాలో రెండోస్థానంలో నిలిచాడు. ఆసీస్ బ్యాటర్లలో క్యారీని ఔట్‌చేసేందుకు అశ్విన్ సులువైన ప్లాన్లు అమలుచేసాడు. వికెట్‌టు వికెట్ బౌలింగ్‌చేస్తూ క్యారీని ఒత్తిడిలోకి నెట్టేసాడు.



అశ్విన్‌వేసిన బంతిని స్వీప్‌చేయడానికిక్యారీ ట్రైచేసాడు. ఈ సమయంలో బ్యాట్‌కిందిభాగంలో ఎడ్జ్‌తీసుకునన బంతి ఒక స్టెప్‌పడి వికెట్లను కూల్చింది. దీనితో అశ్విన్ తన 450వ టెస్టు వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ ఘనత సాధించేందుకు అశ్విన్ 89 టెస్టులు ఆడాడు. అత్యంత వేగంగా 450 వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో అశ్విన్‌కంటే ముందు ముత్తయ్య మురళీధరన్ 80 టెస్టులుతో ఉన్నాడు. ఆ తర్వా తకూడా జోరు తగ్గించని అశ్విన్ మరో రెండు వికెట్లు తీసాడు. భారత్ తరపున వేగంగా 450 వికెట్లు తీసిన బౌలర్‌గా నిలవడంతో టీమ్ అభినందనలతో ముంచెత్తింది. అంతకుముందు ఈరికార్డు లెజెండరరీ స్పిన్నర్ అనిల్‌కుంబ్లేపేరిట ఉంది. కుంబ్లే ఈ ఫీట్‌ను 93 టెస్టుల్లో సాధించాడు. ఇపుడు అశ్విన్ ఆరికార్డును సైతం బ్రేక్‌చేసాడు.

# డేంజరస్ బ్యాటర్లను ఔట్‌చేసిన స్పిన్ జడేజా!

**నాగ్‌పూర్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2023లోభాగంగా ఆసీస్‌తో జరుగుతున్న తొలిటెస్ట్‌లో భారత బౌలర్లు దుమ్మురేపారు. స్పిన్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై ఆసీస్ బ్యాటర్లను వణికించారు. గాయంనుంచి కోలుకుని ఈమ్యాచ్‌తోనే అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చిన రవీంద్ర జడేజా తన బౌలింగ్‌తో దుమ్మురేపాడు. డేంజరస్ బ్యాటర్లు అయిన మార్నస్ లబుషేన్ 123బంతుల్లో 8 ఫోర్లతో 49 పరుగులుచేసాడు. ఆతడితో పాటు స్టీవ్‌స్మిత్ 107బంతుల్లో ఏడుఫోర్లతో 37 పరుగులుచేసాడు. వీరితోపాటు మ్యాట్‌రేన్‌షాలను కూడా జడేజా పెవిలి



యన్‌కు పంపించాడు. లబుషేన్, మ్యాట్‌రేన్‌షాను వరుసబంతుల్లో ఔట్‌చేసిన జడేజా స్టీవ్‌స్మిత్‌ను స్టన్నింగ్ డెలివరీతో క్లీన్‌బౌల్డ్‌చేసాడు. ఆతడు వేసిన బంతికి స్మిత్ బ్యాట్, ప్యాడ్‌కు మధ్యలో సందులోనుంచి దూసుకెళ్లి మిడిల్ వికెట్‌ను ఎగురగొట్టింది. ఊహించని స్టన్నింగ్ డెలివరీకి స్మిత్ బిత్తరపోయాడు. జడేజా బౌలింగ్‌కు ఫిదా అయిన స్మిత్ ఆతడిని ప్రత్యేకించి అభినందించాడు. బిసిసిఐ ట్విట్టర్ వేదికగా ఈ విడియోను విడుదలచేస్తే స్మిత్ రియాక్షన్ మొత్తం వైరల్ అయింది. జడేజా వేసిన 42వ ఓవర్ చివరిబంతికి స్మిత్‌క్లీన్ బౌల్డ్ అయ్యాడు. మూడో బంతిని జడేజా నోబాల్‌గా వేయడంతో అదనపు బంతి వేయాల్సి వచ్చింది. నోబాల్ తర్వాత సింగిల్‌తీసే ఆస్కారం ఉన్నా స్మిత్ నిరాకరిం చడం ఆతడి కొంపముంచింది. లంచ్‌బ్రేక్ తర్వాత క్రీజులో ఉన్న స్మిత్, లబుషేన్ ఇద్దరినీ జడేజా విడదీసాడు. భారీ షాట్‌కోసం క్రీజును దాటిన లబుషేన్‌ను కెఎస్‌భరత్ సూపర్‌స్టంప్‌తో పెవిలియన్‌కు పంపించాడు. మూడో వికెట్‌కు నమోదయిన 82 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ మరుసటి బంతికే మ్యాట్‌రేన్‌షా వికెట్లముందు బుక్కయ్యాడు. మరోపక్కక్యారీని అశ్విన్ విడదీసాడు. కెప్టెన్ ప్యాట్‌కమిన్స్‌ను అశ్విన్ క్యాచౌట్‌చేసాడు. టాడ్‌ముర్ఫీని కూడా ఎల్బీగా ఔట్‌చేసి ఆసీస్‌ను ఆలౌట్‌చేసారు.

# బ్యాంకులకు ముందుగానే అప్పులు చెల్లించనున్న అదానీ!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** అదానీ గ్రూప్ కంపెనీలపై వచ్చిన తీవ్ర ఆరోపణల నేపథ్యంలో ప్రపంచ ప్రఖ్యాత బ్యాంకులు కూడా వెనకడుగు వేస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో ముందస్తు చెల్లింపుల ద్వారా ఇన్వెస్టర్లలో ధైర్యాన్ని నింపాలని గౌతమ్ అదానీ నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది. గత యేడాది మెగా డీల్ ద్వారా హోల్సిమ్ లిమిటెడ్ సిమెంట్ ఆస్తులు కొనుగోలు చేసిన విషయం విదితమే. ఆ సమయంలో ఆర్థిక సహాయం కోసం అదానీ బ్యాంకుల నుంచి దాదాపుగా 4.5 బిలియన్ డాలర్లను అప్పుగా తీసుకున్నారు. దీని కోసం బార్క్లేస్ పిఎల్‌సి, స్టాండర్డ్ చార్టర్డ్ పిఎల్‌సి, డాయిష్ బ్యాంకు ఎజి నుంచి రుణాన్ని తీసుకున్నారు. సిమెంట్ కంపెనీ కొనుగోలు కోసం పైన చెప్పిన బ్యాంకుల నుంచి అదానీ తీసుకున్న లోన్‌లో కొంత భాగం మార్చి 9న చెల్లించాల్సి ఉంది. రుణంలో కొంత భాగాన్ని



రీఫైనాన్స్ చేయడానికి బ్యాంకులతో అదానీగ్రూప్ చర్చలు జరిపిందని, అయితే దానిని ముందస్తుగా చెల్లించాలని నిర్ణయించు కున్నట్లు అదానీ ప్రతినిధి తెలిపారు. ఒకానొక సమయంలో ప్రపంచ కుబేరుల జాబితాలో రెండవ స్థానంలో నిలిచిన గౌతమ్ అదానీ కేవలం ఒక్క నివేదిక ఫలితంగా కుప్పకూలాయి. ఈ క్రమంలో ఆయనకు చెందిన 10 కంపెనీల్లో జరిగిన విపరీతమైన అమ్మకాల కారణంగా ఏకంగా 117 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువను కోల్పోయారు. ఈ క్రమంలో అదానీ లోన్స్ కోసం షేర్ల తాకట్టు టాప్ అప్ చేయాల్సివచ్చింది. దీనంతటికీ కారణం అదానీ తన ఆఫ్ షోర్ కంపెనీల ద్వారా అక్రమాలకు పాల్పడినట్లు హిండెన్‌బెర్గ్ బాంబు లాంటి నివేదికను విడుదల చేయడమే.

# పసిడి ధరలపై విదేశీ మార్కెట్ల ఎఫెక్ట్

**ముంబై, ఫిబ్రవరి 8:** భారతదేశంలో ప్రస్తుతం బంగారం ధరలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ధరల పెరుగుదల ఈ చర్చకు కారణమవుతుంది. గత రెండేళ్లలో ఎన్నడూ లేని విధంగా గరిష్టస్థాయికి బంగారం ధరలు చేయడం బంగారం ప్రియులకు ఇబ్బందికి గురిచేస్తుంది. బంగారం ధరలు పెరుగుతాయా? తగ్గుతాయా అన్నది ఎవరికి అర్థం కాని మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారిపోయింది. అంతర్జాతీయ మార్కెట్‌తో సంబంధం లేకుండా ఒక్కోసారి దేశంలో బంగారం ధరలు పెరగడం, తగ్గ



దం కూడా ఇటీవల కనిపిస్తుంది. అంతర్జాతీయంగా ప్రతికూల ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలలో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా బంగారం ధరలలో క్షీణత కంటే ధరల పెరుగుదలే ఎక్కువగా కనిపిస్తున్న పరిస్థితి ఉంది. ఫిబ్రవరి 9 గురువారం హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,750గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,550గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.52,750గా ఉండగా, 24 క్యారెట్ల పసిడి ధర 57,550 రూపాయలుగా ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 57,700 రూపాయ లుగా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.52,900లుగా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.52,750గా ఉండగా, 24 క్యారెట్ల ధర 57,550 రూపాయలుగా ఉంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లలోనూ బంగారం ధరల పెరుగుదల కనిపిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరను చూస్తే, అమెరికా మార్కెట్లో బంగారం ధర 0.31 శాతం పెరిగి ఔన్స్‌కు 1,890.70 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. అదే సమయంలో వెండి 22.42 డాలర్ల వద్ద ట్రేడవుతున్న పరిస్థితి ఉంది. ఇదిలా ఉండగా, ఈ వారం బంగారం హెచ్చుతగ్గులతో కొనసాగుతోంది. కానీ బంగారం ధరలు భారీగా తగ్గిన దాఖలాలు లేవు.

# వాణిజ్యం

## ఎన్ఎస్ఇ మాజీ సిఇఒ చిత్ర రామకృష్ణకు బెయిల్

**ముంబై, ఫిబ్రవరి 9:** నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ మాజీ సిఇఒ చిత్ర రామకృష్ణకు ఢిల్లీ హైకోర్టులో తాజాగా ఊరట లభించింది. చట్టవిరుద్ధంగా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన కేసుకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆమెకు గురువారం బెయిల్ మంజూరైంది. ఫోన్‌ట్యాపింగ్ కేసులో చిత్ర రామకృష్ణకు గతంలోనే బెయిల్ మంజూరైన విషయం విదితమే. కాగా మనీలాండరింగ్ నిరోధక చట్టంలో ప్రస్తావించిన ఆరోపణలేవీ ఇడి తనపై చేయలేదని చిత్ర తన బెయిల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే ఈ కుట్రలో ప్రధాన




సూత్రధారి అయిన చిత్రకు బెయిల్ మంజూరు చేయకూడదని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వాదించింది. ఎన్ఎస్ఇ కోలోకేషన్ కుంభకోణం కేసులో చిత్ర రామకృష్ణను తొలుత సిబిఐ అరెస్ట్ చేసిన విషయం విదితమే. గతేడాది సెప్టెంబర్‌లో ఆమెకు బెయిల్ మంజూరైంది. ఇక ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి చిత్రను ఇడి గతేడాది జులైలో అరెస్ట్ చేసింది. ఇడి ఆరోపణల ప్రకారం, 2009 నుంచి 2017 మధ్యకాలంలో ఎన్ఎస్ఇ ఉద్యోగుల ఫోన్ల ట్యాపింగ్ జరిగింది. దీని వెనుక చిత్ర రామకృష్ణతో పాటూ మాజీ ఎన్ఎస్ఇ రవి నారాయణ్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రవి వారణాసి, హెచ్ మహేష్ హల్దీపూర్ మరికొందరు ఉన్నారు. వీరి సహకారంతో ఐసెక్ అనే సంస్థ ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఎన్ఎస్ఇ ఉద్యోగులపై నిఘా పెట్టింది. భద్రతాపరమైన సమస్యలు గుర్తించేందుకంటూ వారిపై ఓ కన్నేసింది. చిత్రరామకృష్ణ 2009లోఎన్ఎస్ఇ జాయింట్ ఎండిగా నియమితులయ్యారు. 2013 ఏప్రిల్ 1 నుంచి 2016 డిసెంబర్ వరకూ సంస్థ ఎండి అండ్ సిఇఒగా పనిచేశారు.

# ఎయిర్‌బస్‌లో 13వేల కొత్త కొలువులు

**ముంబై, ఫిబ్రవరి 9:** ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగుల కోతల విలయం కొనసాగుతుంటే భారత్‌లో మాత్రం ఆ ప్రభావం పెద్దగా కనిపించడం లేదు. పైగా చాలా కంపెనీలు కొత్తగా ఉద్యోగులను భారీస్థాయిలో నియమించుకుంటున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ కంపెనీ ఇండియాలో వేల సంఖ్యలో ఉద్యోగులను నియమించుకోవాలని నిర్ణయించింది. యూరప్‌కు చెందిన ఏరో స్పేస్ దిగ్గజం ఎయిర్‌బస్ తమ కంపెనీలు ఇంజినీరింగ్, ఐటి ఉద్యోగులను నియమించుకోవాలని నిర్ణయించింది. ఈ నెలలో బెంగళూరులో జరుగనున్న 'ఏరో ఇండియా'లో ఇది జరగనుంది. అయితే కంపెనీ తన విస్తరణ ప్రణాళికలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా మొత్తం 13వేల మంది ఉద్యోగులను రిక్రూట్ చేసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపింది. కంపెనీ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల భారత నిపుణులు కూడా ప్రయోజనం పొందనున్నారు. డీకార్బనైజేషన్ రోడ్‌మ్యాప్, విమానయాన భవిష్యత్తు కోసం సన్నాహాల్లో కొత్త నియామకాలు కీలకంగా ఉంటాయని గ్లోబల్ ఏరోస్పేస్ సంస్థ ఎయిర్‌బస్ వెల్లడించింది. ఆసియాలోనే అతిపెద్ద ఏరోస్పేస్ ఎగ్జిబిషన్‌గా పేరొందిన 'ఏరో ఇండియా' 14వ ఎడిషన్ ఫిబ్రవరి 13–17 వరకు బెంగళూరు కేంద్రంగా జరగనుంది. ఔత్సాహిక అభ్యర్థులు హాల్ సిలోని స్టాండ్ నంబర్ సిఆర్7.1 వద్ద ఎయిర్‌బస్ ఎగ్జిక్యూటివ్‌లను కలుసుకోవచ్చు. అక్కడ వారు ఎయిర్‌ఫ్రేమ్ డిజైన్, ఏవియానిక్స్, ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్స్ సిమ్యులేషన్, డేటా అనలిటిక్స్, సైబర్‌సెక్యూరిటీ అండ్ క్యాబిన్ ఇంజినీరింగ్‌లో కెరీర్ అవకాశాలను అన్వేషించవచ్చని కంపెనీ ప్రకటన ద్వారా తెలుస్తోంది.

# మేనేజర్లయినా పనిచేయకపోతే ఇంటికే..

**వాషింగ్టన్, ఫిబ్రవరి 9:** మెటా కంపెనీ సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ రానున్న రోజుల్లో మరికొంత మంది ఉద్యోగులను తొలగించేలా ఉన్నారు. తాజాగా ఆయన కంపెనీలోని మేనేజర్లు, డైరెక్టర్లకు ఇచ్చిన వార్నింగ్ చూస్తే లేఆఫ్స్ హింట్ ఇచ్చినట్లుగా అనిపిస్తోంది. గతేడాది నవంబర్‌లో ట్విట్టర్ సగం మంది ఉద్యోగులను తొలగించిన కొన్ని రోజులకే జుకర్‌బర్గ్ కూడా మెటా సంస్థలో 11 వేల ఉద్యోగాలను పీకేశారు. జుకర్‌బర్గ్ తాజా హెచ్చరికలతో ఉద్యోగుల్లో మళ్లీ లేఆఫ్ భయాలు నెలకొన్నాయి. గత వారం కంపెనీలో జరిగిన అంతర్గత సమావేశంలో సిఇఒ జుకర్‌బర్గ్ మేనేజర్లు, డైరెక్టర్ల స్థాయిలో పనిచేస్తున్న పనిచేయించడమే కాదు, పరిలో వ్యక్తిగత పాత్ర కూడా ఉండాలని, లేకుంటే రాజీనామా చేసి వెళ్లిపోవాలని హెచ్చరించారు. లేఆఫ్స్ ప్రారంభ దశలో జుకర్‌బర్గ్ మరింత ఎఫీషియన్సీ దిశగా పని చేయనున్నట్లు చెప్పిన విషయం విదితమే. బ్లూమ్‌బర్గ్ నివేదిక ప్రకారం, రానున్న రోజుల్లో మెటా కంపెనీలో




సీనియర్ మేనేజర్లు కూడా కింద స్థాయి ఉద్యోగులతో కలిసి పని చేయాల్సి ఉంటుంది. కోడింగ్, డిజైనింగ్, రీసెర్చ్ వంటి వాటిపై దృష్టిపెట్టకుండా కేవలం ఇన్‌చార్జ్‌లుగా ఉంటామంటే కుదరదు. ఉద్యోగుల పనితీరుపై కంపెనీలో నిరంతర సమీక్షలు కొనసాగుతున్నాయి. పనితీరు బాగాలేని ఉద్యోగులపై లేఆఫ్స్ ప్రభావం కచ్చితంగా ఉంటుంది.

# రూపే క్రెడిట్ కార్డుతో పేటిఎం యుపిఐ చెల్లింపులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ పేటిఎంకు చెందిన పేటిఎం పేమెంట్స్ బ్యాంకు వినియోగదారులు ఇకపై రూపే క్రెడిట్ కార్డుతో యుపిఐ చెల్లింపులు చేయొచ్చు. తమ రోజువారీ లావాదేవీల కోసం యుపిఐని



ఉపయోగించే లక్షల మంది వినియోగదారులకు ఉపయోగపడుతుంది. రూపే క్రెడిట్ కార్డులను ఇప్పుడు నేరుగా యుపిఐ ఐడీలకు లింక్ చేసి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా వ్యాపారాలకు సులభంగా చెల్లింపులు చేయొచ్చు. రూపే క్రెడిట్ కార్డులను అన్ని ప్రధాన బ్యాంకులు జారీచేస్తున్నాయి. పేటిఎం లాంటి మొబైల్ యాప్స్‌లో కార్డు పేమెంట్స్ సౌకర్యం ఉండడం వల్ల రూపే క్రెడిట్ కార్డ్స్ వినియోగం కూడా పెరుగుతుందని భావిస్తున్నారు. పేటిఎంతో పాటు ఈ సదుపాయాన్ని మోబిక్విక్ యాప్ కూడా ప్రారంభించింది.

# 'బార్డ్'తో గూగుల్‌కు 100 బిలియన్ డాలర్ల నష్టం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 9:** మైక్రోసాఫ్ట్‌కు చెందిన చాట్‌బాట్ 'చాట్‌జిపిటి'కి పోటీగా 'బార్డ్'ను రంగంలోకి దింపిన గూగుల్‌కు ఆదిలోనే చేదు అనుభవం ఎదురైంది. బార్డ్‌కు సంబంధించిన ఓ అడ్వర్టైజ్‌మెంట్‌లో భారీ తప్పిదం దొర్లడంతో గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ షేర్ ధర బుధవారం భారీ ఒడుదుడుకులకు లోనైంది. దీంతో సంస్థ ఒక్క రోజులోనే ఏకంగా 100 బిలియన్ డాలర్ల మేర మార్కెట్ విలువను కోల్పోవాల్సి వచ్చింది. రాయిటర్స్ తొలుత 'బార్డ్' యాడ్‌లోని తప్పి దాన్ని గుర్తించింది. సౌర వ్యవస్థ వెలుపలి గ్రహాల చిత్రాలను తొలిసారిగా ఏ శాటిలైట్ క్లిక్ మనిపించిందన్న ప్రశ్నకు బార్డ్ సరైన సమాధానం ఇవ్వడంలో పొరపాటు పడింది. ట్విట్టర్‌లో గూగుల్ షేర్ చేసిన ఓ షార్ట్ విడియోలో ఈ పొరపాటు దొర్లింది. ప్యారిస్‌లో బార్డ్ ప్రారంభోత్సవానికి కొన్ని గంటల ముందు ఇది బయటపడడంతో కంపెనీ షేర్లపై పెను ప్రభావం పడింది. దీనికి తోడు, బార్డ్ ప్రారంభోత్సవ కార్యక్రమం కూడా టెక్ వర్గాల్లో ఆసక్తి రేకెత్తించలేదన్న విశ్లేషణలు కూడా ప్రతికూల ప్రభావం చూపించాయి. 'ఇది చిన్న పొరపాటే కానీ, మార్కెట్ మాత్రం గూగుల్‌కు భారీ శిక్ష వేసింది. ఒకరకంగా ఇది సబబే. ఎందుకంటే, చాట్‌జిపిటితో దూసుకుపోతున్న మైక్రోసాఫ్ట్‌కు గూగుల్ ఏ విధంగా సవాల్ విసురుతుందన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది' అని మార్కెట్ పరిశీలకులు ఒకరు వ్యాఖ్యానించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.